PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

అమృతాంజనము
ఒక్క నాళుకలను చప్పున తగ్గించు చల్లని మందు

# ఆంధ్రపత్రిక

బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
ఎవరికి కథలు సీరియల్సు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగులబొమ్మలు పిల్లలను పెద్దలనురంజింప చేసే బాలరంజని తప్పక చదవండి

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ - మంగళవారం - 23-9-1986 - సంపుటం: 73 - సంచిక 170 - పుటలు: 8 - వెల: 80 పైసలు - ★ HYDERABAD EDITION

# పంచాయతీ ఎన్నికలంటే భయమెందుకు: ప్రధాని ప్రశ్న

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:

పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరుపలేకపోయిన ముఖ్య మంత్రులను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తీవ్రంగా విమర్శించారు. పార్లమెంటుకు, శాసన సభలకు జరుపుతున్నట్లుగానే పంచాయతీలకు కూడా ఎన్నికలు జరపాలని ఆయన అన్నారు.

ఇక్కడ శాస్త్రభవన్ గార్డెన్స్‌లోని ఇండోర్ స్టేడియంలో రెండురోజులు జరిగే అఖిల భారత పంచాయత్ పరిషత్ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ, ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనవలసిన గ్రామ పంచాయతీలు పటిష్టంగా, సమర్థవంతంగా వుండ వలసిన ప్రధాని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నుకోబడిన పంచాయతీలు అవసరమన్నారు.

పంచాయతీ ఎన్నికలు జరగని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సంవత్సరం క్రితమే తాను లేఖలు వ్రాశానని పంచాయతీలకు ఎన్నికలు జరపవలసిందిగా తాను కోరానని, కొందరు ముఖ్యమంత్రులు ఎన్నికలు జరిపారని, అయితే చాలా మంది ముఖ్యమంత్రులు పంచాయతీ ఎన్నికలు జరిపేందుకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని, అది దురదృష్ట కరమైన విషయమని ఆయన అన్నారు.

అరాష్ట్రాలముఖ్యమంత్రులు పంచాయతీ ఎన్నికలు జరిపించేందుకు చర్యలు తీసుకోకపోతే ఊరూరి ఊరూ మేముపర్యటిస్తామని, ఉంగేమాత్రం రాష్ట్ర పభుత్వం అలక్ష్యం చేయకుండా జరుపుతామని అని శ్రీరాజీవ్ గాంధీ అన్నారు.

భయపడవలసిన దేమీ లేదంటూ, కొందరు కాంగ్రెస్(ఐ) ముఖ్యమంత్రులు పంచాయతీ ఎన్నికలు జరిపేందుకు భయపడ్డారని శ్రీ రాజీవ్‌గాంధీ అంగీకరించారు. అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగిస్తామని

ఆయన కాంగ్రెసు (ఐ) ముఖ్య మంత్రులను కోరారు. అప్పుడే వారికి బలం చేకూరుతుందన్నారు.

మన దేశ సక్రమమైన ఎన్నికలు లేకుంటే, రాష్ట్ర ప్రభుత్వాలకుగ్రామీణ పరిపాలనకు మధ్య లేదా వుంటుంది. పంచాయతీ ఎన్నికలను మనం వ్యవస్థీకరించాలి పార్లమెంటుకు, అసెంబ్లీలకు జరిపే ఎన్నికల మాదిరిగానే పంచాయతీ ఎన్నికలకు ఒక పద్ధతిఅంటూ వుండాలి. ఈ ఎన్నికలు కూడా రొటీన్‌గా జరగాలి. అప్పుడే మనం గ్రామాలకు స్వాతంత్ర్యాన్ని తీసుకపోగలుగుతాము. మన ప్రజాస్వామ్యం పూర్తిగా బలపడుతుందని ప్రధాని అన్నారు. అట్టడుగుస్థాయిలో ఎన్నుకోబడిన పంస్థ మాత్రమే ప్రజల సమస్యలను తీర్చగలుగుతుంది. ఎన్నుకోబడిన పంచాయతీకి మాత్రమే వనరులను సహకరించే అంగబలానికి శిక్షణ యిచ్చే బలం వుంటుందని ఆయన అన్నారు.

దేశమంతటి నుండి 5 వేల మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమావేశానికి అఖిల భారత పంచాయత్ పరిషత్ ప్రెసిడెంటి డా॥ లాల్ సింగ్ త్యాగి అధ్యక్షత వహించారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ఠతకు చర్యలు

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ నేతృత్వంలో దేశం శీఘ్రగతిన పురోగమించగలదని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు యిన పార్లమెంటరీ వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ హెచ్.కె.ఎల్. భగత్ అన్నారు. ఇటీవల కొత్తగా ప్రవేశ పెట్టిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో పంచాయత్‌రాజ్ వ్యవస్థ యిరోధిక ప్రాముఖ్యం చేకూరిందని కేంద్ర దవ్యవసాయ మంత్రి శ్రీ జి.ఎస్. ధిల్లాన్ చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టపరచే చర్యలు తీసుకోవడానికి కేంద్రం కృతనిశ్చయంతో వుందన్నారు. ఈ వ్యవస్థను మెరుగుపరచడానికి చేపట్టవలసిన చర్యలపై తమ మంత్రిత్వశాఖ నార్మన్ ఎల్.ఎల్. సిమ్స్ వైర్మన్‌గా ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నమూనా పత్రం రూపొందిస్తున్నదన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవశ్యకతను గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి శ్రీ రామానందయాదవ్ ఉగ్గడించారు.

సోమవారం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కేంద్ర బృందం కలుసుకున్నప్పటి చిత్రం

## మల్కాజిగిరిలో పోలీస్ కాల్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 22:

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరేడు మెట్ట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఒక అల్లరి మూక స్వైరవిహారం చేసి సుమారు 30మందితోగాయపరచటంవల్ల పోలీసులు సుమారు 22మార్లు గాలిలో కాల్పులు జరిపినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

నేరేడిమెట్ల అనే గ్రామంలో వున్న ప్రభుత్వం పారంబోకు భూమిలో పాక లేసికొని జీవిస్తున్న పేద ప్రజలపై హుసేన్‌సాగర్ బాలయ్య అనే వ్యక్తి కొందరు రౌడీలను వెంటబెట్టుకొని దౌర్జన్యం జరిపాడని, ఇళ్ళలో దూరి వాళ్ళను కొట్టిందాడని, ఆ స్థలాన్ని ఖాళీచేయమని బెదిరించాడని తెలిసింది. రాత్రి 8 గంటలప్రాంతం ఆ ప్రాంతంలో ఆతను విధ్వంసాన్ని సృష్టించాడని, ఈ కారణంగా సుమారు 30 మంది గాయపడినారని తెలిసింది. ఈ దౌర్జన్యాన్ని అరికట్టడానికి పోలీసులు 22 పార్లు గాలిలో కాల్పులు జరిపారని, శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు అక్కడ శాంతి నెలకొనేలా చర్యలు తీసుకున్నారని తెలిసింది. అయితే ఈ విషయాన్ని గూర్చి పోలీసులను ప్రశ్నించినప్పుడు మౌనమే సమాధానంగా ఎదురయింది.

### న్యాయ విచారణ జరపాలి.

బాలయ్యతో పోలీసులు కుమ్మక్కయిన కారణంగానే ప్రజలను అదుకోవటంలో నిర్లక్ష్యాన్ని కనబరిచారని, ఈ విషయమై న్యాయ విచారణ జరపాలని, మల్కాజిగిరి డి.ఎస్.పి పుదుశ్శోత్తమ రావుతో తక్షణంబంధిత పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని బి.జె.పి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ బంగారు లక్ష్మణ్ శాసన సభ్యుడు శ్రీ నరేంద్ర, శ్రీ బల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

ఇదిగా తు దయం ఈ విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఒక సమగ్ర నివేదికను సమర్పిస్తామన్నారని విలేకరులతో అదికారులు పేర్కొన్నారు.

లక్ష్మణ్ అనే పంచు సేవకులాలు ఈ సంఘటన గూర్చి వివరిస్తూ బాలయ్య జరిపిన దాడిలో ఏడుగురు మహిళలు కూడా గాయపడినారని, వీరిలో భారతి, లక్ష్మి, మల్లమ్మ, తిరుపతమ్మ, బాలమ్మ, రమేష్, మల్లేష్‌లకు తీవ్రమైన గాయాలయినాయని తెలిసింది.

## ఏసియాడ్‌లో భారత్‌కు మరో కాంస్యం

సియోల్, సెప్టెంబర్ 22:

పదవ ఆసియా క్రీడోత్సవం మూడవ రోజున భారత క్రీడాకారులు దేశానికి మరో కాంస్య పతకం సంపాదించి పెట్టారు. మహిళల వ్యక్తిగత ఎయిర్ పైస్టల్ షూటింగ్ పోటీలో కుమారి సోమదత్తా కాంస్య పతకం సాధించారు.

## పతకాల పట్టిక

ఆసియా క్రీడోత్సవం మూడవరోజు సోమవారం వరకూగల పట్టిక ఇలావుంది.

| దేశం | బంగారం | రజతం | కాంస్యం |
|---|---|---|---|
| చైనా | 12 | 9 | 6 |
| జపాన్ | 8 | 9 | 7 |
| ద.కొరియా | 4 | 6 | 4 |
| ఇండియా | 0 | 0 | 2 |
| మలేషియా | 0 | 0 | 2 |
| హాంగ్‌కాంగ్ | 0 | 0 | 1 |
| ఇండోనేషియా | 0 | 0 | 1 |
| సింగపూర్ | 0 | 0 | 1 |

## చరిత్రలోనే అపురూపంగా 'టై'గా ముగిసిన మద్రాస్ టెస్ట్

మద్రాసు, సెప్టెంబరు 21:

భారత-ఆస్ట్రేలియా జట్లమధ్య ఇక్కడ జరిగిన మొదటి క్రికెట్ టెస్టు పోటీ, రెండు జట్లు వరిగ్గా సమానస్థాయి పడుగులు చేయడంతో "టై"గా ముగిసింది. ఆస్ట్రేలియా జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 574. రెండవ ఇన్నింగ్స్‌లో 6వికెట్ నష్టానికి 170 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. భారత జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 397 పరుగులు చేసి అంతా అవుటయ్యారు.

టెస్టు గెలవాలంటే 348 పరుగులు చేయవలసిన భారత జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో 347 పరుగులు చేసి అంతా అవుటయ్యారు. దీనితో టెస్టు పరితం చేశకుండా "టై"గా ముగిసింది.

ఇంకా అవసరార్థి కావడానికి రెండు బంతులు మిగిలి వుండగా, కేవలం ఒక్క పరుగు కావలసిన భారత జట్టులోని ఆఖరి ఆటగాడు మహిందర్ సింగు అవుటయ్యాడు. రవిశాస్త్రి అవుట్ కాకుండా నిలిచాడు

భారత జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో శ్రీకాంత్ 39, అమర్‌నాథ్ 51 గవాస్కర్ 90, కపిల్‌దేవ్ 1, అబిద్దీన్ 42, తుంగ్రికాంత పండిట్ 39 కరణ్ మోరె 0, రవిశాస్త్రి 48, మహిందర్ సింగ్ 0, చేతన్‌శర్మ 23, సవలాల్ యాదవ్ 8 పరుగులు చేశారు. ఎక్స్‌ట్రాలు 6

వంద సంవత్సరాల టెస్టు క్రికెట్ చరిత్రలో టెస్టు మ్యాచ్ "టై"గా ముగియడం ఇది రెండవసారి. గతంలో 1961 62లో వెస్ట్ ఇండీస్-ఆస్ట్రేలియా జట్ల మధ్య బ్రిస్బేన్‌లో జరిగిన టెస్ట్ "టై"గా ముగిసింది. గతంలో మద్రాసులో భారత-ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన అయిదు క్రికెట్ టెస్ట్ పోటీలలో వాటిని టెస్టులలో ఆస్ట్రేలియా గెలిచింది.

ఒక టెస్ట్ డ్రాగా ముగిసింది.

### ఢిల్లీ టెస్టుకు భారత జట్టు

ఆస్ట్రేలియా జట్టుతో రెండవ క్రికెట్ టెస్ట్ ఆడే భారత జట్టు మండి రాజా కుటుంబానికి చెందిన విశ్వనాథ్ సత్యనారాయణ, శివరామకృష్ణను చేర్చారు. ఈ నెల 26వ తేదీన ఢిల్లీలో ప్రారంభమయ్యే రెండవ క్రికెట్ టెస్ట్ పోటీకి ఈ క్రింది జట్టును భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి శ్రీ రణ్‌బీర్‌సింగ్ ప్రకటించారు. కపిల్ దేవ్ (కెప్టెన్), గవాస్కర్, శ్రీకాంత్, వెంగ్‌సర్కార్, అబిద్దీన్, అమర్‌నాథ్, రవిశాస్త్రి, కిరణ్‌మోరే, చేతన్ శర్మ, మహిందర్ సింగ్, శివలాల్ యాదవ్, రమణ్ లాంబా, శంకర్ భాండార్కర్, రోజర్ బిన్నీ, ఎల్. శివరామకృష్ణన్.

## వరద ప్రాంతాల్లో ఎరువులు, విత్తనాలపై 50 శాతం సబ్సిడీ

# రు. 2 బియ్యం పథకం ఆగదు: ఎన్.టి.ఆర్.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 22:

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో చిన్న, పెద్ద కౌతమ్యత లేకుండా రైతులందరికీ రెండవ పంటకు ఎరువులు, విత్తనాలు 50 శాతం సబ్సిడీపై సప్లయి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రకటించారు.

వరద నష్టాన్ని అంచనా చేసేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర అధికారులు సోమవారం ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

అనంతరం శ్రీ రామారావు పత్రికల వారితో మాట్లాడుతూ తాను కేంద్ర అధికారులకు చెప్పిన వివరాలను వివరిస్తూ, వరద ప్రాంతాలలోని రైతులకు 50శాతం సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు సప్లయి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని, దీనికి హెక్టు స్మెత్తం కర్చు కాగలదని, అందువల్ల కేంద్రంఅనుగుణమైన నిర్ణయం చేయాలని కేంద్ర అధికారులను కోరినట్లు తెలిపారు.

గత వంద సంవత్సరాలలో గోదావరి నదికి ఇంత పెద్దఎత్తున వరదలురాలేదని, కనుక దీనిని అసాధారణ అవాంతరంగా పరిగణించి కేంద్రం ఆర్థిక సహాయం చేయాలని కోరినట్లు ముఖ్యమంత్రిచెప్పారు ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం ఇచ్చే సహాయంలో 75 శాతం గ్రాంటుగా ఇస్తారని, అసాధారణ అవాంతరమైతే మాటికి మాడుశాతం కేంద్రం గ్రాంటుగా ఇస్తుందని ఆయన అన్నారు.

వరదలవల్ల రెండు డెల్టాలలో వరుసలు వేసిన వంట పర్వ బాగనష్టమైనందున రబీ పంట వేయకోవేందుకు రైతులను ప్రోత్సహించేందుకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులుఇచ్చే ప్రోత్సాహక పథకాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

డెల్టాప్రాంతంలో డ్రైనేజి వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని, దీనిని ఆదుకోవలసిన అవసరం ఉన్నదని కేంద్ర అధికారులకు తెలిపామన్నారు.

కొస్తాప్రాంతాలలో నిర్మించిన తుఫాను షెల్టరులు మాదిరిగా, తరచుగా వరదలకు గురయ్యే పల్లవ ప్రాంతాలను గుర్తించి అక్కడ 20 కోట్ల వ్యయంతో హెల్టర్లను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దీనిని గూడా దృష్టిలో పెట్టుకోవలసిందిగా కేంద్రాని కోరామని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రకృతి వైపరీత్యాల యోజనమాన్య కేంద్రాన్ని తూర్పుకోస్తాకు నెలకొల్పవలసిందిగా కేంద్ర అధికారులకు తెలియజేసినట్లు ఆయన చెప్పారు.

### 5 లక్షల టన్నుల బియ్యం అదనంగా ఇవ్వాలి

వరదలవల్ల పంటనాశనమై నందున ఈ సంవత్సరం కేంద్ర నిల్వలకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చే 15లక్షల టన్నుల బియ్యం సేకరించినా, సేకరించక పోయినా, రాష్ట్రానికి కేంద్రం మామూలుగా ఇచ్చే 10లక్షల టన్నుల బియ్యం ఇవ్వాలని కోరామన్నారు.

ఇదిగాకుండానిడుపేదలకుసబ్సిడిబియ్యం పథకం అమలు చేస్తున్నందున అదనంగా అయిదు లక్షల టన్నుల బియ్యం గూడా కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

మామూలుగా కేంద్రనిల్వలకు రాష్ట్రం ఏటా 15 లక్షల టన్నుల బియ్యం సేకరించి ఇస్తుంటే కేంద్రం రాష్ట్రానికి 10 లక్షలటన్నులు సప్లైచేస్తోందని ఆయన వివరించారు.

### సబ్సిడీ బియ్యం పథకం ఆగదు

రాష్ట్రంకోరిన రీతిలో కేంద్రప్రభుత్వం బియ్యం ఇవ్వకపోతే రెండు రూపాయల కిలో బియ్యం పథకం నిలిపివేస్తారా అని ఒక విలేకరి ముఖ్యమంత్రిని ప్రశ్నించగా, అవసమేలేదనీ, తెలుగు దేశం పార్టీ ఉన్నంతకాలం ఆ పథకం ఉండితీరుతుందని శ్రీరామారావు స్పష్టం చేశారు.

వరద సహాయ, పునరావాస కార్యక్రమాల అమలులో మధ్య దళారీలను తొలగించడానికి ప్రభుత్వమే అయా వరద కాలనీ అంచనాలు రూపొందించి, ఆ వరద కాల అమలును గ్రామ పంచాయతీలకు అప్పగించడంద్వారా ప్రజలకు వాటిలో భాగస్వామ్యం కల్పించదలచినట్లు శ్రీ రామారావు చెప్పారు.

జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం క్రింద అమలు చేసే పనులను గూడా ఇదే పద్ధతిపై అమలు జరుపుతామని ఆయన తెలిపారు.

## పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్(ఐ) ఇరకాటం

కలకత్తా, సెప్టెంబరు 22:

గూర్ఖాలాండ్ ఉద్యమం జాతీయ వ్యతిరేకం కాదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ వ్యాఖ్యానించడంతో పశ్చిమ బెంగాల్‌లోని కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యులు పందిగ్ధంలో పడిపోయారు. గూర్ఖాలాండ్ ఉద్యమం జాతీయతిరేకమైందని చాలాకాలంగా ఎత్తిచూపుతూ, విమర్శించడం వల్ల వారికిప్పుడు చిక్కులతోబటు పరిస్థితి ఎర్పడింది.

పశ్చిమ బెంగాల్‌లో అర్థిక సంక్షోభం తలెత్తకుండా వుండటానికి జాతి వ్యతిరేకమైన గూర్ఖాలాండ్ ఉద్యమాన్ని అణచివేయటానికి పరిపాలనా పరంగా గట్టి చర్యలు తీసుకోవాలని అడుగుడు కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యులు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టాలికూడా నిర్ణయించారు. ప్రధాని అభిప్రాయం అఖిలపక్ష సమావేశంలో పశ్చిమ బెంగాల్ సిపిసి (ఐ) పైబరికి భిన్నంగా వుందని కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీ చీఫ్ విప్ శ్రీ సుబ్రతా ముఖర్జీ అంగీకరించారు. ప్రస్తుత గందరగోళ పరిస్థితిని నివారించడానికి తమ పార్టీ ఎమ్మెల్యేలు 24వ తేదీన సమావేశమవుతారని శ్రీ ముఖర్జీ చెప్పారు.

గూర్ఖాలాండ్ ఉద్యమం జాతి వ్యతిరేకం కాదని కేంద్ర సహాయ మంత్రి శ్రీ అజిత్ పంజా గౌహతిలో వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ సమస్యను రాజకీయ రంగు పులుముతోందని ఆయన ఆరోపించారు. భారతదేశంలోని వేర్పాటీలు తమను భారత పౌరులుగా గుర్తించ వలసిందిగా కోరుతున్నారని. గూర్ఖాలాండ్ ఉద్యమం అంతర్గతం అయినదని ఆయన అభిప్రాయ పడ్డారు. శాంతి భద్రతల అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోదే అనా, సమస్య రాజకీయ రంగు పులుముకున్నప్పుడు కేంద్రం నిస్పృహయంగా చూస్తూ వుండలేదన్నారు.

### రాజీవ్ అవకాశవాదం

గూర్ఖాలాండ్‌పై ప్రధాని వ్యాఖ్యలు ఆసన్న అవకాశవాదానికి నిదర్శనమని సిపిఐ (ఎం) వ్యాఖ్యానించింది. డార్జిలింగ్ జిల్లాలో శ్రీ రాజీవ్‌గాంధీ విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించింది. ప్రధాని అభిప్రాయం జాతి విద్రోహులు విచ్ఛిన్న కాదులు భారతదేశాన్ని చీల్చడానికి చేస్తున్న కుట్రలకు తోడ్పడుతుందని పార్టీ ప్రతినిధి విమర్శించారు.

### 100 మంది లెక్చరర్ల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 22:

సచివాలయం ముందు పికెటింగు జరిపిన వందమంది ప్రైవేట్ కాలేజీ లెక్చరర్లను పోలీసులు నేటి మధ్యాహ్నం అరెస్టు చేశారు.

అయిదేళ్ళు పూర్తయిన బాలుర కళాశాలలకు, మూడేళ్ళు పూర్తయిన బాలికల కళాశాలలకు గ్రాంట్లను మంజూరు చేస్తానని ప్రభుత్వ జి.వో.ను జారీచేసినందుచేయకపోవటంవల్ల వాడు నిరసన తెలుపుతూ పికెటింగ్ జరిపాడు ఇదిఇలా వుండగా కొందరు ప్రైవేట్ కళాశాలల లెక్చరర్లు నిరాహార దీక్షను కూడా జరుపుతున్నారు.

## తెలుగు చలనచిత్ర కళామతల్లి పారితోషికం ఈ లోగిళ్ల ప్రాంగణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 22:

వరదదెబ్బతిన్న అయిదు జిల్లాలలో రు 1 20కోట్ల వ్యయంతో "తెలుగు చలనచిత్రకళామతల్లి పారితోషికం ఈ లోగిళ్ల ప్రాంగణం"పేరిట 1500 పక్కాఇళ్ళను నిర్మించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీఎన్.టి.రామారావు చెల్లడించారు.

ఒక్కొక్కటి రు. 8వేలు ఖర్చు కాగల ఇలాంటి ఇళ్ళను పశ్చిమగోదావరిజిలాలో 750, తూర్పుగోదావరిలో 250, ఖమ్మంలో 200 వరంగల్, ఆదిలాబాదు జిల్లాలలో చెరొక 150 నిర్మిస్తామని శ్రీ రామారావు సోమవారం పత్రికల వారికి చెప్పారు.

తలపచిత్ర రంగానికి చెందిన కళాకారులు, నిర్మాతలు, దర్శకులు ఇతర వీళ్ళందరి వరదబాధితుల సహాయార్థం తనకు అందజేసిన రు. 30 లక్షలకు తోడు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మరో రు. 30 లక్షలు చేర్చి, మరో రు. 60 లక్షలు ఇతర ఆర్థిక సహాయం చేసి కళాకారులు, సాంకేతిక సంక్షేమానికి ఉపయోగిస్తుందని ఆయన చెప్పారని ఆయన అంటూ, నిరాశాలిచ్చిన దాత లందరికీ శ్రీ రామారావు ధన్యవాదాలు తెలిపారు.

పంథం నుండి సేకరించి ఈ గృహాలను నిర్మిస్తామని ముఖ్యమంత్రి వివరించారు.

కష్టంలో ఉన్న ప్రజలను ఆదుకుంటూ తలపచిత్ర రంగానికి చెందిన వారు జిల్లాలు, కృష్ణా జిల్లాలో వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటిస్తారు.

### ముఖ్యమంత్రి పర్యటన

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఈ నెల 23, 24, 25 తేదీలలో ఉభయ గోదావరి జిల్లాలలో వరదసహాయ కార్యక్రమాలను సమీక్షిస్తారు.

ఆదివారం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించి ఆరాత్రి ఏలూరులో సమీక్ష, సమావేశంలో పాల్గొంటారు. 25వ తేదీన తీవరం మీదుగా కృష్ణా జిల్లాలో తెగి మధ్యాహ్నం గన్నవరంలో జరిగే సమీక్ష సమావేశానికి హాజరవుతారు.

గన్నవరంనుండి హెలికాప్టర్‌లో శ్రీశైలంవెళ్ళి, వెనుకబడిన తరగతుల వారికై ప్రభుత్వం నెలకొల్పే కేంద్రం మల్లికార్జున విద్యాశ్రమం కోసం స్థలాన్ని ఎంపిక చేస్తారు.

వెనుకబడిన తరగతులవారై నాగార్జున సాగర్‌లో నెలకొల్పే విద్యాశ్రయానికి స్థలంగుర్తించడంజరిగిందనిఆయనచెప్పారు.

ఈ విద్యాశ్రమాల నిర్వహణ బాధ్యతలను రామకృష్ణ మిషన్‌కు అప్పగించాలని యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు

మిసి బస్‌లో మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు వెంటరాగా తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించి, ఆ రాత్రి రాజమండ్రిలో వరదసహాయ కార్యక్రమాలను సమీక్షిస్తారు.

మా దేవుంది సార్, చిన్న ఉద్యోగస్తులం. పై బాళ్ళు తన్నమని ఆదేశాలిస్తుంటే తంతున్నాం!

## ధాన్యం+తవుడు+రాళ్లు=చౌకదుకాణాల బియ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 22:

అంబలిగోరాలలో చౌకధర దుకాణాల్లో పౌరసరఫరాల శాఖ ఈనెల పంపిణీచేసిన బియ్యాన్ని సప్లైచేసింది.

చౌకధరదుకాణాల ద్వారా బియ్యం కొనుగోలుచేసే వారంతా ఈ బియ్యాన్ని చూసి కిట్టుకోక్పోవడం విరుగుతూ వి వి లేక అవేకొనుక్కొంటూ పోతున్నారు.

ప్రతివారికీ బియ్యంలో అక్కడక్కడా ధాన్యంగింజలు కనపడడం ఎరిపాటి. అయితే కాలక్రమేణా బియ్యంలో ధాన్యం గింజంతోబాటు రాళ్లు, ఇసుక కలిపి విక్రయించడం వ్యాపారులు ప్రారంభించారు. పరే, దానికిగూడా వినియోగదారులు అలవాటు పడిపోయి కష్టపడి రాళ్ళుఏరుకొని బియ్యాన్ని వాడుకోవడం మొదలెట్టారు.

ఇక ఇప్పుడు ప్రభుత్వం చౌకధర దుకాణాలకు సప్లై చేసిన బియ్యం అన్నదే వస్తువులో మనకు కనపడేదంతా ధాన్యమే. గతంలో అక్కడక్కడా బియ్యంలో ధాన్యంగింజలు కనపడివల్లు ఇప్పుడు ప్రభుత్వం సప్లైచేసినబియ్యంలో అక్కడక్కడా బియ్యం గింజలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఇస్తున్నబియ్యంలో అధిక శాతం ధాన్యం, తవుడు, దుమ్ము, రాళ్ళు, చెట్టాలు వగైరావగైరా పదార్థాలతో సప్లై చేసి ప్రభుత్వం లాభాలు ఆర్జించాలని తెగ ఉసలాట పడుతోంది.

ఒక్కడిపల్లీలోని ఒక దుకాణం నుండి 20 కిలోల బియ్యం కొనుగోలు చేసిన శ్రీమతి వీరమ్మ ఇంటికి పోయి బియ్యం శుభ్రం చేసుకోగా అయిదారు కిలోల ధాన్యం, తవుడు, చెత్తా చెదారం వచ్చిందని ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పింది. ఈ నష్టాన్ని ఎవరు భరిస్తారని అమె ప్రశ్నించింది.

ఈ బియ్యాన్ని చూసిన ప్రజలు అదేమని దుకాణదారులను అడుగుతుంటే, ప్రభుత్వం ఇవే ఇచ్చింది. కావాలంటే తీసుకోండి, లేకపోతే లేదని సమాధానం చెబుతున్నారు.

బహిరంగ మార్కెట్‌లోబియ్యం దరలు మండిపోతుంటే ఇకగత్యంతరం లేక ప్రజలు బియ్యాన్ని కిట్టుకుంటూ ఈ బియ్యాన్నే కొనుగోలు చేస్తున్నారు.

"అన్నపూర్ణగా పేరు పొందిన ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగింటి ఆడపడుచులకు "అన్న"గారు దిదులో అందజేస్తున్న ఈకానుకకనుడువరాదు" అని శ్రీనుద్బారావు అనే ఒక వ్యక్తి వాటక పత్రికలో వ్యంగ్యంగా ఒక విమర్శ వినిపించాడు

"ఉన్న బియ్యాన్ని ఉన్నట్లుగానే వండి ముఖ్యమంత్రికి, మంత్రులకు పెడితే తెలుస్తుంది. ప్రజలకు ఎటాంటి బియ్యం ఇస్తున్నారో" అని ఇక్కడనుంచి ఆవేశంతో శ్రీమతి కనకదుర్గ వ్యాఖ్యానించారు.

"ప్రభుత్వం అంటే పైనలా లెక్కచూసుకునే చిల్లర కొట్టుకాదు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం" అని డైలాగులు కొట్టే ముఖ్యమంత్రిగారుఇప్పటికైనా ఇటువంటి బియ్యాన్ని సప్లయి చేసిన అధికారులపై వర్యతీసుకొని, తన సాటి ప్రజానీకానికి కనీసం తుడిచిండడానికి అనువైన బియ్యాన్ని సప్లయి చేయిస్తారా

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ

కాకతీయ రీజియన్ లోని కరీంనగర్ డివిజన్‌లోని డిపోలలో ఏర్పడబోవు డ్రైవర్ల/ కండక్టర్ల ఉద్యోగాల ఖాళీలో నియామకానికి అర్హతగల ప్రాంతీయ అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది. ఎంపికైన అభ్యర్థులను ముందుగా దినపరి వేతనము క్రింద తీసుకొని రెగ్యులర్ ఖాళీలు ఏర్పడ్డప్పుడల్లా రూ. 485/- నుండి 900 మరియు 455/- నుండి 795 జీతక్రేణి క్రింద శాశ్వతీకరంగా డ్రైవర్లు / కండక్టర్లుగా నియమించుటయు.

## కరీంనగర్ డివిజన్

డ్రైవర్లు... ఏర్పడబోవు ఖాళీలు
డ్రైవర్లు... 150
కండక్టర్లు... 300

డ్రైవరు :

జీతం వివరణ : రోజు వేతనము రూ 30/-లు 485-15-575-20-875-25-900

విద్యార్హతలు : ప్రాంతీయ భాషలో ఒకదానిలో చదవడం, వ్రాయడం తెలిసి యుండాలి.

వయసు : 1-7-1986 నాటికి 18 సం. తక్కువ కాకుండా ఉండాలి. మరియు 35 సం. మించకుండా ఉండాలి. షే.తె./షే.తె./వె.త. అభ్యర్థుల విషయంలో 5సం. వరకు మాజీ సైనిక ఉద్యోగుల విషయములో 10 సం. వరకు గరిష్ట వయోపరిమితి సడలింపు (45 సం. మించరాదు) ఉంటుంది.

అనుభవము : ఎంపిక తేదీ నాటికి 3సం. తక్కువ కాకుండా విరవదీతగా అమలుకుతున్న డ్రైవింగ్ లైసెన్స్ (వారీ ప్రయాణీకుల వాహనాలు- వారీ సరుకు వాహనాలను నడిపించేందుకు) ఉండాలి. హెచ్. మీయమ్.వి.హెచ్ టి.వి.

ఎత్తు : 163 సెం.మీ. (5.4) తక్కువ కాకూడదు.

కండక్టరు :

జీత వివరణ : రోజు వేతనము రూ. 28/-లు 455-15-575-20-795

విద్యార్హతలు : యస్.యస్.సి/ యస్.యస్.యల్.సి./ హెచ్. యస్ సి/ హెచ్.యస్.సి. యంసి లేదా తత్సమాన పరీక్షలో దిగువ తగిన కాలము మార్కులతో ఉత్తీర్ణులయి ఉండాలి.

ఇ. సి. : 60 శాతము
టి. సి. : 55 శాతము
యస్.సి : 50 శాతము
యస్.టి. : 40 శాతము

పై కాలాంశ లెక్కల్ కట్టడములో హిందీలో వచ్చిన మార్కులను పరిగణించరు. పై తగిన శాతము మార్కులను పొందని వారు దరఖాస్తుచేసేందుకు అనర్హులు.

వయసు : 1-7-1986 తేదీ నాటికి 19సం. పైనకు0సం. ల లోపు ఉండవలెను. షేక్/షే.తె./వె.త.తర గతుల వారికి 5 సం. వరకు వికలాంగులకు 10 సం. వరకు. భూతైనికోద్యోగులకు సైన్యములో పనిచేసిన కాలము 3సం. వరకు (40 ఏళ్లు గరిష్ట పరిమితికి లోబడి) సడలిస్తారు.

ఎత్తు : 153 సెం.మీ. (5) తక్కువ ఉండరాదు.

రిజర్వేషన్ : వికలాంగులకు 3 శాతము (షే.తె. 4.శా. షేక్. 14 శాతము. వె.త. 25 శాతము.

కండక్టర్ ఎంపిక : ఎంపిక ప్రక్రియ ఇట్టి. అర్హత పరీక్షలో పొందిన మార్కులను బట్టి ఉంటుంది. 1-7-86 తేదీ నాటికి 19 సం. ల వాటి 30 ఏళ్ళలోపు వారికి అర్హత పరీక్ష పాసయిన తేదీ నుండి ఉద్యోగము కొరకు వేచియున్న వ్యక్తి అయినవంత్సరానికి ఒక మార్కు చొప్పున 6 మార్కులు వరకు బోనస్ మార్కులు ఇస్తాడు. అయితే ఈ బోనస్ మార్కులను ఎంపికకు మాత్రమే లెక్క తడుతాడు. తప్ప దరఖాస్తు కొరకు కాదు.

డ్రైవర్ల ఎంపిక : డ్రైవర్ల ఉద్యోగానికి డాక్యుమెంట్ల పరిశీలన డ్రైవింగ్ పరీక్ష చేస్తాడు.

దరఖాస్తు ఫీజు : షే.తె. షే.తె. వె.తరకు చెందని అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ. 10/-లకు డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎ.పి యస్. ఆర్.టి.సి కాకతీయ రీజియన్ కరీంనగర్ పేరున తీసిన క్రాస్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జత చేయాలి. కాని ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ప్రక్కన తేదీకన్న ముందున తీసినదిగా ఉండకూడదు ఈ మొత్తాన్ని బాకీ చేయడు. కరీంనగర్ జిల్లా మరియు అదిలాబాదు జిల్లాలోని తాలూకాలైన లక్సెట్టిపేట, చెన్నూరు, సిర్పూరు, ఆసిఫాబాద్ వగైరాలకు చెందిన స్థానిక అభ్యర్థులు మాత్రము దరఖాస్తులను డివిజనల్ మేనేజరు, ఎపి.యస్.ఆర్.టి.సి కరీంనగర్ గార్లకు ది. 4-10-1986 లోగా (ఆర్.పి.ఎడి) చేరునట్లుగా పంప వలెను, అభ్యర్థులు దరఖాస్తుతో పాటు విద్యార్హతలు, కులము, స్థానికత,యస్. యస్.సి, లేదా తత్సమాన పరీక్షలో పొందిన మార్కులపట్టీ వగైరాల జిరాక్స్ కాపీలను, లేదా ట్రూ కాపీలను స్వంత చిరునామాగల 75 పైసల స్టాంపులు అతికించిన కవరును (20-10సెం. మీ) జత చేయాలి. అభ్యర్థి సంతకము చేసిన పాస్‌పోర్టు సైజు ఫోటోను దరఖాస్తు కడివైపు పైమూలన అతికించాలి స్వయంగా తెచ్చియిచ్చిన దరఖాస్తులను అంగీకరించడము.

దరఖాస్తు నమూనా :

1) దరఖాస్తు చేస్తున్న ఉద్యోగము :
2) పేరు (చిరి అక్షరములుగా)
3) తండ్రి పేరు :
4) పుట్టిన తేది :
5) పుట్టిన స్థలము, జిల్లా ప్రాంతీయ నేటివిటి సర్టిఫికేట్ తహసీల్దార్ / మండలాధికారిచే జారి చేయబడి ఉండాలి. దరఖాస్తుకు జతచేసి ఉండాలి.
6. కులము :
7. విద్యార్హతలు :
8. యస్.యస్.సి, లేదా తత్సమాన పరీక్షలో పొందిన మార్కులాతం పొందిన మార్కుల శాతం. పరీక్ష పాసైన సంవత్సరము:
9. ఎత్తు :
10. డ్రైవింగ్‌లైన్స్ జారీ వయోజీకులు, పరుకుల వాహనాలను నడిపేందుకు అనుమతించిన తేదీ (డ్రైవర్ల విషయములో)
11. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ రిజిస్ట్రేషన్ నెం.
12. పోస్టల్ ఆర్డర్ నెం. తేది :

పాస్‌పోర్టు సైజు ఫోటో

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భూసేకరణ ప్రకటన

1928 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరింపబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారి చేయబడిన నోటిఫికేషన్ ప్రకటన.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలము, రోళ్ళకల్ గ్రామములో ఉన్న క్రింది పేర్కొనబడ్డ దాఖలా భూమి పేదవారికి గృహ స్థలములకై మరియు రహదారి కొరకు కేటాయించుటకు ప్రజోపయోగ నిమిత్తము అవసరమై ఉన్నదని వరంగల్ జిల్లా కలెక్టరు గారు భావించి యున్నందున 1923 సంవత్సరపు 38 చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యీ పత్రికలోని నోటీసు జారి చేయడమయింది. వరంగల్ జిల్లా కలెక్టరు గారు ఇందుమూలముగా మండల రెవెన్యూ అధికారి, పర్వత గిరి గారికి చట్టములోని 4/2 నిబంధన క్రింద సంక్రమించిన అధికారులను నిర్వర్తించుటకై అధికార మిచ్చు చున్నాను.

షెడ్యూలు

జిల్లా : వరంగల్ మండలం : పర్వతగిరి గ్రామం : రోళ్ళకల్

| సర్వే నెం. | భూమియొక్క వివరణ | భూమియొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు | తీసుకొన్న విస్తీర్ణం |
|---|---|---|---|
| 1) 12/2 ఖుష్కి | | షేక్ యాకూబ్ జారీ | 0-16 |
| 2) 12/3 " | | "దావమియా | |
| | | "మహబూబ్ జాని | |
| | | "ఖాదర్ బాష | 0-02 |
| | | "మహబూబ్ బాష | |
| | | "అక్బర్ బాష | |
| | | "జీలాని బాష | |
| | | (పట్టాదార్లు & భూఆక్రమణ దార్లు) | |
| 3) 403/2 " | | —దీలో— | 1-27 |
| 4) 403/3 " | | —దీలో— | 0-28 |
| | | & ముప్పిడి రాములు | |
| 5) 404/2 " | | ముప్పిడి పాపయ్య (పట్టాదారుడు/ఆక్రమణదారు) | 0-10 |
| | | మొత్తము | 3-03 |

కలెక్టర్
వరంగల్.

తెలుగు పక్షపాతారం RO No. 2975/Adl/C 2/86.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

# దక్షిణ మధ్య రైల్వే

## టెండరు నోటీసు

నం. DEN (D) I KZJ 10.86
తేది. 9-9-86.

ఈ క్రింది పనికి సీలువేసిన టెండర్లు ఈ క్రింది పంపకం దాటినిచే 23-10-86 న 3గం.ల వరకు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | పని వివరణ | మనూరు విలువ రు. | డిపాజిట్ చేయవలసిన దరావత్తు సొమ్ము రు. |
|---|---|---|---|
| 1) | కాజీపేట-అసిఫాబాద్ రోడ్ స్టేషన్ మధ్య ప్లీన్లు మరియు గుండ్రాళ్లు పరుచుటకు విరోధించుటకుగాను మా పెరకి రీసైక్లింగ్ గోడలు నిర్మించుట సైడ్‌డ్రాయిలను తవ్వుట చేయుట కటింగ్ పనులు నిర్వహించుట | 5,50,000 | 13750 |

టెండర్లు ఈ క్రింది పంపకం దాటిన కార్యాలయం నుండి పొందిన నిర్ణీత పారమాలందే ఉండవలెను. టెండరు పారమాల జారీకు చీఫ్ క్యాషియర్ (షే) దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాదు వారికి లేదా డివిజనల్ క్యాషియర్ (షే) దక్షిణమధ్యరైల్వే విజయవాడ, గుంతకల్, హుబ్లి, సికింద్రాబాదు వారికి లేదా లేదా దక్షిణమధ్యరైల్వేపై గల ఏదేని స్టేషన్ మాస్టరునకు పెట్టు ఒకటికి 31-85(ఏపిఐఏటి)క్రింద 1.85తోజేరి చెల్లించిపొందిన నగదు రసీదునుటెండరు పారమాలను జారీచేయవలసిందిగా కోరి అభ్యర్థనతో పాటు పంపి 22-10-86 నాడు మ.5గం. లోపు పొందవచ్చును, ఈకార్యాలయంలోగాని పరిశీలించుటకు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు, అంగీకరించబడిన రీతిలో దరావత్తు సొమ్మును జతపర్చని టెండర్లు తిరస్కరించబడును, టెండర్లు 23-10-86 న. 11 గంట వరకు అంగీకరించబడి 23-10-86 న. 11.30 గంటలకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీర్ (డబ్లింగ్) I
ద. మ. రైల్వే, కాజీపేట

PUB 330/86-87

13. ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా :

అభ్యర్థి సంతకము

అసంపూర్తి దరఖాస్తులను సర్టిఫికేట్ల అటెస్టెడ్ కాపీలు/ జిరాక్స్‌కాపీలు లేని వాటిని, స్వంత చిరునామాగల స్టాంపులు అంటించిన కవరు రూ 10/- ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేని వాటిని ది. 4-10-86 తేదీ తర్వాత చేరిన వాటిని నిరాకరిస్తాడు. ఈ విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగవు.

షె.కు./ షె.తె./ వె.త. చెందిన అభ్యర్థులు కులము, దర్శనపత్రాలను జతపర్చాలి. మరియు నివాస ధ్రువపత్రాలు తహసీల్దార్ లేదా మండల రెవెన్యూ అధికారి పోలీసు తగ్గని రెవెన్యూ అధికారినుండి తీసినవై ఉండాలి.

అభ్యర్థులు నిలువబడ్డపుడు ఇంటర్వ్యూకు, ఎంపికకు తమ స్వంతఖర్చుల మీద హాజరుకావలసి ఉంటుంది. ఒరిజినల్ సర్టిఫికెట్లులేని అభ్యర్థులను ఎంపికకు హాజరు కావివ్వడు, ఎంపికకు హాజరయ్యేందుకు టిసి/డిఎ చెల్లించబడదు.

ప్రాంతీయ (నేటివిటి) సర్టిఫికేట్స్‌లేని దరఖాస్తులను స్వీకరించరు.

ఎంపికైన అభ్యర్థుల పూర్వచరాలను పరిశీలించి వారు దాఖలుచేసిన సర్టిఫికెట్లు / డ్రైవింగ్ లైసన్సులను పరిగణనలోనికి తీసుకొని నియామకాలను చేస్తారు. తర్వాత కాలములో సర్టిఫికెట్స్ / డూప్లికేట్స్ సరియైనవికావని తెలిస్తే అటువంటి అభ్యర్థులు అనర్హులు అనడమే కాకుండా భారతీయ శిక్షాస్మృతి క్రింద శిక్షకు పాత్రులవుతారు.

డివిజనల్ మేనేజరు
కరీంనగర్ డివిజన్
కరీంనగరం

PRI 14/(117) 86 PRB

# ఆలూరు సమితిలో చెట్ల క్రింద చదువులు

ఆలూరు, సెప్టెంబరు 22 :

ఆలూరు సమితిలోని అస్పరి, కుసేకుర్తి, కుదుకుంద, కుందనకుర్తి, పద్మావతిపల్లి గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలకు భవనాలు లేనందున తరగతులను చెట్లు కింద నిర్వహిస్తున్నారు.

అందువల్ల కొద్దిపాటి జల్లులు పడినా పాఠశాలకు సెలవే! పాపం యీ విద్యార్థులకు గాలికి ఎగిరిపోయే పుస్తకాలు వెదుకుకొన్నదానికే సమయం చాలటం లేదు. ఇంతకు ముందు పాఠభవనాలలో పాఠశాలలు నిర్వహించారు. అయితే అవి కొద్ది కొద్దిగా కూలిపోతూవుంటంతో గ్రామస్థులు ఈపాఠశాలలను విద్యార్థులకుక్షేమం కోసం చెట్లుక్రిందకు మార్చివేశారు.

పాఠశాలలకు స్వంత భవనాల కోసం "తెలుగు గ్రామీణ క్రాంతి పథం" పథకంలో దరఖాస్తుచేసి అడు నెలలైనా యింత వరకూ పరిష్కారం లేదు. ఆ యా గ్రామాల స్థానికులు భవనాల నిమిత్తం వందాయితీ నిధులలో రు 5వేలు ధరవత్తు చెల్లించి మూడేళ్లయినా ఎత్తకాలు అమలు కాలేదు

ఇక్కడ పరిస్థితి యిలా వుండగా హోళ్ళకుంద, బాగి, నెరవికి, కొత్త పేట, విప్రట్టి, దాశీపండ, ధనపురం గ్రామాలలోపాఠశాల భవనాల నిర్మాణం పనులు నిలిచిపోయి దాదాపు నాలుగేళ్లు కావస్తోంది. గ్రామస్థులు అయా అసంపూర్ణ భవనాలను మరుగు దొడ్లు, మూత్రశాలలుగా మార్చారు.

విప్రట్టి, పలుకూరబండ, అస్పరి పాఠశాలలలో కొందరు తమ "కోర్కెలు" తీర్చుకోవాటానికి వాడుకుంటున్నారు.

ఇదిలావుండగా మాదనూరు, పల్లికొడ్డనహళ్లి, బాణావురం, తిమ్మాపురం పాఠశాలలో ప్రభుత్వం ప్రాథమికసౌకర్యాలు కూడా సమకూర్చలేదు

కామినహాలులో పాఠశాల ముందు దేవుణిగుడిలోను, తదువాత ఎత్తువుపాఠశాలకి మారి అక్కడ నుండి చెట్లుకిందకు చేరి రెండేళ్ళు కావస్తోంది. ప్రస్తుతం స్మశానానికి అతి సమీపంలోని దుర్గమ్మ ఆలయంలో పాఠశాల నడుపుతున్నారు

ఆలూరి సమీపంలోని యీ పాఠశాలకు ఎప్పుడు మంచిరోజులు వస్తాయో తెలియటంలేదు.

(కం)

# నింగి నంటుతున్న ధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:

1986-87 ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల కాలంలో నిత్యావసర సరుకుల ధరలు బాగా పెరిగాయి.

గత సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఈ పెరుగుదల శేకడం 8.9 శాతం మాత్రమే ఉండగా. ఈ ఏడాది అది 6.8 శాతానికి పెరిగినట్లు అధికారిక విశ్లేషణను బట్టి తెలుస్తున్నది.

ఆగస్టు మొదటి వారం నుండి ధరలు తిరోగమనం చెందడం వరిపాటి ఆగస్టు 8, 1986న 367.6 దగ్గర ఉన్న ధరల సూచి అదే సంవత్సరం ఆగస్టు 31వ తారీఖున 359.8కి పడిపోయింది.

అయితే ఈ సంవత్సరం ఆగస్టు 2వ 379.7 పాయింట్లు దగ్గర ఉన్న ధరల సూచి ఆ నెలాఖరుకు 382.1 పాయింట్లకు పెరిగిపోయింది.

అనధికారికి విన్నంగా జరిగిన ఈ పరిణామం ఆందోళనకరమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. దీనిలో జూలై 26, 1986తో అంతమయిన వారంలో 3.6 శాతం దగ్గరవిలిచిన ద్రవ్యోల్బణం ఆగస్టు 30తో ముగిసిన వారంలో 62 శాతానికి పెరిగింది.

ఇదే కాలంలో కిందటి సంవత్సరం ద్రవ్యోల్బణం 6.08 నుంచి. 4.4 శాతానికి తగ్గింది.

ఈ విధంగా ధరల పెరుగుదలకు దోహదం చేసిన సరుకులలో మొదటగా ఆహార పదార్థాలను చెప్పుకోవాలి. అలాగే వంట నూనెలుకూడా పెరుగుదలకు లోనవుతాయి.

మధ్యపానీయాలు కూడా 1986-87 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో 4.42 శాతం పెరుగుదలను నమోదు చేయాయి, ఇదే సమయంలో ఈ పానీయాల ధరల పెరుగుదల శేకడం 2.3 శాతం మాత్రమే.

# స్వయం ప్రతిపత్తి గ్రామీణ వ్యవస్థ : పి.వి. సలహా

పూనే, సెప్టెంబరు 22 :

స్వయంపాలన ప్రతిపత్తిగల గ్రామాలు అవసరమని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు సూచించారు. ప్రజలకు సహాయపడే విద్యావ్యవస్థను రూపొందించాలని ఆయన విద్యా నిపుణులను కోరారు.

'అందరికీ విద్య' గురించిన జె. పి. నాయక్ జాతీయ పథకాన్ని ప్రారంభం చేస్తూ విద్యకు సంబంధించి పరిశోధనలు నిర్వహించాలి. ప్రతి దానికి వ్యతిరేకించడం అనే పద్ధతి మానాలని చెప్పారు.

అర్థిక, రాజకీయ దోపిడీ కంటే సాంస్కృతిక దోపిడీ ఎక్కువగా కనిపిస్తూ వుంటుందని. యిది మన స్వయం ప్రతిపత్తి గ్రామీణ వ్యవస్థను ధ్వంసం చేసిందని. కనుక మళ్ళీ ఆధునిక రీతిలో దీనికి తగు ఏర్పాట్లు చేయాలని శ్రీ పి. వి. వివరించారు.

# గమ్యం లేని రాజీవ్ ప్రభుత్వం: అద్వానీ విమర్శ

పూనే, సెప్టెంబరు 22 :

కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్న తీరు గమ్యరహితంగా, దిశాహీనంగా, అనుభవరాహిత్యంతో కూడి వున్నదని బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ అభివర్ణించారు.

రాజీవ్ ప్రభుత్వం మనుగడకు ఒత్తిడికి లోంగి పోతుందని. మిగో ఒప్పందం ఇందుకు ఒక ఉదాహరణ అని ఆయన విలేఖరులతో అన్నారు.

# కేరళ వివాద పరిష్కార సూచన

త్రివేంద్రం, సెప్టెంబరు 22 :

హక్కుల సంఘాన్ని నడపతి శ్రీ సుధీరన్ పురర్ వ్యవస్థీకరించగానే పుర్నస్థమయిన వివాదానికి ఒక పరిష్కారం కనుమరుగు మేరలో వున్నట్లు తోచింది. శ్రీ రాజీవ్ గాంధీతో ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ శ్రీ సుధీరన్ చర్చలు జరిపాక యీ పరిణామం కనుపించింది.

శ్రీ రాజీవ్ కలకత్తాకు బయలుదేరే ముందు అయిదేవురూ కలుసుకున్నారు, విభేదాలు సద్దుమణగటం చేసుకోవాలని ఆయన వారికి సలహా యిచ్చారు.

పునర్వ్యవస్థీకరణకు ముందుగా తమకు ఆ విషయం చెప్పవేలేదని శ్రీ కరుణాకరన్ తమ ఆగ్రహాన్ని ప్రధాన మంత్రికి నివేదించారు. సభాపతుల సమావేశం నిపాదుల మేరకే కాకుండా పునర్వ్యవస్థీకరించామని. ఉప సభాపతిని హక్కుల సంఘానికి శ్రీ కరుణాకరన్ స్థానే చైర్మన్‌గా నియమించామని తెలిపారు. ఇందుకు నిరసనగా సంఘం సభ్యులు కొందరు రాజీనామా చేశారు.

శ్రీ సుధీరన్ రాజీనామా యివ్వాల్సిన అవసరం లేకుండా పరిస్థితుల మధ్య సామరస్యం కుదర్చడానికి ఒక మార్గం కనుగొనవచ్చని ఇం.కాం. వర్గాల వారు చెప్పారు.

శ్రీ రాజీవ్‌కు విమానాశ్రయం వద్ద పత్రికలు విలేకరులు చెప్పారు.

రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపట శ్రీ కరుణాకరన్ సంతృప్తి వెల్లడించారు, వచ్చే ఏడాది 'మే' లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇం. కాం. వారి మిత్రులు కలసి మెజారిటీ సంపాదించుకోగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

కొందరు ఇం. కాం. సభ్యులు ఏర్పరిలో ఎన్నికలు జరపాలని సూచించారు. కాని నిర్ణయం జరుగలేదు.

# సుబ్బరామిరెడ్డికి అభినందన పత్రం

హైదరాబాదు, సెప్టెంబరు 22 :

వక్త్యాన్వేషి థియేటర్ అర్ట్ థియేటర్ మరియు భక్తబృందం, పుష్పాలక్ష్మి నిలయం అధ్వర్యంలో, మహేశ్వరి70. పరమేశ్వరి 85. బాయుంగేశ్వరి కాంప్లెక్స్ అధినేత ఎస్.నిర్మాత కేంద్రసెన్సారు బోర్డుసభ్యుడు, శ్రీతక్కరపు సుబ్బారామిరెడ్డి జన్మ దిన వేడుకలు వారి నిలయంలో 17వ జరిపారు.

శ్రీసుబ్బారామిరెడ్డిని, సంగీత థియేటర్ అధినేత శ్రీ వి. భూపాల్‌రెడ్డి సంస్థ పరవున 'పుష్పాభిషేకం' జేశారు.

శ్రీటి.సుబ్బారామిరెడ్డి కొన్నత్యంనై 'వక్త్యాన్వేషి' కూతురు నీలకంఠరావు తాను రచించిన "కలియుగ శివభక్త గేనుదురు" అభినందన పత్రాన్ని శ్రీరెడ్డికి సమర్పించారు.

# పాము కాటుకు స్త్రీ మృతి

తోగిపేట, సెప్టెంబరు 22 :

మెదక్ జిల్లా అందోలు మండలం మీసాపల్లి గ్రామములో ఈ నెల 17న శ్రీమతి మొగులమ్మ (25) వ్యవసాయ కూలి పనిచేయడానికి వెళ్ళగా దురదృష్టవశాత్తు పాము కరిచి చనిపోయినట్లు తెలిసింది.

# వరద ప్రాంతాల విద్యార్థుల పరీక్ష రుసుం మాఫీ

హైదరాబాద్, సెప్టెంబరు 22 :

తూర్పు గోదావరి. పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్లు అదిలాబాదు జిల్లాల నుంచి అక్టోబరు 13న జరిగే పాలిటెక్నిక్ కోర్సుల పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష రుసుం చెల్లించనవసరం లేదని సాంకేతిక విద్య శిక్షణ మండలి చైర్మన్ ప్రకటిస్తున్నారు. అయితే అభ్యర్థులు ఇదివరకు యిచ్చే పరీక్షకు హాజరుకానివారై వుండాలి.

# సంఘాలు-ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ప్రెస్ ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పక్షాన సి.బి.టి.యు. పానెల్‌కు చెందిన యీ క్రిందివారు ఎన్నికయ్యారు

కార్మికుడ్స్, ఆర్. వి. తిప్పయ్య, వి. అంబాదాస్, జి. పద్మరావు అబ్దుల్లా హుస్సేని ఎస్.విన్, షా. సి.వి.ఎస్.ఎస్. భావనారాయణ, జె. హనుమంతరావు. మహ్మద్ హుసన్, రహ్మాన్‌ఖాన్, జె. సుందరరావు.

# నేడు టివిలో

ఉ. 10.00 నుండి 11.30వరకు సిమోల్ అసియాడ్‌లో - భారత- నుపాలీ యా జట్ల మధ్య జరిగే మహిళా హాకీ పోటీ ప్రత్యక్ష ప్రసారం.

సా. 6.30 మీరే అలోచించండి.
6.55 వ్యవసాయదారుల కార్యక్రమం
7.10 వేదవతి ప్రభాకర్-పాటలు
7.14 ముచ్చట్లు
7.30 వార్తలు
7.40 హైదరాబాద్‌లో జరగబోయే ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీ విశ్లేషణ.
8.00 అసియా క్రీడల విశేషాలు
8.40 సమాచార్
9.00 ఐనియాడ్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 థియాండ్ టుమారో
10.30 ఎక్స్‌పెడిషన్ టుదియనిమల్ కింగ్‌డం.
11.20 ముఖ్యవార్తలు

# గవాస్కర్‌కు సన్మానం

హైదరాబాద్, సెప్టెంబరు 22 :

ప్రెండ్స్ ఎలెవెన్ క్రికెట్ క్లబ్, చార్మినార్, హైదరాబాద్‌వారు సునీల్ గవాస్కర్‌ను సన్మానిస్తారు. మంగళవారం రాత్రి 9 గంటలకు క్యాగరాయగాన పరిలో జరిగే సన్మాన సభలో విద్యామంత్రి శ్రీ జి. మల్లికార్జునరావుపాల్గొంటారు.

# సాలార్‌జంగ్ మ్యూజియంకు 190 కొత్త కళా వస్తువులు

హైదరాబాదు, సెప్టెంబరు 22 :

సాలార్‌జంగ్ మ్యూజియం 1985-86వ సంవత్సరంలో 190 కొత్త కళావస్తువులు సేకరించింది భారతదేశంలోని వివిధ ప్రాంతాలు, నేపాల్‌నుండి సేకరించిన ఈ అపురూపవస్తువులను శాస్త్రీయంగా ఏర్పాటుచేసిన ప్రదర్శనలో వుంచారు.

# నగర వేధశాల వార్షికోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 22 :

నగరంలోని బిర్లాగ్రహ వేధశాల ప్రథమ వార్షికోత్సవాలను గవర్నర్ శ్రీ కుముద్ బెన్‌జోషి ఆదివారం ప్రారంభించారు

ఒక్క ఏడాదిలో బాలగున్నర లక్షల మంది తమ వేధశాల సందర్శించినట్టు డైరెక్టర్ డా. వి.జి. సిద్ధార్థ చెప్పారు.

# డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్స్

మిండి (MINDI). విశాఖపట్నం పద్మి MAX-I భవనమును నిర్మించుటకు (లోపలికి నీటి సరఫరా మరియు కాలిదారి బిగించుటతో సహా) గాను ఈ శాఖకు చెందిన ఆమోదిత మరియు అర్హత గల కంట్రాక్టర్ల నుండియు మరియు పి. సి డబ్ల్యూడి, ఎర్ ఇ విస్, రైల్వేస్, మరియు రాష్ట్ర పి డబ్ల్యు డి జాబితాలో తగిన వారినుండి సీలువేసిన అయిదం రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్, టెలికామ్, సిటిల్ డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ-520 10కి తేది 6-10-86 మ. 3 గం.వరకు కోరబడుతున్నవి. అంచనా విలువ రూ. 19.4000. దరావత్తు రూ. 20.000. కాలపరిమితి 15 నెలలు.

టెండరు ఫారములకు గాను తిరిగి ఇవ్వనవసరం రూ. 150/-ను చెల్లించి, ఈ కార్యాలయము నుండి 4-10-86 సా. 3 గం. వరకు పొందవచ్చును. దీనిలో అతి తక్కువ టెండరుదారునికి పరవరా చేయబడిన అగ్రిమెంటు కాపీ జరీకు కూడా చేరి వున్నది ఇటువంటి స్వభావం గల్గి, కంట్రాక్టు విలువ రూ. 20 లక్షలకు తక్కువగాని కనీసం 1 పనిని విజయవంతంగా నిర్వహించి తున్న కాంట్రాక్టర్లకు మాత్రమే టెండరు ఫారములు జారీచేయబడును.

davp 711 (<84) 86

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భూసేకరణ ప్రకటన

ఎనర్జి ఎన్విరాన్‌మెంట్స్, సైన్సు మరియు టెక్నాలజీ డిపార్టుమెంటు

మెమో నం. 1192/ఎల్ఆర్.1-2/85.1 తేది. 30.7.86

భూసేకరణ చట్టం సెక్షను 6 క్రింద జారిచేయబడిన

ప్రకటన

నమూనా 5-ఎ

భూసేకరణ చట్టము సెక్షను 5 క్రింద ముసాయిదా రూపి ప్రకటన ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన మరుగుదొడ్డి వి. 2.23 గుంటలు విస్తీర్ణముగల భూమి ప్రజాహిత కార్యములకు అంటే అడ్డగూడూరు గ్రామములో 33/11 కె.వి.ఎలక్ట్రిక్ సబ్‌స్టేషను నిర్మాణము కొరకు భూసేకరణచట్టము 3 మరియు 7 విభాగముల క్రింద కలక్టరు కర్తవ్యములను నిర్వర్తించుటకై సబ్‌కలెక్టరు భువనగిరిగారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించబడినదని సబ్‌కలక్టరు భువనగిరిగారు ఆ చట్టము లోని 17వ విభాగముల క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తూ ఆ చట్టములోని 17వ విభాగపు (1) (2)వ ఉపవిభాగము క్రింద సబ్‌కలెక్టరు భువనగిరిగారు ఆ చట్టములోని 9వ విభాగము (1) ఉపవిభాగము తెలియచేసిన నోటీసును ప్రకటించిన తేదినుండి 15రోజులు ముగిసినమీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకొనవలసినదని కూడా ఆదేశిస్తున్నాడు.

ఆ భూమి ప్లానును సబ్‌కలెక్టరు భువనగిరి కార్యాలయములో వుంచడమైనది దానికి కార్యాలయపు పనివేళలలో ఏ సమయములోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నల్లగొండ తాలూకా : మోత్కూరు గ్రామం : అడ్డగూడూరు

| సర్వే నెం. | పట్టాదారుని పేరు | సేకరించుటకు విస్తీర్ణము |
|---|---|---|
| 604/2 ఖుష్కి | యస్. సైదయ్య, యస్ లింగయ్య (పట్టాదారులు) యస్. యాదగిరి, యస్. అంజయ్య యస్. రాములు, యస్. సైదయ్య (అనుభవదారులు) | 1-05 |
| 605/2 " | యస్. సైదయ్య, యస్. లింగయ్య (పట్టాదారులు) యస్. యాదగిరి, యస్ అంజయ్య యస్. రాములు, యస్. సర్పి-హ్మ | 1-18 |
| | మొత్తం | ఎ. 2.23 గు. |

(సం) ఆర్. రామచంద్ర
డిప్యూటీ సెక్రెటరీ టు గవర్నమెంటు

తెలుగు పక్షపాతారం Ro. No. 3028/Adl/C2/86

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad 29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

## ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందికి మహిళా కానుకలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 22 :

గత 3, 4 తేదీలలో సచివాలయం లోపల జరిగిన ఘర్షణల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు రక్షించిన భద్రతా సిబ్బందికి చొక్కా అమిపడుచు ఒక్కొక్కరికి రు. 116 చొప్పున కానుకగా పంచిన విషయం తెలియవచ్చింది.

ఉద్రిక్త వాతావరణంలో ముఖ్యమంత్రికి రక్షక వలయంగా ఎప్పటికాపాడిన శ్రీ హేమచంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, సి. వి. సర్వయ్యల చేతిన రు. 116లు చొప్పున వేర్వేరు చెక్కులను సగౌరవాని అయిన శ్రీమతి సుజాత పంపారు.

అయితే భద్రతాసిబ్బంది ఆ చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధికి సమర్పించారు. శ్రీమతి సుజాత సహృదయాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు.

## భూసంస్కరణల పట్ల కేంద్రం నిర్లక్ష్యం : కిసాన్ సభ ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 22 :

నీటిపారుదల ప్రాజెక్టులను, భూసంస్కరణలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఉద్దంరాజు రామం ఆరోపించారు.

రాష్ట్రంలోని పేద్దవు నీటి పారుదల ప్రాజెక్టులు కేంద్ర సహాయం లేకుండా పూర్తికావని అంటూ, దేశంలో జాతీయ జలగ్రిడ్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆసక్తిచూపడం లేదన్నారు.

వంశధార ప్రాజెక్టు రెండవ దశకు ఆమోదం ఇచ్చేవిషయంలో వాలుగు ఎకరాలు మునిగే సమస్యపై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదర్చడం కేంద్రానికి పెద్ద సమస్య గాదనీ, మనముందే మార్గమే ఉందా అని శ్రీ రామం సోమవారం పత్రికల వారితో మాట్లాడుతూ ప్రశ్నించారు.

రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అనుత్పాదక వ్యయమని ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ అనడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో జూన్‌నుండి ఆగస్టు వరకు 400 మి.మీటర్ల వర్షం కురవవలసి ఉండగా, ఈ ఏడాది 210 మి. మీటర్లు వర్షం పడిందనీ, ఆ జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితుల వల్ల ప్రజలు అకలితో మరణిస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఈ జిల్లాలోని పరిస్థితులపై ముఖ్యమంత్రికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని ఆయన చెప్పారు.

## అరవమాలలకు కుల నిదర్శన పత్రం మంజూరీలో జాప్యం

హైదరాబాద్, సెప్టెంబరు 22

లక్ష 75 వేల జనాభాగల అరవమాలలం అభ్యర్థులకు కుల నిదర్శన పత్రం (కేస్ట్ సర్టిఫికేట్) మంజూరీలో వివరీత జాప్యం జరుగుతోందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకె. ఆర్. కాశారం విమర్శించారు. మిగిలిన 32 ఉపకులాల వారికి మండల రెవెన్యూ అధికారి సర్టిఫికేట్లు జారీచేస్తూ వుండగా అరవమాలలకు మాత్రం రెవిన్యూ డివిజనల్ అధికారి నుండి సర్టిఫికేట్లు తెచ్చుకోవాలని ఉత్తర్వుచేయడం అన్యాయమని ఆయన అన్నారు. సరిపోకేట్లు జారీలో జరుగుతున్న జాప్యంవల్ల ఉద్యోగాలలో చేరాలనుకొనేఅభ్యర్థులునెలలతరబడి వేచిఉండాల్సిస్తోందన్నారు. వీరికి కూడా మండల రెవెన్యూ అధికారి సరిఫికేట్లు జారీచేసే విధంగా నిబంధనలను మార్చాలని, ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తిచేశారు.

## గాత్ర సంగీత పోటీ

హైదరాబాదు, సెప్టెంబర్ 22 :

లైరని రాగ త్యాగరాజ వృత్తుల గాత్ర సంగీత పోటీని హైదరాబాద్ మ్యూజిక్ అకాడమీ నిర్వహిస్తుంది.నవంబరు 2వ తేదీ ఉదయం 11.30 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్ ఆంధ్ర మహిళాసభ కళాశాలలో ఈ పోటీలు జరుగుతాయి, ప్రవేశం ఉచితం, అభ్యర్థులు 25 సంవత్సరాల లోపు వయస్సు కలిగిఉండాలి, ఇతరవివరాలకు విద్యానగర్‌లోని హైదరాబాద్ మ్యూజిక్ అకాడమీ కార్యాలయంలో సంప్రదించాలి. దరఖాస్తు స్వీకరణకు గడువు తేదీ అక్టోబరు 15.

## హరిందర్ సింగ్ గుజరాత్‌లో లేడు

అహమదాబాద్, సెప్టెంబరు 22:

పంజాబ్ ఉగ్రవాది హరిందర్ సింగ్ అనే జిందా గుజరాత్‌లో దాక్కున్న మాట నిజం ఏమీలేదని డి.జి.పి. శ్రీ రామచంద్రన్ తెలిపారు. వదంతులు కూడా నమ్మి నిమాపేవి వుంటామని అయిన ఎక్కడా కనుపించలేదని చెప్పారు.జనరల్ వైద్యను హత్య చేసినది జిందా అనే భావం అధికారులకు కలిగింది. బరోడాలో అరెస్టయిన హర్బన్ సింగ్ నందు తాను నేరం చేసినట్లు చెప్పడం లేదని అన్నారు.

జిందా దౌర్జన్య కార్యకలాపాలలో పాల్గొంటున్న పంగిత సంధుకు తెలియదని డి.జి.పి. వివరించారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్22 :

ఆర్టీసీ బస్సును నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్ ఒక వ్యక్తి ప్రాణాలను బలిగొని బస్సుతో సహా పారిపోయాడు. ఈ దుర్ఘటన సాలార్‌జంగ్ మ్యూజియం ఎదుటగా ఇవాళజరిగింది.

బస్టాప్‌పై వెళ్తున్న 45 సంవత్సరాల వ్యక్తిని ఆర్టీసీ బస్సు డ్రైవర్ గ్రద్దేయటంతో అతను అక్కడి కక్కడే చనిపోయాడు. మీర్‌చౌక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అమెరికా నుండి రష్యా దౌత్య ఉద్యోగుల బహిష్కరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 22 :

మాస్కోలో అమెరికా జర్నలిస్టు శ్రీ నికోలస్ దానిలోఫ్‌ను నిర్బంధంలో వుంచినందుకు నిరసనగా ఐక్యరాజ్య సమితిలోని 25 మంది రష్యా దౌత్య ఉద్యోగులను అమెరికా బహిష్కరించింది వారు అక్టోబరు 1వ తేదీకల్లా దేశం విడిచిపెట్టి వెళ్ళిపోవాలని అమెరికా తెల్పింది.

## గౌహతిలో యునైటెడ్ మైనారిటీస్ ఫ్రంట్ నాయకుని హత్య

గౌహతి, సెప్టెంబరు 22 :

యునైటెడ్ మైనారిటీస్ ఫ్రంట్ అధ్యక్షుడు, పౌరహక్కుల పరిరక్షణ సంఘం నాయకుడు శ్రీ కాశీపదసేన్‌ను గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆయన ఇంట్లో పొరబడి కాల్చి చంపారు. ఆయనపై గరంలో కూడా రెండు సార్లు హత్యా ప్రయత్నాలు జరిగాయి.



గదులు చాలక వీధిలో తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

## ఉర్దూ స్కూలులో సౌకర్యాలు నాస్తి

ప్రొద్దుటూరు సెప్టెంబరు 22:

స్థానిక మునిసిపల్ ఉర్దు స్కూల్‌కు కనీస సౌకర్యాలు కలుగ జేయాలని కోరుతూ విద్యార్థి సమాఖ్య నాయకుడు శ్రీ అర్. అహ్మద్ హుసేన్ నేతృత్వంలో మునిసిపల్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా జరిపారు. కమీషనర్ శ్రీ చెట్టు నీడ ఆసరాగా వుంది. రెండోదానికి అదీలేదు. విద్యార్థులు ఎండలో కూర్చోవాలినిందే. స్కూలు మున్సిక్ కుర్చీలేదు. స్టూలు అయిన ఆసరా. ఆ స్కూలు కూడా ఒక వైపు విరిగిందే కావడం విశేషం. స్కూలుకు మంచి నీటి వసతి లేదు. (కం)

## గుత్తి సమితి రైతుల గుండె గుబులు

గుత్తి, సెప్టెంబరు 22 :

గుత్తిసమితిలోని 60శాతం సాగుభూమి లోయింతవరకూ విత్తనాలు వేసిన బోట కూడా తడిన వానలులేక పైర్లు ఎండిపోయాయి.

సమితిలో 153567 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో సగటువర్షపాతం 561మి.మీ. కాగాయింతవరకూ కేవలం 35.1 మి.మీ. వర్షమే సమోదు అయింది.

యంగన్నపల్లె గ్రామంలో రైతు శ్రీ రంగప్ప ఏడెకరాలలో వేరుశనగ పంట వేసి, అదంతా ఎండిపోవటంతో వాన కురిస్తే యిరవై పైర్లు వేసుకుందామని ఎదురు చూస్తున్నాడు. అలాగే వేడుపగ, పల్లె, తొన్న, కొర్ర పైర్లు పూర్తిగా ఎండిపోవటంతో వాటిని ఎత్తివేసి ఉపవ, కుసుమ పైర్లు వేసుకోవాలని రైతులు భావిస్తున్నారు.

చేపల్లి, యంగన్నపల్లి, అల్బెడొడి మాముడూడు గ్రామాలలో విత్తనాల కోసం విలువచేసిన వేరుశనగ కాయలను రైతులు అమ్ముకున్నారు.

సమితిలో 34 పెద్దవి, 24 చిన్నవి చెరువులు వున్నా దేనిలోనూ చుక్క నీరు లేక 5000 ఎకరాల ఆయకట్టు భూమి బీటలువారింది. 1450 వ్యవసాయ బావులు, 135 పూట బావులు వున్నా వాటి క్రింది భూములు కూడా సగానికి పైగా బీటలు పడ్డాయి. బావులలో నీటి మట్టం తగ్గిపోతోంది. సమితి ప్రాంతంలో పెద్ద నది 'పెన్నా' ఏనాడో వట్టిపోయింది.

1983 లెక్కల ప్రకారం సమితిలో 48,788 గోజాతిపశువులు, 27 629జర్రెలు, 27,496 గొర్రెలు, 19,133 మేకలు,1948 పందులు, 1,27,927 కోళ్ళుపుండగా వేరు బాటిలోసగానికిపైగా మేతలేక చనిపోవటమో, అమ్ముడుపోవటమో జరిగింది. సమితి ప్రాంతంనుండి కర్నూలు జిల్లాలోని ప్యాపిలి, పత్తికొండ పంటలకు నీటిని తరలిస్తున్నారు.

ఇకపుంచి నీటి విషయమూ అలాగే వుంది. చాలా గ్రామాలలో రాత్రిపూటలోకూడా వంతుల వారీగా బావులనుండి నీళ్ళు తోడుకోవలసివస్తోంది. ఈ ప్రాంతంలోని చెరువులకు తుంగభద్ర ఎగువనకాలువ జలాలను మళ్లించాలని రైతులు అనేక సంవత్సరాలుగా చేస్తున్నవిజ్ఞప్తులు నిష్ప్రయోజనమైపోయాయి.

## రాజకీయ పరిష్కారానికి బారత్ చైనాకృషి

న్యూయార్క్, సెప్టెంబరు 22 :

అరుణాచల్ ప్రదేశ్‌లో యిటీవల చైనా సైన్యం చొరబడడం వంటి సంఘటనలు నిరోధించడానికి రాజకీయ మార్గాల ద్వారా కృషి చేసే అవకాశాలను గురించి భారత, చైనాలు చర్చించాయి.

విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ శివశంకర్, చైనా విదేశాంగమంత్రి శ్రీక్వెక్వియన్ యీ విషయం చర్చించారు. సుమారు గంట పైగా సాగిన యీ చర్చలో అరుణాచల్ సంఘటన ప్రస్తావనకు వచ్చింది.

మంత్రి స్థాయిలో జరిగిన యీ తొలి సమావేశంలో అరుణాచల్‌లోని వాదాంగ్ ప్రాంతం భారత్ భూభాగమేనని వాదించారు. చొరబడడం భారత్ ప్రజలకు బాధాకరమని తెలిపారు.

శ్రీ ఉక్సు క్వియన్ ఆ ప్రాంతం చైనాదేనని నొక్కిచెప్పారు. మెక్‌మహాన్ రేఖను ఆధారంగా తీసుకున్నా కూడా వాదుంగ్ చైనాకే చెందుతున్నదని చెప్పారు.

చర్చల అనంతరం శ్రీ శివశంకర్ మాట్లాడుతూ యిలాంటి సంఘటనల నిరోధం గురించి తాము మాట్లాడుకున్నామని అన్నారు. ఏకపక్షంగాఏవరూ చర్యతీసుకోకుండా రాజకీయ స్థాయిలో తగు సంబంధాలు ఏర్పాటుకోవలిదామని వివరించారు

ముప్పుండు ఏలాంటి సమస్యలు ఉత్పన్నమయినా విదేశాంగ మంత్రులయిద్దరూ పరస్పరం వ్రాసుకుని పరిష్కరించుకోగలరని భారతీయ వర్గాల వారు వెల్లడించారు.

పరస్పర సద్భావం అవసరమని శ్రీ శివశంకర్ స్పష్టం చేశారు. పరస్పర అవగాహన, రాజీమార్గాలద్వారా సమస్యలు తేల్చుకొనాలని చైనా మంత్రి కూడా అంగీకరించారు.

హైదరాబాద్ ము న్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా ఎన్నికైన మజ్లిస్ కార్పొరేటర్ శ్రీ మహమ్మద్ విరాసత్ రసూల్ ఖాన్

అరుణాచల్ సంఘటన మూలంగా పరస్పర సంబంధాలు ఏమీ దెబ్బతినలేదని చైనా మంత్రి అన్నారు. సరిహద్దు సమస్యను శాంతి యుతంగా పరిష్కరించుకోవడం నిమిత్తం వివిధ స్థాయిలలో చర్చలు అవసరమని సూచించారు.

సమితిలో భారత రాయబారి శ్రీ కృష్ణన్, శ్రీ గోపాల్ కూడా యీ చర్చలలో పాల్గొన్నారు.

## చర్చలకు తమిళ తీవ్రవాదుల సరత్తు

మద్రాసు, సెప్టెంబరు 22 :

తింపూలో జరిగిన చర్చలను కొనసాగించే పక్షంలో మాత్రమే తమిళ తీవ్రవాదులు శ్రీలంక ప్రభుత్వంతో చర్చలలో పాల్గొంటారని ఒక తమిళ తీవ్రవాద సంస్థ ప్రతినిధి తెలిపారు.

తుల్స్‌తో కొలంబోలో జరిపినచర్చలకు కొనసాగింపు మాత్రమే అయితే తాము వాటిలోపాల్గొనబోమని ఆయన చెప్పారు. తుల్స్‌తో తాము చర్చించలేదని, వారు శ్రీలంక ప్రభుత్వంతో జరిపిన చర్చల వివరాలు తమకు తెలియవని ఆయన అన్నారు.

తమిళులపై శ్రీలంక దాడులను ఆపకట్టివేయటంలో భారత ప్రభుత్వం విఫలమైందని ఆయన విచారం వెలిబుచ్చారు.

## 165 గంటలు ఏకధాటిగా ఉపన్యాసం

కడలూర్, సెప్టెంబర్ 22:

జయరామన్ అనే 57 ఏళ్ళ వ్యక్తి ఏకధాటిగా 165 గంటలు ప్రసంగించి రికార్డు సృష్టించాడు.

చుట్టలతయారీకర్మాగారంలోపనిచేసే జయరామన్ ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 2.10 గంటలకు ప్రసంగాన్ని ఆరంభించి, నిన్న ఉదయం 11.35 గంటలకు ముగించాడు ఈ అద్భుతం స్థానిక పురపాలక ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో దక్షిణ ఆర్కాట్‌జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్.సి.పండా అధ్యక్షతన జరిగింది.

జూన్ 1981 లో కొలంబోకు చెందిన కపిలసింహే అనే వ్యక్తి 159 గంటలు నిరవధికంగా ప్రసంగించి గిన్నీస్ బుక్‌లో స్థానం సంపాదించాడు. ఇప్పుడు జయరామన్ ఆ రికార్డు బద్దలు కొట్టాడు.

జయరామన్ తన సుదీర్ఘ ప్రసంగాన్ని ఆర్థికశాస్త్రం, సాంఘిక శాస్త్రానికి చెందిన పలు విషయాలతో పాటూ, సిట్టకథలు, జోకులతో రసవత్తరంగా నిర్వహించాడు.

## కాలాతీత మహాయోగి

ఎనభైకాదు, ఎనిమిది వందల సంవత్సరాలను చూసిన మహాయోగి దేవరదాదా. ఆయనశిష్యులలో కొందరు నూరేళ్లు దాటిన వాడున్నారు.

విశిష్టాద్వైతమత ప్రవర్తకుడయిన శ్రీ రామానుజాచార్యులకు దేవరదాదా శిష్యులు, శ్రీ రామానుజాచార్యుల వారు 12 వ శతాబ్దిలో జీవించారు. భారత ప్రథమరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తన చిన్నవయసులో తండ్రితో కలసి ఈదాదాను దర్శించారట అప్పటికే దాదా వృద్ధులని తన అనుభవాన్ని బట్టి దాదా వయసు 150 ఏళ్లకు పైనేవుండవచ్చని ఆయన చెప్పడం జరిగింది.

వయసును గురించి దాదాను అడిగితే పగటిపులులోకి నన్నెందు కీడుస్తారు. దాగులకు మరణం లేదు. జీవించడం, మరణించడం వారి ఇచ్ఛాధీనం అని సమాధానం వస్తుంది.

ఏళ్లతరబడి ఆయన ధ్యానసమాధిలో గడిపారు. మానసలోవర ప్రాంతంలో దీర్ఘకాలం తపస్సు చేశారు.

దాదాకు ఆహారంతో బిమిత్తం లేదు.

దేవరదాదా ప్రబోధించే వేదాంతం ఒక్కటే దేవుడు ఒక్కడే. ఆయన ప్రతి వారిలో అతృస్వరూపంతో వెలుగుచున్నాడు.

జంతువులు, పక్షులు కూడా దాదాకు భక్తులే. పులులను, అడవి ఏనుగులను ఆయన తన చేతులతో లాలించడం చూసిన వారున్నారు. వృక్షాల భాషకూడా దాదాకు తెలుసు అనిభక్తులు చెబుతారు.

దాదా దిగంబరుడు అయినా రుతువుల ప్రభావం ఆయన వద్ద చెల్లదు.

సంస్కృతంలో దాదామహావండితుడు. వేదాలు, స్మృతులు, గీత, ఉపనిషత్తులనుండి శ్లోకాలు అలవోకగా ఆయన నోటి వెంట వస్తాయి. విదేశీయులతో వారిభాషలోనే మాట్లాడతారు దాదా.

పర్వజీవకోటిపట్ల ప్రేమమే సర్వార్థ దర్శన సారమని దేవరదాదా జీవిత సందేశం.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
### భూసేకరణ ప్రకటన

1928వ సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరించబడిన 1894 వ సంవత్సరపు 1 వ చట్టములో సెక్షను 4 క్రింద ఈ జారీచేయబడిన మసాయిదా ప్రకటన.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలము పర్వతగిరి గ్రామములో ఉన్న క్రింద షెడ్యూలు దాఖలా భూమి పేదవారికి గృహ స్థలములై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమైయున్నదని- వరంగల్ జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు (33) వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76లచే సవరణ చేయబడిన 1894 వ సంవత్సరపు (1) వ చట్టములో 4 వ సెక్షను యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయబడినది.

వరంగల్ జిల్లా కలెక్టర్‌గారు యిందుమూలంగా మండల రెవెన్యూ అధికారి పర్వతగిరి గారి చట్టములోని సెక్షను 4 (2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారము యిచ్చియున్నారు.

షెడ్యూలు

జిల్లా : వరంగల్ మండలము : పర్వతగిరి గ్రామము : పర్వతగిరి

| సర్వే నెం. | భూమియొక్క వివరణ | ఆక్రమణదారుడు లేక భూమి యజమాని పేరు | తీసుకున్న విస్తీర్ణం ఎ. సెంట్లు |
|---|---|---|---|
| 709/2 | బుస్కి | వి. నర్సింహరావు<br>డి. పంపతిరావు | 10_32 |
| 723/2 | " | వి. పరాలమ్మ<br>బి. కొమరయ్య | 0_08 |
| | | మొత్తం | 11_00 |

(సం) కలెక్టరు
వరంగల్

తెలుగుసమాచారం No. 2975/Advil/C2/86



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
### ఎనర్జి, ఎన్విరాన్‌మెంట్స్ సైన్సు మరియు టెక్నాలజీ (పి ఆర్ II) డిపార్టుమెంటు
### (భూసేకరణ చట్టము సెక్షన్4(1) క్రింద జారీ చేయబడిన ప్రకటన)

జి. ఓ. ఆర్. టి. నెం. 124 తేది. 30-7-85

ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన భూములు ప్రజోపయోగము నిమిత్తము అవగా అడ్డగూడూరు గ్రామములో 33/11 కె.వి ఎంక్లిక్ పవర్ కొరకు కొరకై అవసరమగునని నల్లగొండజిల్లాకలెక్టర్ భావించునందున 1923వ సంవత్సరపు (38వ నంబరు) భూసేకరణచట్టము ద్వార 1976వ సంవత్సరపు (22వనంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణచట్టము ద్వారా మార్పుచేయబడిన 1983వ సంవత్సరపు 9వనెంబరు ఆంధ్రప్రదేశ్ చట్టము ద్వారా సవరణ చేయబడిన మరియు 1984వ సంవత్సరపు (68వనెంబరు) చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894o సంవత్సరపు నెం. (1) భూసేకరణచట్టము 4(1) సెక్షను సమసరించి యిందుకు సబంధించిన యావన్మందికి తెలియగలందులకు ప్రకటించబడైనది. మరియు నల్లగొండ జిల్లాకలెక్టరు భువనగిరి సబ్‌కలెక్టరుగారిని మరియు వారి సిబ్బందిని పనిసమయములను 4 (1) సెక్షను క్రింది అధికారములు చెలాయించుటకు ఇందుమూలముగా అధికారములు యిచ్చియున్నారు. యిదే చట్టములోని 3 (సి) సెక్షను క్రింది నల్లగొండ కలక్టరు భువనగిరి సబ్‌కలక్టరుగారిని 5 (వ) పరిచ్ఛేదము క్రింద కలక్టరుగారి విధులు నిర్వహించుటకు అధికారము ఇవ్వబడైనది.

షెడ్యూలు

జిల్లా : నల్లగొండ తాలూకా : మోత్కూడు గ్రామం : అడ్డగూడూరు

| సర్వే నెం. | పట్టాదారుని పేరు | సేకరించుటకు విస్తీర్ణము |
|---|---|---|
| 604/2 బుస్కి | యస్. సైదయ్య, యస్. లింగయ్య (పట్టాదారులు)<br>యస్. యాదగిరి, యస్. అంజయ్య<br>యస్. రాములు, యస్. సైదయ్య (అనుభవదారులు) | 1_05 |
| 605/2 " | యస్. సైదయ్య, యస్. లింగయ్య (పట్టాదారులు)<br>యస్. యాదగిరి, యస్. అంజయ్య<br>యస్. రాములు, యస్. సర్వింహ్మ | 1_18 |
| | | మొత్తము 2_23 |

(సం) ఆర్. రామచంద్ర
డిప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంటు

తెలుగు సమాచారం Ro. No, 3028/Adl/C2/86



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
### ఫారం-5-ఎ
### భూసేకరణ ప్రకటన

సంఖ్య : EE3/3354/85 తేది. 2-8-86

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 3.20 ఎకరములు/చదరపు గజముల విస్తీర్ణముగల భూమి ప్రజాహిత కార్యములకు అనగా షెడ్యూలు కులములు/షెడ్యూలు జాతులు/బలహీన వర్గముల ఇండ్ల స్థలములకు గురించి అవసరమైవుందని, భూసేకరణ చట్టములోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వహించుటకు మండల రెవిన్యూ అధికారి యాలాల్ మండలం రంగారెడ్డి జిల్లా గారిని నియమిస్తూ భూమిని సేకరించే నిమిత్తము ఉత్తర్వును జారీ చేయవలసిందిగా ఆదేశింపబడియుందని రంగారెడ్డి జిల్లా కలెక్టరుగారు ఆ చట్టంలోని 6 వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1) వ ఉప విభాగం క్రింద సదరు కలెక్టరుగారు, ఆ చట్టం 9 వ విభాగపు (1) వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకోవలసినదిగా కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును మండల రెవిన్యూ అధికారి, మాలాల్ వారి కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : రంగారెడ్డి మండలం : మాలాల్ గ్రామం : పల్‌రెడ్డిపల్లి
H.O. లగ్గేర్

| సర్వే నం. మరియు భూమియొక్క వివరణ | భూమి యొక్క యజమాని పేరు లేక ఆక్రమణదారుని పేరు | తీసుకోనున్న భూమి విస్తీర్ణం ఎకరములలో |
|---|---|---|
| 267/1 మెట్ట పట్టా | లోగపురం కాశప్ప తండ్రి రామప్ప | 3_20 |

(సం) కలెక్టరు
రంగారెడ్డి జిల్లా

తెలుగు సమాచారం Ro. No. 3035/Adl/C2/86.



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
### భూసేకరణ ప్రకటన
### ఫారం-2 ఎ

సంఖ్య EE3/7957/86 తేది. 30-7-86

ఈ దిగువ షెడ్యూలులో వివరించబడిన భూములు, రంగారెడ్డి జిల్లా వికారాబాద్ రెవిన్యూ మండలము అర్చెల్లి గ్రామమునకు చెందినది. ప్రజాహిత కార్యములకు అనగా శ్మశాన వాటిక కావల్సియున్నది. భూసేకరణ (సవరణ చట్టం) 1923 లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా వుండే 1984 (1) భూసేకరణ చట్టములోని 4 వ విభాగపు (1) వ ఉపవిభాగములోని నిబంధనల మేరకు, సదరు భూమికి చెందిన వారందరికి తెలియజేయబడినైనది. సదరు కలెక్టరు గారు చట్టములోని 4 వ విభాగము (2) వ ఉప విభాగము ద్వారా లభ్యమైన అధికారములను వినియోగించుటకై మండలం రెవిన్యూ అధికారి వికారాబాద్ రంగారెడ్డి జిల్లా గారికి అతని నియ్యబడి యున్నది. పనివారలకు అధికారము యిచ్చినారు. ఆ చట్టంలోని 17 వ విభాగపు (4) వ ఉప విభాగం క్రింద ఈ విషయంలో పత్యేకమే తీర్పు తీసుకోవలసిన అవసరం ఉన్న దృష్ట్యా సదరు కలెక్టరుగారు చట్టంలోని 5వ విభాగపు నిబంధనలు యిందుకు వర్తించవని యిందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు.

జిల్లా : రంగారెడ్డి మండలం : వికారాబాద్ గ్రామం : అర్చెల్లి

| సః నెం. మరియు భూమి వివరణ | భూమియొక్క యజమాని పేరు లేక ఆక్రమణదారుని పేరు | సేకరించిన భూమి విస్తీర్ణము |
|---|---|---|
| మెట్ట పట్టా 207 | శ్రీమతి కుమ్మరి రాముంమ్మ | 0_20 |

(సం) కలక్టరు
రంగారెడ్డి జిల్లా

తెలుగు సమాచారం Ro. No. 3035/Adl/C2/86



## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
### భూసేకరణ ప్రకటన

యల్ ఎ 1/ /86 తేది. -7-86

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76చే సవరించబడిన 1894సం. భూసేకరణ చట్టములో 6 వ సెక్షన్ క్రింద జారీచేయబడిన ముసాయిదా డిక్లరేషన్

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76చే సవరించబడిన భూసేకరణ చట్టములోని 6 వ సెక్షను క్రింద వరంగల్ జిల్లా కలెక్టరువారు ఎ.6-25 సెంట్లు విస్తీర్ణముగాని కొద్ది హెచ్చు తగ్గులతోగాని గల క్రింద పొందుపరిచిన షెడ్యూల్ దాఖలా భూమి పౌనల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారిచే పేదవారికి ఇండ్ల స్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమైవున్నదని యింతమూలముగా డిక్లేరు చేయుచున్నారు అదే చట్టంలోని 3, 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను మండల రెవిన్యూ అధికారి, పర్వతగిరి గారిని నియమించబడినందున ఆయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17 వ సెక్షన్‌లోని 1. 2 ఉప సెక్షన్లు క్రింద వరంగల్ జిల్లా కలెక్టరు వారు చట్టములోని 9/1 సెక్షన్‌లో ఉపసంహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15 రోజుల కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనవలసునని నిర్దేశించుచున్నారు. సదరు భూమి యొక్క పటము మండల రెవిన్యూ అధికారి పర్వతగిరి వారి కార్యాలయములో యున్నది. దానిని కార్యాలయము పనివేయు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : వరంగల్ మండలము : పర్వతగిరి గ్రామము : రావూర్

| సర్వే సంఖ్య | భూమియొక్క వివరణ | భూమియొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు | తీసుకొనదున్న విస్తీర్ణము ఎ. సె. |
|---|---|---|---|
| 145 | బుస్కి | ఇ. వెంకట్రామ్ నర్సయ్య<br>రమనుకు రెడ్డి | 1_32 |
| 146 | " | -దిదో- | 2_12 |
| | | మొత్తం | 4_04 |

(సం) కలెక్టరు
వరంగల్

తెలుగు సమాచారం Ro.No. 2975/Adl/C2/86

# ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938_1972.

ఒదులేయని యొనరించిన నరవర గ్రహీయము తివ మనంబునకిగు దా
వొదులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[సు హా భారతము]


## గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం॥ భాద్రపద మాస బ॥ పంచమి : మంగళవారం

1986వ సం॥ సెప్టెంబరు 23 మంగళవారం॥ పంచమి: ప. 2_50. కృత్తిక రా 10_04. వర్జ్యం: ప 8_47 మొదలు 10_33 వరకు.

1986వ సం॥ సెప్టెంబరు 24 : బుధవారం॥ షష్ఠి: సా. 5_07 రోహిణి: రా 12_57. వర్జ్యం: ప. 3_59 మొదలు 5_47 వరకు.

క్షయ నామ సం॥ భాద్రపద మాస బ॥ పంచమి 23_9_1986 మంగళవారం

## అస్సామ్ గణపరిషత్ కోరికలు

—*—

అస్సామిలో అల్పసంఖ్యాకవర్గాల బక్షణసంఘటన అధ్యక్షుడు శ్రీ కాళీపాద సేన్‌ని పోయిన బుధవారంనాడు హత్య చేశారు. ఈ సంఘటనని దృష్టిలో ఉంచుకుని కొందరు వ్యాఖ్యాతలు అస్సామ్ గణపరిషత్ ఇటీవలే కేంద్ర ప్రభుత్వాన్ని అస్సామ్_ఒప్పందంయొక్క 6వ విభాగం అమలు విషయమయి హామీలు అడగటం ఆందోళనకరంగా ఉన్నదని అంటున్నారు. దీనికిముందు అస్సామ్ విద్యార్థి సంఘం ఇంకొక కోరికని వెలిబుచ్చింది _ జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి రాజ్యాంగంలోని 370 విధానం ప్రకారం ఇచ్చినట్లే అస్సామికి కూడా ప్రత్యేకమయిన ప్రతిపత్తి ఇవ్వాలని అ. వి.సం. కోరుతోంది. అస్సామ్ ఒప్పందంయొక్క 6వ విభాగానికి సంబంధించిన హామీలు అడుగుతూ అ. గ. ప. నాయకులు తమ రాష్ట్రంలో పౌరసత్వం అస్తి అమ్మకం / కొనుగోలు అనుమతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికే ప్రత్యేకమయిన అధికారాలు ఉండాలని అంటున్నారు. అస్సామ్‌లో 20 సంవత్సరాల వయిగా నివాసం ఉన్నట్లు నిరూపించగలిగిన వారికే వోటుహక్కు ఉండాలని వారి అభిప్రాయం. రాజ్యాంగంలోని 8వ అధికరణాన్ని మార్చి అస్సామ్ పరిహద్దులని నిర్ణయించే హక్కుని కేంద్ర ప్రభుత్వం వదులుకోవాలని కూడా అ. గ. ప. వారు కోరుతున్నారు. తమ రాష్ట్రంలో అల్పసంఖ్యాకవర్గాలు తమ విద్యాలయాలని తామే నడుపుకునే హక్కు పోయేట్లుగా రాజ్యాంగంయొక్క 30వ అధికరణాన్ని మార్చాలన్నది వారి మరొక కోరిక. అస్సామ్‌లో ఒక భాష మాత్రమే ఆ రాష్ట్రంయొక్క అధికార భాషగా ఉండాలని వారు అంటున్నారు.

అ. గ. ప. కోరికలన్నీ అస్సామ్‌లోని అల్పసంఖ్యాక వర్గాలవారి సంరక్షణ విషయమయి ఎక్కువ శ్రద్ధ తీసుకునే వ్యాఖ్యాతలని కలవరపెడుతున్నాయి. శ్రీకాళీపాదసేన్ హత్య వెనుక తీవ్రవాదులు కొందరు ఉన్నారనీ, అ. గ. ప. కోరికలు అస్సామ్‌లో భాష మతం _ వీటికి సంబంధించిన అలజడులు చెలరేగ గలవనీ వారు భయపడుతున్నారు. ఇవి ఆధారాలు లేని భయాలు అనటానికి వీలులేదు. అయితే, అస్సామ్‌లో ఏర్పడిన పరిస్థితులకి కేంద్రంలో అధికారంలో ఉన్న వారి బాధ్యతయే కారణం అన్న మాటని మర్చిపోరాదు. అస్సామ్ గణపరిషత్ నాయకులు కొందరి వైఖరి హేతుబద్ధంగా లేకపోతే ఇతరుల వైఖరులు వయితం పిడివాదాలకి దూరంగా లేవని అంగీకరించాలి. పంజాబులోవలెనే అస్సామ్‌లో కూడా మతం _ భాష రాజకీయాలలోకి బాగా చొక్కులని తీసుకువచ్చి వేశాయి. అసత్య ప్రచారానికి విరుగుడుగా కొందరయినా నిజాన్ని ప్రచారం చేస్తే ప్రస్తుతం అ. గ. ప. వారి కోరికల ఫలితంగా ఏర్పడిన చిక్కులు విడటానికి అవకాశాలు ఉండగలవు.

## శోచనీయం

—*—

పోలీసు లాకప్‌లో వ్యక్తులు మరణించటం అనేది ఈ దేశంలో విశేషం కాకపోవటం ఒక విషాదం కలిగించే వాస్తవం. శ్రీ మురళీధరన్ అనే ఒక నౌకాదళం ఉద్యోగి ఒక విజయవాడ పోలీసు స్టేషనులో మరణించారు. ఆయనకి మతిస్థిమితం లేదనీ, ఉరిపోసుకుని చనిపోయారని పోలీసు అధికారులు అంటున్నారు. శ్రీ మురళీధరన్ కేరళకి చెందిన వ్యక్తి. ఆయన విజయవాడకి ఎందుకు వచ్చారో సరిగ్గా తెలియటంలేదు. ఇక్కడ దిగేప్పటికి ఆయనవద్ద చాలా ధనం ఉన్నట్లు కొన్ని వార్తలు సూచిస్తున్నాయి. అంతలేదని పోలీసుల కథనం _ కేవలం రు. 1800 మాత్రమే ఉన్నదని వారు అంటున్నారు. శ్రీ మురళీధరన్‌ని శ్రీ నాయర్ అనే వ్యక్తి కలుసుకుని పోలీసు స్టేషనుకి తీసుకువచ్చారుట. ఈయన టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో ఉద్యోగం చేస్తున్నారు. తమ తోటి కేరళ రాష్ట్రం మనిషికి మతిస్థిమితం లేదని జాలిపడి పోలీసువారికి అప్పచెప్పారని సూచించబడుతోంది. ఏమయితేనేమి నౌకాదళం ఉద్యోగి లాకప్‌లో తమ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మరణం అనంతరం వెలువడిన కొన్ని వార్తలనిబట్టి శ్రీ మురళీధరన్‌ని పోలీసువారు కొట్టారని భావించవలిసివస్తోంది. ఆయనని ఎవరు ఎందుకు కొట్టారు? నౌకాదళం అధికారులు పోలీసు కథనంపట్ల అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు. చివరికి ఈ వ్యవహారం మీద సబ్‌కలెక్టరు ఒకరు విచారణ జరపాలని అధికారులు నిర్ణయించారు. ఈ విచారణ ఫలితాలు వెల్లడికావటానికి కొంతకాలం పడుతుంది. ఇంతలో జనసామాన్యంలో రక్షకదళంమీద నమ్మకం తగ్గే సంఘటన మరొకటి జరిగినదని అనకతప్పటం లేదు. నేరాలు చేసేవారికీ, వారిని శిక్షించేవారికి మధ్య ఏర్పడే సంబంధాల ఫలితంగా రక్షకులు మొద్దుబారిపోయే అవకాశాలు ఉంటాయనిమనశ్శాస్త్రవేత్తలు అంటారు. కేవలం పోలీసు అధికారులే కాకుండా ఇతరులు కొందరు నయితం చట్టాల ఎల్లలని దాటి వ్యవహరించినప్పటికీ వారు ఇబ్బందులు లేకుండా తప్పించుకోగలుగుతున్నారన్నమాట ఈమధ్య అధికంగా వినపడటం శోచనీయం.

# పొగాకు వేలం కేంద్రాల ఆవశ్యకత

గత మాసాంతంలో రాత్రి ఎనిమిది గంటల ప్రాంతాన ఓ పాతికమంది పొగాకు రైతులు నా వద్దకొచ్చారు. వారంతా కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పొగాకు వ్యవసాయం చేశారు. పంట పండించారు. మూడేండ్లనాడు వారి పడుకును వ్యాపారికమ్మారు. అమ్మినదానికి పొగాకు బోర్డువారి ఓడబ్బులొచ్చాయి. కొన్ని అస్సామి స్వర్గస్తులయ్యారు. ఆయనున్నంత కాలం రైతుల కివ్వవలసిన పైకం విషయంలో ఏమాత్రం ఇబ్బంది పెట్టలేదు. పిల్లలు పెత్తనాని కొచ్చినాక, పాత మర్యాదలు, సాంప్రదాయాలు గాలి కొదిలేసారు. కొన్న పడుకును సిగరెట్లు తయారీ దారుడికి అమ్మజూపారు. ఇవ్వవలసిన పైకం సంగతి సమాధానం చెప్పమని రైతులు ధర్నా చేస్తున్నారు. ఆ పొగాకు కంపెనీముందు. దానికి తోడుగా ఉన్నపొగాకుమొత్తం ఒక జాతీయ వ్యాపారికు జాకట్ట పెట్టారు. పోనీ ఆ వ్యాపారులు దెబ్బతిని రైతుల కివ్వకపోతున్నారా? అంటే అటువంటి దేమీలేదు. చచ్చి స్వర్గానున్న తండ్రి బదాడు కోట్ల స్థిరాస్తిని ఆర్జించి, పిల్లల కప్పజెప్పి మరి పోయాడు. అయినా సరే ఆయన ఆత్మశాంతి నాశించదలిచినా రైతుల పకాయిలను వడ్డీతో కాజేస్తున్నారు. అసలు వరకైనా తీర్చేప్రయత్నంలో లేదు. వారసులు ఈవిధంగా పొగాకు బోర్డు వారి ఓడబ్బు పట్టుకొని పాత బకీల కోసం పొగాకు రైతులు గుంటూరు చుట్టు తిరగడం, చిన్నా- పెద్దా నాయకు లందరికీ వారి గోడు వినిపించడం మామూలే. దానిపైన పొగాకు బోర్డు వారికి నిర్యాదు చేస్తే, పలానా వాడు పోను చేసాడు. మీరివ్వవలసిన దాకీల సంగతి అని ఆ పొగాకు వ్యాపారిని దెబ్బతీసి దీన్ని ఆసరాగా తీసుకొని అమ్మాయ్యారానీయపనిదం రివాజుగా నుండేది. ఈ దురాగతం అంతం కావాలని నుద్దేశ్యమైన ఆందోళన ఫలితంగా, 1984లో పొగాకు బోర్డు వారు వేలంపాట పద్ధతిని ప్రవేశ పెట్టారు వేలంలో పార్టీనే వ్యాపారుంటా పదిగా ద్యాంక్ గ్యారంటీతో సరుకు కొనాలి. కొన్న సరుకుకు భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన పొగాకు బోర్డు వారే చెక్కులిస్తారు మూడు నెలలోపు. ఆలోకపత్రం గుడ్డుతో. దానితో రైతు అమ్మిన పంటకు ఎంతో కొంత. పైకమనేది నికరంగా అందుతున్నది. పెనుకడి మాదిగా రైతులకు వీలైతే ఎగ వేయడం, అది వీలు కాకపోతే దపాలవారిగా వడ్డీ లేకుండా కొద్దోగొప్పో చొప్పున చెల్లు వేయడం. తక్కువ ధరకుకొని ఎక్కువగా ఖాతా పుస్తకాలలో వ్రాసుకొని, పెద్ద మొత్తంలో గల్లదనాన్ని సృష్టించడం. తద్వారా ఎన్నికలపై ప్రభావాన్ని చూపించటం నిత్యవిధిగా అవినీతిని పెంచి పోషించడం వంటి అకృత్యాలకు అడ్డుకట్ట పడింది. తప్పుడు కాటాలతో, తప్పు తూకాలతో ఎక్కువపరుకులు కాజేయటంతప్పింది. ఏమైనాసరే ఈ వేలం పద్ధతి ఆచరణలోనికి రాకూడదని నిత్య ప్రయత్నం చేశారు కాని అప్పటికే కేంద్ర వాణిజ్య మంత్రిగా నున్న శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్, పొగాకు బోర్డు అధ్యక్షులుగా నున్న శ్రీ యం. సి. మహాపాత్రల కృత నిశ్చయంవల్ల వ్యాపారులు ఆటలుసాగలేదు. వేలం పద్ధతి ప్రవేశ పెట్టబడింది. 1984లో మన రాష్ట్రంలో వేలం పద్ధతి లేనప్పుడు లక్ష టన్నుల పొగాకును, సగటుకు కిలో ఏడున్నర రూపాయలకే కాజేసారు. వ్యాపారులు దానితో ఇంకా ఇప్పటికీ ఓ ఇరవై, పాతిక కోట్ల రూపాయలు రైతుల కివ్వవలసిన బాకీలే వున్నాయి.

1984 లో కర్ణాటకలో వేలం పద్ధతి ప్రవేశ పెట్టడంతో, ఆ రాష్ట్రంలో పండిన మొత్తం 11 వేల టన్నుల పొగాకు సగటున కిలో పదికొండు రూపాయల చొప్పున అమ్ముడయ్యింది. ఇక మన రాష్ట్రంలో 1985లో దాదాపు లక్షటన్నుల పొగాకు, సగటున కిలో రూ. 10_30 చొప్పున, 1986లో 80 వేల టన్నుల పొగాకు సగటున కిలో పన్నెండున్నర రూపాయల చొప్పున అమ్ముడు పోయింది ఈ వేలంపద్ధతి పుణ్యమా అని, పైగా రైతు అమ్మిన సరుకుకు పైకం చేతికొచ్చింది. అయితే ఇంతకాలంగా నానావిధ మాయోపాయాలతోనూ, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార, గారడీ విద్యలతోనూ ఆరితేరిన పొగాకు వ్యాపారులు ఈ వేలం పద్ధతిని ఏదో విధంగా ఎత్తి వేయిందాలని కేంద్రంపై వత్తిడి తెస్తూనే యున్నారు. పైగా ఈ వేలం పద్ధతివల్లనే విదేశాలకు పొగాకు ఎగుమతులుపడి పోతున్నాయనే వితండవాదం చేస్తున్నారు. మొగుడ్నికొట్టి మొగసాలు కెక్కడమంటే ఇదే. మనవాళ్లు చైనాకు పొగాకు ఎగుమతి చేసారు. సాంపిల్ చూసనసరుకొకటయితే చైనా చేరింది మరొకటి. ఓడలో చేరిన పొగాకు వేళ్ళను బద్దలు కొట్టాయని, విత్తర పోయింది చైనా ప్రభుత్వం. అసలది పొగాకో, అరిటాకో, ఉమ్మెత్తాకో, జొప్పాయాకో, పోసుపాకో కూడా వారికంతుబట్టలేదు. ఆ వివరమేదో వచ్చి విపులీకరించమని సరుకమ్మిన మన పొగాకు వ్యాపారులకు కేబుల్ ఇచ్చి పిలిపాడు. అప్పటికే పైకం వారికందని పోవడంతో, ఆ వర్తమానాన్ని ఖాతరు చేయక, చెత్త బుట్టలో పారవేసాడు మన వ్యాపారులు. దీనితో గింగరాలు తిరిగింది చైనా ప్రభుత్వం. అసలు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగి, అణు శక్తిని కూడా సంతరించుకొని, స్వయం కృషితో అగ్ర రాజ్యాల స్థాయికి చేరిన చైనాను దాని అటు అమెరికా, ఇటు సోవియట్ రష్యా కూడా ఆదిరి చస్తున్నాయి. అటువంటి అజేయమైన చైనా, మన గుంటూరు పొగాకు వ్యాపారుల దెబ్బకి పద్నాలుగు పట్టీలు కొట్టింది. పైగా భారత దేశంతో సంబంధాలు పునరుద్ధరించబడిన తరువాత, తొలి వ్యాపార లావాదేవీలు ఎదురైన ఎదురుదెబ్బ. దానితో మన దేశం నుండి పొగాకు కొనడం ప్రమాదకరమని, భయపడి, ఇతరేతర దేశాలకు పరుగులెత్తి పొగాకు కొంటున్నది. ఈ లావాదేవీలలో పాలు పంచుకొన్న అధికారులను ఉరి తీసింది. మరి కొందరిని దేశం నుండి బహిష్కరించింది. ఏమైతేనేం, చైనా మన సరుకుకొనడం మానుకొనడంతో, మన పొగాకు ఎగుమతులు పడి పోయాయి. అయితే ఈ పాపానికి కర్తలైన, వ్యాపారులే, కేవలం వేలం పద్ధతి వల్లనే ఎగుమతులు పడి పోయాయని, హస్తినాపురిలో, భాగ్యనగరంలో, విజయవాడలో, గుంటూరులో ప్రచారం గావించడం విడ్డూరం.

[యింకా వుంది]

—డాక్టర్ యలమంచిలి శివాజీ

# వ్యాయామం

దేహం ఆరోగ్య వంతంగానూ, బలంగానూ ఉండాలంటే శరీరానికి తక్కువ వ్యాయామం అవసరం. ఆహారం దేహానికి ఎంత అవసరమో, శారీరక శ్రమ కూడా అంతే అవసరం. శరీర దారుఢ్యానికి యోగాసనాలు వేయడమన్నది చాలా మంది పద్ధతి. యోగాసనాలవల్ల మానసిక శక్తికూడా పెంపొందుతుంది. మనిషికి విగ్రహశక్తిని కూడా ప్రసాదిస్తుంది. రోగ నిరోధక శక్తిని పొందటానికి యోగాసనాలు సహాయపడతాయి. అయితే, ఈ యోగాసనాలు పురుషులు మాత్రమే చేయాలని అంటారు చాలా మంది. కాని అది కేవలం వ్యామోహమాత్రమే. యోగాసనాలకు స్త్రీ పురుష భేదభావంకానీ, పెద్ద చిన్నవనే వయస్సు తారతమ్యంలేదు. స్త్రీ పురుషులే కాకుండా చిన్నపిల్లలు, వయస్సు పైబడినవారు కూడా హాయిగా పాటవ చేయవచ్చు. యోగాసనాలవల్ల శరీరం గట్టిపడటమే కాకుండా మనస్సుకు కూడా ఎంతో హాయి, ప్రశాంతతా చేకూరుతుంది. కొంతమంది ఎప్పుడూ చిరచిరంగానూ, ఏ పనిపట్లనూ ఆసక్తి లేకుండా నిరుత్సాహంగానూ బాలాన్ని గడుపుతూంటారు. అటువంటి వ్యక్తులు చురుకుతనం, ఉత్సాహం పొందాలంటే యోగాసనాలు అభ్యసించడం ఉత్తమం.

శారీరక శ్రమ లేకపోయినా, ఏ వ్యాయామం చేయకపోయినా అటువంటి వారికి అజీర్తి, మలబద్ధకం, ఉదరకోశ వ్యాధులు కలుగుతాయి. దీర్ఘక్రియ సరిగ్గా పనిచేయకపోవడంవల్ల వచ్చే ఆ వ్యాధులను యోగాసనాలద్వారా నివారించవచ్చు. ఆదరాదరయినా, మగవారయినా ఉదయపు వేళల్లో ప్రాణాయామం చేయడం చాలా ఆరోగ్యకరం. నిద్ర లేవగానే కాలకృత్యాలు తీర్చుకుని, శుభ్రపరచ సమయాన చేసే యోగాసనాలవల్ల శరీరానికి మంచి ప్రమోజనం కలుగుతుంది. యోగాసనాలు ఎన్నో రకాలున్నాయి. వాటిలో ప్రాణాయామం, ధ్యానం, శీర్షాసనం, పద్మాసనం, మయూరాసనం, భుజంగాసనం, శలభాసనం, శవాసనం, శలభాసనం లాంటివి చాలామంది అభ్యసించిన ఆసనాలు. యోగంలో చెప్పబడిన ప్రతి ఆసనానికీ ఒక ప్రయోజనం తప్పక ఉంటుంది. భక్తిభావంతో సూర్య నమస్కారాలు, ఆధ్యాత్మిక చింతనతో జపం చేయడం. కన్నులుమూసుకుని పద్మాసనం, పేళుకుని లగవంతుని ధ్యానం చేయడం అన్నవికూడా యోగంలోని భాగాలే అని చెప్పవచ్చు.

దైనందిన జీవితంలో ఎన్నో పనులను నిర్వహిస్తూ అలసిపోయే అతివలు, ఆ అలసటకు గురికాకుండా ఉండాలంటే, ఉత్సాహంగా పనిచేయాలంటే నిద్ర లేవగానే ఆసనాలతో దినచర్యను ప్రారంభించాలి. రోజంతా వారు మంచి శక్తి కలిగిఉండటం వారే గమనిస్తారు. యోగాసనాలు చేసేవాడు శాకాహారాన్ని కానీ, సాత్వికాహారాన్ని కానీ, తేలికగా జీర్ణమయే ఆహార పదార్థాలను కానీ తీసుకోవటం మంచిది. యోగాసనాలు ఎప్పుడు తీరిక దొరికితే అప్పుడుకాకుండా రోజూ ఓ నిర్ణీత సమయాన్ని యోగాభ్యాసానికి కేటాయించాలి. ఆ సమయంలోనే యోగసాధన చేయాలి. పుస్తకాలను చదివి ఎవరో చెప్పిన మాటలమీద ఆ సనాన్ని నేర్చుకోకూడదు. ఆ ఆసనంపట్ల పూర్తి అవగాహన ఉండాలి. అందుకే గురుముఖంగా యోగాసనాలను అభ్యసించటం మంచి పద్ధతి. యోగం నేర్పినవారి ప్రతిరోజు నియమితవేళల్లో యోగాసనాలు అభ్యసించేవారి ఆరోగ్యమే కాకుండా అందం ఆకర్షనవారిలో పెరుగుతాయి. శారీరక మానసికశక్తికీ, ఆరోగ్యానికీ, దేహవర్చస్సుకూ యోగాభ్యాసాన్ని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి

—కె. నిర్మల.

# దినఫలం

23_9_1986 మంగళవారం శకః సం 1908 ఆశ్వయుజం 1

మేషం: బాగా జరిగిపోయే వ్యాపారం. ఈ దినాన బాగా ఒడిదుడుకులతో సాగుతుంది. ప్రతి రంగాన మీ గౌరవం తగ్గుతుందేమో చూచుకోండి.

వృషభం: ఉత్తరాల మూలాన మీకు అందిన వివరాలు గ్రహిస్తారు కృషిలోపం లేకుండే ఆశించిన ఆదాయానికి లోటు లేదు. నూతన మిత్రుల సాంగత్యం లాభ దాయకమే.

మిథునం: ఉత్తమ దినఫలం. ఆదాయం అందు ప్రవేశ మున్నవారికి అనుకూలం. అధికారుల సహాయ మున్నది. అధికార మందు కొందరకుఅభివృద్ధి చెప్పవచ్చు. అప్పు వసూలు మార్గ ముంది.

కర్కాటకం: రాజకీయంగా మీకు మేలున్నది. ఉపకారం చేస్తామన్న వారు తప్పక కొంటారు. నిస్సహాయంగా దినమంతా వ్యర్థం చేస్తారు. అనుకొన్న పని జరుగకుంటే చికాకేగా!

సింహం: బంధువులలో గాని, మిత్రులలో గాని మనస్పర్థలు రాకుండా చూచుకోండి. మీ మాటకు ఎదురు చెప్పే వాడంటాడు. అందు మూలాన చికాకు ఏర్పడుతుంది.

కన్య: 'దినఫలం ఎందుకు చూడాలి? జరిగేది జరుగుతుంది గదా!' అంటే దనాదాయం గాని, ఆపదగాని, ఆనందం గాని, దుఃఖం గాని, చోర భయం గాని తెలిసి కొంటే మంచిదేగా.

తుల: చేసే వ్యాపారంలో యిబ్బందు లుంటాయి. ఒకవేళ నష్టం కూడా రావచ్చు. అందుకు తోడు. మీకు డబ్బు యిచ్చుకో వలసిన వారి వలన వత్తిడి రావచ్చు.

వృశ్చికం: రాజకీయాలలో మునిగి తేలే వారికి ఏ విధంగా దినం మేలు గాదు. వాదదాయకం గాదు. మౌనంగా సంతరించితే గాని దినం హాయిగా జరుగదు. వృత్తిలో మేలే.

ధనుస్సు: దనాదాయ మున్నది. మాటకు తిడుగు లేకుండా దినం జరుగుతుంది. ఒకానొక విషయం కుంభంగా తేలిపోవటం గమనిస్తారు. నూతన వస్తు పేకరణ అనుకూలం.

మకరం: విద్యా విషయంగా పెంపు కనిపించినా, ఏదో చికాకుతో దినమంతా జరుగుతుంది. ఎంతో కాలంగా కొనదలచిన విలువ గల వస్తువు చిక్కుతుంది.

కుంభం: ధన లోపం లేదు. ఆదరణకు లోపం లేదు. అభిమానులు చేదుటకు లోపం లేదు. అనుకొన్న పనులు జరుగుటకు లోపం లేదు. పుణ్యకార్యాచరణమునకు అనుకూల దినం. వృత్తియందు పెంపు.

మీనం: చేసే వ్యాపారం లాభ దాయకం. ధైర్యంగా యింతా ప్రగతి సాధించండి. పెద్ద ఎత్తున మేలు జరిగే మార్గ మున్నది. స్థిరాస్తివృద్ధి క్షేమాల అవకాశ మున్నది.

—విద్వాన్ కోట నిత్యరంగయ్యశాస్త్రి

## "విమర్శ"

అయ్యా! నా లేఖను విమర్శిస్తూ టి.ఎ. ఎస్. ప్రసాదుగారు 13వ తేదీన వ్రాసిన లేఖ చదివాను. తలపాగా ధరించటం పవిత్రతకు సంబంధించిన తన వ్యక్తిగత సిద్ధాంతమని ముఖ్యమంత్రి తెలియచేశారు. ఉన్నతమైన పదవిలో ఉన్న మన ముఖ్యమంత్రిగారు వేషధారణను మార్చితే విమర్శించవచ్చు. అయితే ఇది ముఖ్యమంత్రిగారి వ్యక్తిగత సిద్ధాంతం ముఖ్యమంత్రిగారి వ్యక్తిగత విషయాలలో జోక్యం చేసుకొని విమర్శించటం న్యాయమా! ఈ వేషధారణ ఏ వర్గపు ప్రజలను కించపరచలేదుకదా! ప్రసాదుగారు తమ లేఖలో "ఇది కాషాయ వస్త్ర ధారణవంటి ఆచారమైతే, అనాటి నుండే తలపాగా ధరించకూడదా!" అని ప్రశ్నించారు. ఇది ముఖ్యమంత్రిగారి వ్యక్తిగత విషయం కనుక ప్రశ్నించే హక్కు లేదు. పైగా ఆయన తమలేఖలో గతంలో నేను వ్రాసిన 'నూతన'ను ప్రస్తావించారు. విమర్శలు వద్దనినేను వ్రాసింది నిజమే. అయితే 'తలపాగా విమర్శ'లో నేను ఏ ఒక్కరినీ ప్రత్యేకించి విమర్శించలేదు. అటువంటి విమర్శలు, సద్విమర్శలు కావనీ, అటువంటి విమర్శలు చేయవద్దనీ ప్రజలను కోరాను. అది 'విమర్శ' కాదనీ, అందులో వింతభేదనీ ప్రసాదుగారు గ్రహించాలి.

యం. రాధాకిష్టమూర్తి, అరండల్‌పేట, నర్సరావుపేట.

## లోవోల్టేజి సమస్య

అయ్యా, నరసాపురం వాస్తవ్యులైన మేము రోడ్లన్నీ పాడైపోయి గుంటలతో వున్నా ఓపికతో నడుస్తున్నాం. రోడ్ల ప్రక్క మరుగుగుంటలు, చెత్తకుప్పలు వున్నవీ ముక్కులు మూసుకుంటున్నాం! మెయిన్ రోడ్లపై, మార్కెట్లలో అవులు, ఆంబోతులు, పందులు షాపింగ్ చేస్తున్నా సరే ఊడుకున్నాం. బాలా రోడ్లమీద లైట్లు వెలగకపోయినా... రోడ్లపై నడుస్తున్నాం. కానీ, కనీసం ఇళ్ళలో కూడా కిర్సనాయిలు లైట్లకన్నా అధ్వాన్నంగా లైట్లు వెలుగుతుంటే, విద్యుత్ కాళాలవారు గమనించరా? ఈ లో వోల్టేజి సమస్య వలన వారికీవి, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వున్నవి. ముఖ్యంగా ఈప్రాంతం స్టూడెంట్స్‌కు చాలా ఇబ్బందిగా వుంది. 10గంటల వరకు బాడుదీపాలు వెలగడం లేదు.

ఎమ్. టి. రాజశేఖర్, 12_3_29/1. పాతబజార్, నరసాపురం_534275.

# లేఖలు

# ఓంయిల్ సీరియల్

# తీర్పునేవ

ఆర్. పద్మజా చౌదరి

(గత సంచిక తరువాయి)

6 ఈ వరుస చూచి పెళ్ళయిన క్రొత్తలో "కొన్నాళ్ళకు యీ వేడి దిగిపోతుందిలే" అనుకుంది లలితాంబ. కానీ అలా జరగలేదు అంతరంతరూ ఉద్ధృతమయ్యింది. అతని స్వభావమే అంత. ఊపిరి సలపనట్లు హడావుడిగా వుంటేగాని మనసుకు శాంతివుండదు. ప్రశాంతమైన వాతావరణంలో అతడు యిమడలేడు.

తల్లిదండ్రులు అతడ్ని బాల్యంనుండీ స్వతంత్రంగా ప్రవర్తకవిచ్చారు ఉరకలు వేసే అతని వుత్సాహాన్ని అరికట్టే ప్రయత్నమేమీ వాడు చేయలేదు అలాగని అతడు లోక వ్యతిరేకంగా, దుష్టమార్గంలో పయనించలేదు

"వేలుకూడా తెగింది యిప్పుడు వెళ్ళకపోతేనేం?" అన్నాడు పీరియడ్‌గా.

ప్రణయకు పక్కున నవ్వొచ్చినా పెదాల వెనుక బిగబట్టి బయటకు రానీయలేదు. అతడి చేతిలోనుండి వేలును లాగేసుకుని "అత్తయ్యా కూరలు తరగడం పూర్తయింది" అంది వెనుకదొడ్లో వున్న అత్తగారికి వినిపించేలా

ఆమె వెనుకే బెడ్‌రూంలోకి వెళ్తూ, "అడుగుతుంటే మాట్లాడవేం?" అన్నారు కటువుగా.

ఈసారిమాత్రం ప్రణయకు కష్టంవేసింది అంతెక్కడికి 'రెప్పంటే అక్కడకు వెళ్ళింది. అతని యిష్టమే తన యిష్టంగా అంని అభిప్రాయపడే అతని అభిప్రాయంగా మసలుకుంది. తన అనందమంతా అతని ఎదుట వికసితమై వున్నట్లు భావించుకుంది అతడెన్ని అర్థంపర్థంలేని ప్రయాణాలు పెట్టినా అతడ్ని అనుసరించింది. వేళాపాళా లేకుండా. వాతావరణంలోని కష్టనష్టాలను గమనించకుండా 'వెళ్దాం పద' అంటే వెళ్ళింది అతడెన్నోచోట్లకు తీసుకు వెళ్ళాడు. వేల మైళ్ళకొద్దీ ప్రయాణాలు చేయించాడు కానీ అతని నోట నుండి వొక్కసారైనా అర్థగంట దూరంలో వున్న అమె తల్లిదండ్రులవద్దకు తీసుకు వెళ్లానని అనలేదు.

(ఇంకావుంది)

# ఉత్తరకాండ

—యమిశేల పద్మజాకృష్ణమ్

## 1వ సర్గ

తస్యలాదే సముత్పన్నే ధీరో లోక భయంకరః
సర్వ వర్యస్య వీరస్య ప్రహ్లాదస్య మహాత్మనః 67
ఉత్పన్నో రాక్షస శ్రేష్ఠ! నృసింహాకృతి రూపధృక్

దానవ సమూహములో ఉత్తమ విడుదనిపించుకున్న ఆ ప్రహ్లాదుఁతో చేసిన దుష్టవాదం ఫలితంగా శ్రీహరి నరసింహాకారుడై ఆవిర్భవించాడు

దృష్ట్వైంత తేన రౌద్రేణ క్షుబ్ధం సర్వ మహేశ్వరః 68

ఆ స్వామి కోపించి ఒక్క చూపు చూశాడు. హిరణ్యకశిపుని సర్వస్వమూ ఆ కోపానికి దగ్ధం అయింది.

తత ఉద్ధృత్య బాహుభ్యాం సమ్ప్రేక్ష్య సయమక్షయం
ఏవ తిష్ఠతి ద్వారస్థో వాసుదేవో నిరంజనః 69

తరువాత హిరణ్యకశిపుణ్ణి రెండు చేతులతో ఆకర్షించి గోళ్ళతో చీరి యమ సదనానికి పంపించాడు. ఆ ప్రభువే వాసుదేవుడు. ఏలాటి వికారాలూ లేనివాడు. నా యింటి ద్వారమందు ఉన్నవాడు.

(సశేషం)

# "పదహారేళ్ల అమ్మాయీ...పరికిణీల పాపాయీ"

ప్రేమాభి దర్శకుడు పి. చంద్రశేఖర రెడ్డి దగ్గర 4 సంవత్సరాలూ, దర్శకరత్న దాసరి దగ్గర 6 సంవత్సరాలు కలిపి మొత్తం 10 సంవత్సరాలపాటు దర్శకత్వ శాఖలో అనుభవాన్ని సంపాదించుకున్న కృష్ణమోహన్ రెడ్డి తొలిసారిగా దర్శకత్వం వహించిన... సెంటిమెంట్, హాస్యంతో కూడిన "పదహారేళ్ళ అమ్మాయి" అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని యీ నెల 26న విడుదల కానున్నది. యీ సందర్భంగా చిత్రంలో 4 పాటలను యిటీవల సురేష్ మహల్‌లో ప్రదర్శించాడు. 4 పాటల్లో 3 పాటలు పదాలు నిండమ్మేవి కాగా ఒక పాట కథా ఇతివృత్తాన్ని తెలిపేది. "పదహారేళ్ళ అమ్మాయీ... పరికిణీల పాపాయీ" అంటూ సరదాగా నాయకుడు రాజేంద్రప్రసాద్ ముగ్గురు అమ్మాయిలతో కలసి ఈ హుషారైన పాట పాడుతుంటాడు.

"దేశంలో నిండి రాజేంద్ర ప్రసాద్ కాయకుడిగా మా తదుపరి చిత్రం" "మనసు గోపాలుడు" ప్రారంభమవుతుంది తొలుతూ అశాంతి నవలు అధారంగా యీ చిత్రం నిర్మాణం జరుగుతుంది" అని తమ కొత్త చిత్రం వివరాలను యిదే సందర్భంలో దుక్కుడు తెలిపాడు

రాజేంద్రప్రసాద్, చిత్ర

## సినిమా వార్తలు

"పదహారేళ్ళ అమ్మాయి"గా టైటిల్ పాత్రను పోషించిన 18 ఏళ్ళ నవనటి చిత్ర నాయికగా నటించిన యీ చిత్రంలో రాజేంద్ర ప్రసాద్ కథానాయకుడు. నూతన్ ప్రసాద్, వీరభద్రరావు, కాకరాల, రావి కొండలరావు, రాధాకుమారి, మమత ముఖ్య పాత్రల్ని పోషించిన యీ చిత్రంలో గౌరవ పాత్రలలో శ్రీ దాసరి, శ్రీ యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, నాట్యకార జయమాలిని నటించారు శ్రీ శైలజా ఫిల్మ్స్ పతాకంపై పి. సురేంద్రనాథ్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఆర్. దశరథరామరెడ్డి నిర్మించాడు.

"అమ్మాయిలూ-అబ్బాయిలూ"

"కలలకు నేలకున్న" చిత్రం ద్వారా దర్శకుడుగా పరిచయంకాబడ్డ యువకుడు బాలు దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ అన్న హార్ట్ ఆర్ట్స్ సంస్థ "అమ్మాయిలూ-అబ్బాయిలూ" అనే చిత్రాన్ని నిర్మించే పన్నాహాలు చేస్తూ యీ మధ్య విజయా గార్డెన్స్‌లో రెండుపాటల్ని రికార్డ్ చేసారు. శ్రీ కొఠారాజు, శ్రీ గబ్బిట వెంకట్రావు యీ రెండు పాటలకు గీత రచయితలు కాగా పార్థసారథి సంగీత దర్శకత్వంలో శ్రీమతి పి. సుశీల పాడారు.

ఆనంద్‌బాబు- అశ్వని జంటగా త్వరలో షూటింగ్ కార్యక్రమాలు జరుపుకునే యీ చిత్రంలో రాజేష్- సాగరిక మరో జంటకాగా ముచ్చెర్ల అరుణ, నూతన్ ప్రసాద్, శుభలేక సుధాకర్ రాళ్ళపల్లి, సాయికుమార్, రవికుమార్, లక్ష్మీనారాయణ యితర పాత్రలకు ఎంపిక కాబడ్డ నటవర్గం.

గబ్బిట మధుమోహన్ సమర్పించే యీ చిత్రానికి విశ్వహిణ- ఆర్. ఇ రవికుమార్. నిర్మాతలు- వై. యస్. రెడ్డి, జి. ఉమాకుమార్; స్క్రీన్ ప్లే... దర్శకత్వం- లలితాబాబు.

— జగన్

## మహిళా ఎలక్ట్రానిక్ పరికరాల కేంద్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 22: పూర్తిగా స్త్రీలు సాంకేతిక పరివారంగా పనిచేసే 4 ఎలక్ట్రానిక్ పరికరాలఉత్పత్తి కేంద్రాల్ని రాష్ట్రంలో నెలకొల్పుతున్నట్లు ఈ కేంద్రాలో చిన్నసైజు ట్రాన్‌సిస్టర్ రేడియోలు ఉత్పత్తి చేయబడతాయని. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ యు.పి.వ్వట్లు తెలియచేశారు. ఈ యూనిట్లు గుంటూరు జిల్లా జాగర్లమూడి, తిరుపతిదిరి పాపారాయుడుపేట, కృష్ణాజిల్లా పల్లిపల్లి, హైదరాబాద్ దగ్గర ఒక ప్రదేశంలోనూ నెలకొల్పబడతాయని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్‌వారు తన 4యూనిట్లకి ఒక్కొక్కదానికి రూ. 2 లక్షల వంతున సహాయం చేస్తారని. ఒక్కొక్క యూనిట్‌లో 50 మంది స్త్రీలు పని చేస్తారని. ఒక్కొక్క యూనిట్ సంవత్సరానికి వెయ్య ట్రాన్‌సిస్టర్లు ఉత్పత్తి చేస్తుందనికూడా శ్రీ వట్లు తెలియ చేశారు.

"ఏపెల్" (ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్) భవిష్యత్ పతకాల గురించి శ్రీయు వి.వట్లు తెలియచేశారు.

ప్రస్తుతం భారతదేశంలో 70 లక్షల టి.వి. సెట్లు వాడుకలో వుండగా, మన రాష్ట్రంలో 5 లక్షల సెట్లు మాత్రమే వాడుకలో వున్నాయి.

వచ్చేనెల (అక్టోబర్)నుంచి హైదరాబాద్ తెలుగు కార్యక్రమాలు రెండు గంటలపాటు ఉపగ్రహంద్వారాప్రసారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి నందున, ఆంధ్రలో టి.వి.సెట్ల అమ్మకాలు బాగా పెరిగే అవకాశం వుంది. ఏడవ ప్రణాళికాంతంలోగా మన రాష్ట్రంలో 5 లక్షల సెట్లు అమ్మకాలు జరుగగలవని అంచనా వేయబడింది. తెలుగులో ఆకర్షణీయమైన కార్యక్రమాలు ప్రసారం చేయడంపై ఈ అమ్మకాలు ఆధారపడి వున్నాయి. అని శ్రీవట్లు అన్నారు.

డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఇ. వి. ఆర్. సుబ్రహ్మణ్యం, మార్కెటింగ్ మేనేజర్ శ్రీ సి వెంకట రమణయ్య, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ సి.కె. ప్రసాద్ కూడా పత్రికా విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలలో అమలాపురం విద్యార్థుల సేవ

అమలాపురం, సెప్టెంబరు 22: స్థానిక శ్రీ కోనసీమ భానోజీరామయ్య కళాశాల జాతీయ సేవాపథకం విద్యార్థులు తొండవరం, తోట్లపాలెం, బోడ్సు కుంద్ర గ్రామాలలో వరదకు గురిఅయిన ప్రాంతాలలో ప్రత్యేక సేవాశిబిరాలు నెలకొల్పి కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమములో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ సైన్సు, ఆర్ట్స్ విద్యార్థులు 60మందినిచ్చి ఆంధ్రా యూనివర్సిటీ వరద రిలీఫ్‌కమిటీ తరపున శ్రీ లక్ష్మీప్రసాద్‌బందూ, శ్రీ సుబ్బారావు, శ్రీ ప్రసాద్, శ్రీ సత్యపాల్ నాయకత్వంలో నాల్గు బస్సుల్లో వరద ప్రదేశాలకు పంపించి నందున, ఆంధ్రలో టి.వి.సెట్ల అమ్మకాలు బాగా పెరిగే అవకాశం వుంది. ఏడవ ప్రణాళికాంతంలోగా మన రాష్ట్రంలో 5 లక్షల సెట్లు అమ్మకాలు జరుగగలవని అంచనా వేయబడింది. తెలుగులో ఆకర్షణీయమైన కార్యక్రమాలు ప్రసారం చేయడంపై ఈ అమ్మకాలు ఆధారపడి వున్నాయి. అని శ్రీవట్లు అన్నారు.

డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఇ. వి. ఆర్. సుబ్రహ్మణ్యం, మార్కెటింగ్ మేనేజర్ శ్రీ సి వెంకట రమణయ్య, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ సి.కె. ప్రసాద్ కూడా పత్రికా విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలలో అమలాపురం విద్యార్థుల సేవ

అమలాపురం, సెప్టెంబరు 22: స్థానిక శ్రీ కోనసీమ భానోజీరామయ్య కళాశాల జాతీయ సేవాపథకం విద్యార్థులు తొండవరం, తోట్లపాలెం, బోడ్సు కుంద్ర గ్రామాలలో వరదకు గురిఅయిన ప్రాంతాలలో ప్రత్యేక సేవాశిబిరాలు నెలకొల్పి కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమములో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ సైన్సు, ఆర్ట్స్ విద్యార్థులు 60మందినిచ్చి ఆంధ్రా యూనివర్సిటీ వరద రిలీఫ్‌కమిటీ తరపున శ్రీ లక్ష్మీప్రసాద్‌బందూ, శ్రీ సుబ్బారావు, శ్రీ ప్రసాద్, శ్రీ సత్యపాల్ నాయకత్వంలో నాల్గు బస్సుల్లో వరద ప్రదేశాలకు పంపించి నందున, ఆంధ్రలో టి.వి.సెట్ల అమ్మకాలు బాగా పెరిగే అవకాశం వుంది. ఏడవ ప్రణాళికాంతంలోగా మన రాష్ట్రంలో 5 లక్షల సెట్లు అమ్మకాలు జరుగగలవని అంచనా వేయబడింది. తెలుగులో ఆకర్షణీయమైన కార్యక్రమాలు ప్రసారం చేయడంపై ఈ అమ్మకాలు ఆధారపడి వున్నాయి. అని శ్రీవట్లు అన్నారు.

డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఇ. వి. ఆర్. సుబ్రహ్మణ్యం, మార్కెటింగ్ మేనేజర్ శ్రీ సి వెంకట రమణయ్య, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ సి.కె. ప్రసాద్ కూడా పత్రికా విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.

# లంకంత అడవికి నలుగురే కాపలా!

ఒక్కరి, సెప్టెంబర్ 22: లంకంత అడవిలో నడుగడుగు దూరమే కాపలా ఉంటే దానిని సంరక్షించుట మాతరమా అని విలవిలలాడిపోతున్న పారెస్టుగార్డులు ఒక్కరి పారెస్టు రేంజరు పరిధిలో సుమారు 80 కిలోమీటర్లు దూరంలోఉన్న సముద్ర ప్రాంతమగు దిందు లక్ష్మీపురం నుండి అమలాపాడు వరకుగల ప్రకృతి సరుగుడు తోపులోవున్న కలపను కాపలా కాయుట కడు దుర్లభమని వారు వాపోతున్నారు.

నాలుగేండ్ల క్రితం పక్వానికివచ్చి నరకివేయుటకు సిద్ధంగావున్న కలపను చుట్టుపట్ల ప్రజలు దొంగతనంగా కొట్టుకొని పోవుట సహజమని, ఏ మూల ఏమి జరుగుతోందీ తమకు అంతు చిక్కదని వారు తెలిపారు. రాత్రులు కాపలా కాయునప్పుడు ఎలాగుదింట్లవాతపడవలని వస్తోంది. అక్రమ రవాణాను అరికట్టలేక ఆహార్నిశలు అవస్థలు పాలవుతున్నామని వారు వాపోతున్నారు.

అక్రమరవాణా అరికట్టుటకు అధికారులు ఎట్టిశర్యలు తీసుకొనక పోగా, పోయిన సరుగుడు చెట్లనిలువ తమ దాలీ బాలని జీతాలలో మినహా ఇస్తున్నందున తాము బాధలు పడుతున్నామని వారు తెలిపారు. దోషులను పట్టుకొని విచారించి శిక్షించవలసిన అధికారులు, అమాయకులయిన తమ జీతాలనుండి పోయిన చెట్ల విలువను మినహాయించుట సబబుకాదని, అందుకై శలువులపై యిండ్లలోనే వుండిపోవలసి వస్తోందని వారు వాపోయారు. వలయ నిర్వహించిని యియమించి సరియగు రక్షణ కల్పించాలని. ఇందువలన అక్రమ రవాణాను అరికట్టగలమని వారు అర్థిస్తున్నారు. (క)

## విశాఖ ఆకాశవాణి సలహాసంఘ సభ్యులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 22: విశాఖపట్నం ఆకాశవాణి కేంద్రానికి, కార్యక్రమాల సలహాసంఘ సభ్యులుగా ఈ క్రిందివారిని నియమించినట్లు ఆకాశవాణి వారు ప్రకటించారు

డా॥ బి సన్యాసిరాజు, శ్రీ మండా సూర్యనారాయణ, శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం, శ్రీమతి పి.హెచ్. విజయలక్ష్మి, శ్రీ డి. అప్పారావు, శ్రీ ద్వారం భావనారాయణరావు, శ్రీ కె. వెంకటరెడ్డి, ఈ సంఘానికి అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్ శ్రీమతి దుర్గా భాస్కర కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

## యలమంచిలి బ్యాంకర్స్ క్లబ్ విరాళం

యలమంచిలి, సెప్టెంబర్ 22: స్థానిక బ్యాంక్ క్లబ్ పాలకవర్గ సమావేశం క్లబ్ అధ్యక్షులు శ్రీ కె. వీరభద్రరావు అధ్యక్షన జరిగింది.

క్లబ్ అధ్వర్యంలో వసూలైన రు. 588 విరాళాలను కలెక్టర్‌కి పంపించినట్లు క్లబ్ సెక్రటరీ శ్రీ టి. వేణుగోపాల్ తెలిపాడు.

సభలో యలమంచిలో బస్ స్టేషన్ నిర్మాణాన్ని కోరుతూ కలెక్టర్‌కి తీర్మానాన్ని పంపినట్లు కూడా తెలియజేశారు.

తమ క్లబ్ పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థిని-విద్యార్థుల్లో ఒక్కొకికి మాత్రం ప్రతి ఏటా రు 116లు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన తెలిపారు. (క)

## భోగాపురంలో కర్షక చైతన్య శిబిరం

యలమంచిలి, సెప్టెంబరు 22: యలమంచిలి సమితిలోని భోగాపురంలో కర్షక చైతన్య శిబిరాలు ఏర్పాటుచేశారు.

ఇందులో 40 మంది స్త్రీలకి శిక్షణ ఇచ్చారు.

కేంద్ర కార్మిక విద్యకేంద్రంవిద్యాధికారి శ్రీ ఎం.జి.శంకరరావు, శ్రీయుతులు ఎన్. వి. రామారావు, ఆర్. వెంకటరావు, జి. విక్టర్ ప్రభృతులు ప్రసంగించారు.

ఈ శిబిరానికి గ్రామ సర్పంచ్ శ్రీ లంక కొండలు ప్రారంభోత్సవంగావించారు.

అనంతరం శిక్షణ ఇవ్వబడిన 40మంది స్త్రీలకి గ్రామ సర్పంచ్ ఒక్కొక్కరికి 30 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

## కోనసీమలో సబ్సిడీపై బోర్డర్ రుణాలు

కొత్తపేట, సెప్టెంబరు 22: కోనసీమలో ఇటీవల వరదవలన పాడయిన ఖరీఫ్ పరిహంట పొలాలకు ఎరువులు క్రిమి సంహారక మందులు కొనుగోలు నిమిత్తం ఎకరానికి వంద రూపాయలు సబ్సిడీ మీద బోర్డర్ ఋణాలు ఆ యా ప్రాంతాలలోని సహకారసంఘాల ద్వారా ఇస్తున్నట్లు అమలాపురం వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ చెరువు బదరీ నారాయణ తెలియజేశారు.

సన్నకాడు చిన్నకాడు రైతులు 50 శాతంగాని అంతకన్న తక్కువ పంట నష్టం జరిగినవారే ఈ సబ్సిడీ ఋణాలకు అర్హులని శ్రీ బదరి నారాయణ తెలిపాడు. అదికూడా ఈ నెల 26లో అవుతు అని కూడా శ్రీ నారాయణ తెలిపాడు. ఒకవేళ ఖరీఫ్‌లో ఋణం పొందనివారికి రబీలో సబ్సిడీ ఋణంపొందే అవకాశం వుండవచ్చునని కూడ శ్రీ నారాయణ చెప్పాడు (క)

## వరద గ్రామీణులకు వైశ్య ప్రముఖుల సేవ

పాలకొల్లు, సెప్టెంబరు 22: తెనాలి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెనాలి కమిషన్ మర్చంట్సు అసోసియేషన్ తెనాలి లైన్స్‌క్లబ్ శ్రీ మద్ది శంకరరావువారి మిత్రులు ఆర్థిక సహాయంతో పశ్చిమ గోదావరి జిల్లాలో వరదలకు గురైన గ్రామాలలో రు. 20 వేల విలువగల చీరలు, వంటలు, కండువాలు, స్టీలు గ్లాసులు, వంటపాత్రలు, పప్పెములు, బియ్యం, కందిపప్పు, కూరగాయలు మొదలగునవి పంపిణీచారు.

ఈ కార్య క్రమంలో వరద సహాయక కమిటీతరపునకన్వీనర్‌లు శ్రీ జక్కా ఉదయ శంకర్, క్లాత్ మర్చంట్సు సంఘ అధ్యక్షుడు శ్రీ యర్లగడ్డపాటి వెంకట సుబ్బారావు, కార్యదర్శి శ్రీ నేరెళ్ళ వెంకటకోటయ్య, మాజీ కార్యదర్శులు శ్రీ సోమిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ యిన్నమూరి సుబ్బారావు, శ్రీ దేసు మాణిక్యాలరావు, శ్రీ దేసు జనార్దనరావు శ్రీ కె. వీరభద్రరావు, శ్రీ మేదా బదరీ, శ్రీ మద్ది శంభారావు తదితరులు పాల్గొనగా పాలకొల్లు క్లాత్‌మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మాచేపల్లి వెంకట్రావు, శ్రీ బొండాడ వెంకట మోహణరావుగుప్త సహకారంతో ఈ కార్యక్రమం జయప్రదం చేశారు. (క)

## యలమంచిలి బ్యాంకర్స్ క్లబ్ విరాళం

యలమంచిలి, సెప్టెంబర్ 22: స్థానిక బ్యాంక్ క్లబ్ పాలకవర్గ సమావేశం క్లబ్ అధ్యక్షులు శ్రీ కె. వీరభద్రరావు అధ్యక్షన జరిగింది.

క్లబ్ అధ్వర్యంలో వసూలైన రు. 588 విరాళాలను కలెక్టర్‌కి పంపించినట్లు క్లబ్ సెక్రటరీ శ్రీ టి. వేణుగోపాల్ తెలిపాడు.

సభలో యలమంచిలో బస్ స్టేషన్ నిర్మాణాన్ని కోరుతూ కలెక్టర్‌కి తీర్మానాన్ని పంపినట్లు కూడా తెలియజేశారు.

తమ క్లబ్ పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థిని-విద్యార్థుల్లో ఒక్కొకికి మాత్రం ప్రతి ఏటా రు 116లు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన తెలిపారు. (క)

## భోగాపురంలో కర్షక చైతన్య శిబిరం

యలమంచిలి, సెప్టెంబరు 22: యలమంచిలి సమితిలోని భోగాపురంలో కర్షక చైతన్య శిబిరాలు ఏర్పాటుచేశారు.

ఇందులో 40 మంది స్త్రీలకి శిక్షణ ఇచ్చారు.

కేంద్ర కార్మిక విద్యకేంద్రంవిద్యాధికారి శ్రీ ఎం.జి.శంకరరావు, శ్రీయుతులు ఎన్. వి. రామారావు, ఆర్. వెంకటరావు, జి. విక్టర్ ప్రభృతులు ప్రసంగించారు.

ఈ శిబిరానికి గ్రామ సర్పంచ్ శ్రీ లంక కొండలు ప్రారంభోత్సవంగావించారు.

అనంతరం శిక్షణ ఇవ్వబడిన 40మంది స్త్రీలకి గ్రామ సర్పంచ్ ఒక్కొక్కరికి 30 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

# ఉపాధ్యాయులు బాధ్యతలు గుర్తించి మెలగాలి

అమలాపురం, సెప్టెంబరు 22: కాపన సత్యులు, పబ్లిక్ అకౌంట్సు చైర్మన్ అయిన శ్రీ కుడిపూడి ప్రభాకరరావు ఐక్య ఉపాధ్యాయ పెడరేషను స్థానిక సమితి శాఖ, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సమితి శ్రాంతి సంయుక్తంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ, ఉపాధ్యాయులే విద్యార్థినీవిద్యార్థులకు క్రమశిక్షణ అలవరచి ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని, దానికి వారి హక్కుల పోరాటము గాక బాధ్యతలను కూడ గుర్తించి దాని పాటులను తయారుచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో పదవీ విరమణ చేసిన సమితి అధ్యక్షులు శ్రీ శిరంగు కుక్కుపేశ్వరరావు, సమితి ఉపాధ్యక్షులు శ్రీ దారపి సంజీవరావు, మండల విశాఖాధికారి శ్రీ కర్రి బాలకృష్ణారెడ్డి, పాఠశాల పర్యవేక్షణాధికారి శ్రీ బి.వి. శ్రీనివాసరావులను సన్మానించారు. సభకు మాజీ మంత్రి శ్రీ పి.వి. రాఘవులు అధ్యక్షత వహించారు. వీరిని దుశ్శాలువలతో సత్కరించారు.

సభలో సర్వశ్రీ వి.డి.ఓ. యం. నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ కె.సి. సత్యనారాయణ, పాకుడ్రి సర్పంచి పి. బాలకృష్ణ, మాజీమున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కె. నాగేశ్వరావు, విద్యా విస్తరణాధికారిణి శకుంతలాదేవి, తూ॥ గో॥ జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ కార్యదర్శి, అమలాపురం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. సాంబశివరావు, చిక్కం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీ ఎం. వి. వి. సుబ్బారాయుడు, పేనుమాల వీరన్న, శ్రీ మీరాసాహెబు ప్రభృతులు ప్రసంగించారు.

సన్మానితులు తమ కృతజ్ఞతలు తెలిపారు. (క)

# విశాఖజిల్లా గిరిజన ప్రాంతాల సర్వే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 22: విశాఖ జిల్లా గిరిజన ప్రాంతాలలో వున్న అపారమైన భూములపై సమగ్రమైన సర్వే నేటి వరకు జరుపలేదు. కొద్దిప్రాంతాలలోగడ జరిపినా, వారు సేకరించిన సమాచారం నేడు కాలదోషంగా పట్టేసింది. కనుక జిల్లాలో గిరిజన ప్రాంతాలు యావత్తు తిరిగి సర్వే చేయడానికి నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కె. వి. రావు తెలియచేశారు. ఇందుకు గాను గిరిజన ప్రాంతాలలో 6 ప్రత్యేక సర్వే యూనిట్లని ఏర్పాటు చేస్తారు వీరుతలు సర్వే కార్యక్రమాన్ని 6 సంవత్సరాల లోగా పూర్తి చేయాలి, అని కూడా కలక్టర్ శ్రీరావు తెలియ జేశారు

విశాఖ జిల్లాలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న అటవీవృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపు ఇచ్చి పథకాలు సత్వరంగా అమలు చేయడానికి, నిధుల్ని మంజూరవలితాలు సాధించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలక్టర్ శ్రీరావు తెలియ చేశారు

ప్రస్తుతం అప్పర్ సీలేరులో వున్నది కాక, అదనంగా అంబులో ఒక పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని తెరుచుటకు నిర్ణయించడమైంది. ఈ శిక్షణ కేంద్రంలో వందమంది గిరిజన బాలురకి శిక్షణ ఇయబడుతుంది. అని శ్రీ రావు తెలియ చేశారు.

రాష్ట్రంలో "కమీషనర్ ఫర్ ట్రైబల్ వెల్‌ఫేర్" అధ్యక్షతన ఏర్పాటు చేసిన "గిరిజన సంక్షేమపరిషత్"జిల్లాలో జరుగుతున్న పథకాల అమలుకి సహకారం అందచేస్తాడు, అని శ్రీ రావు అన్నారు.

## కాంగ్రెస్‌వారు ఆత్మ విమర్శ చేసుకోవాలి

కనిగిరి, సెప్టెంబర్ 22: రాష్ట్రంలో కాంగ్రెస్ వాదులు ముందర ఆత్మ విమర్శ చేసుకొని, తదను గుణంగా ప్రవర్తించాలని రాష్ట్ర భూదీపోర్డు మాజీ చైర్మన్ శ్రీ వి. రామసుబ్బారెడ్డి తెలియ చేశారు. ఇంత వరకు రాష్ట్రి కాంగ్రెస్ పార్టీలో ఏ విధమైన వర్గాలవాదం రాలేదని ఆయన అన్నారు. క్రిందిస్థాయి నుండి పార్టీ అభివృద్ధిలో శ్రీ వెంగళరావు నాయకత్వం పూర్తిగా విఫలమైందని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. "ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ పని తీరుపై అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ రెడ్డి సమాధానమిస్తూ అస్పష్టమైన నిర్ణయాలు అమలుకాని ప్రమాణాలతో కూడిన దుందూడుకు పాలనగా ఉందని ఆయన విమర్శించారు.

ముఖమంత్రి తుట్టా తిరగటం తప్ప తెలుగుదేశం కాపనన్యులు వారివారి నియోజక వర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించటం విస్మరించారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటి ప్రస్తుతం శవ రూపంలో ఉందని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి మొదలగు ప్రాంతాలలో ఏర్పడిన కరువు పరిస్థితి నుండి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని శ్రీ రెడ్డి కోరారు. (ని)

# బి.జె.పి. పాలనలో విశాఖ ప్రగతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 22: విశాఖపట్నం మ్యునిసిపల్ కార్పొరేషన్ ఐదు సంవత్సరాలు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించబడి, సెప్టెంబర్ 9న ప్రత్యేక అధికారి పరిపాలనలోకి వచ్చింది. ఎన్నికలో నెగ్గిన భారతీయ జనతాపార్టీ నాయకుడుగా శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి నాలుగు సంవత్సరాలు బి.జె.పి మేయర్‌గా కొనసాగి, ఐదవ సంవత్సరంలో బి.జె.పి.లో వచ్చిన చీలికవలన, తన వర్గం కార్పొరేషన్‌లో వున్న కాంగ్రెసు వర్గంతో కలిసి. అయిదవ సంవత్సరంకూడా మేయర్‌గా కొనసాగాడు 1981లో ప్రత్యక్షముగా మ్యునిసిపల్ కార్పొరేషన్‌లో అధికారం చేపట్టిన రోజున కార్పొరేషన్‌లో బి.జె.పి బలం 24 అధికారం చేపట్టిన కొంత కాలానికి ఈ బలం 28కి పెరిగింది 1986లో కార్పొరేషన్ బి.జె.పి లో చీలిక వచ్చాక బి. జె. పి. బలం 14కి పడిపోయింది.

కార్పొరేషన్‌లో బి.జె.పి అధికారం లోకివచ్చి 5సంవత్సరాలలో సాధించిన ప్రగతిని సమీక్షించడానికి బి.జె.పి.రాష్ట్రి విభాగం ఉపాధ్యక్షుడు, బి.జె.పి పట్టణ శాఖ అధ్యక్షుడు, కార్పొరేషన్ స్థాయి సంఘం మాజీ అధ్యక్షుడు అయిన శ్రీ వెంపరాల రామకృష్ణారావు పత్రికా విలేకర్ల సమావేశం ఏర్పాటుచేశారు. కార్పొరేషన్ మాజీ డిప్యూటిమేయర్ శ్రీ పల్లా సూర్యనారాయణకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో 1981లో బి. జె. పి. అధికారం లోకి వచ్చిన నాడు కార్పొరేషన్ రాబడి రూ. 5 కోట్లు. ఈ సంవత్సరం కార్పొరేషన్ రాబడి రూ. 20 కోట్లు, ఏ విధమయిన పన్నులు పెంచకుండా రాబడి పెంచడం బి.జె.పి. ఘనత అనవచ్చు "అని శ్రీ రామకృష్ణారావు అన్నాడు. "పన్నుల ఎగవేత అరికట్టడం ద్వారా, దూరదా ఖర్చులు అరికట్టడం ద్వారానూ బాగా రాబడి పెరిగింది. ఇది వరకు ఆస్తిపన్ను పరిధిలోకి రాని 25 వేల కొత్త ఇళ్ళపై పన్నులు విధించడం ద్వారా సుమారు రూ. 4 కోట్ల వరకు రాబడి పెరిగింది" అని శ్రీ రామకృష్ణారావు తెలియ చేశారు. "పేరుకు పోయిన అనేక బకాయిలు కూడా వసూలు చేయడం వలన మరికొంత రాబడి పెరిగింది. అని కూడా ఆయన తెలియ చేశారు.

కార్పొరేషన్ ఉద్యోగులలో అవినీతి గురించి ప్రస్తావించి "అవినీతి కొంత వరకు మాత్రమే అరికట్టగలిగాం" అని అన్నారు. కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలోకి రాగానే దండిగా పన్నులు అన్నీ పెంచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని. ఈ చర్య అనేక అవినీతి కార్యక్రమాలకి దారితీసే ప్రమాదం వుందని శ్రీ రామకృష్ణారావు అన్నారు.

శ్రీ పలపతిరావు ప్రసంగిస్తూ, కార్పొరేషన్‌కి వెంటనే ఎన్నికలు జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. సరపిపల్లంలో జరిగిన సంఘటనలని ప్రస్తావించి. మంత్రి శ్రీ అయ్యన్నపాత్రుడు పోలీస్‌స్టేషన్‌లో దూరి తన అనుయాయుల్ని విడిపించినట్లు. పోలీస్‌వారు అనుమతినక్రం లేకుండా మంత్రి శ్రీ అయ్యన్నపాత్రుడు ఇంట్లో బొరపడినట్లు వచ్చిన వీర్యాదులపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేయాలని, శ్రీ పలపతిరావు కోరాడు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి

విశాఖపట్నంలో స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి నూతన కార్యాలయానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ॥ కె. రామకృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు. పోర్టుట్రస్టు చైర్మన్ శ్రీ ఆర్. కె. ఆర్. గోవెల బ్యాంకు కంప్యూటర్ డివిజన్‌కి ప్రారంభోత్సవం చేశారు. రాక్ లేదర్‌బోర్డు డిప్యూటి చైర్మన్ శ్రీ కె. వెంకటరావు బ్యాంకులోని "సేవ్ డిపాజిట్ లాకర్సు"కి ప్రారంభోత్సవంగా చేశారు. శ్రీ సి.ఎస్. కె. సీతారామాంజనేయులు (బ్యాంకు జోనల్ మేనేజర్) స్వాగతం పలికారు. బ్యాంకు జనరల్ మేనేజర్ శ్రీ వి. వి. కొత్త సభకి అధ్యక్షత వహించారు.

# కాళింగుల ఉద్యమం ఆగదు

పెక్కులి, సెప్టెంబర్ 22: కాళింగులను 1980 మాదిగానే బి. సి. గ్రూపు'ఎ'లో చేర్చేవరకు గత రెండు మాసాలుగా జరుగుతున్న శాంతియుత ఉద్యమం కొనసాగించాలని ఇటీవల పెక్కులిలో జరిగిన కాళింగ హక్కుల కార్యాచరణ సంఘం సమితిస్థాయిలో సమావేశం నిర్ణయించింది ఈ సమావేశానికి డా॥ యస్. వి. నాయుడు అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథిగా కార్యాచరణ సంఘం జిల్లా కన్వీనర్ గాసర్వంచి, శ్రీ మాచ్చు రామారావు పాల్గొన్నారు.

ఇటీవల హైకోర్టు యిచ్చిన తీర్పు కాళింగులకు వర్తించదు కనుక ఉద్యమాన్ని గ్రామస్థాయినుండి తీవ్రంచేయుటకు శ్రీకాకుళం జిల్లాలోని కాళింగులు సమాయత్తం కావల్సిందిగా, సమావేశం విజ్ఞప్తి చేసింది.

పెక్కులి పరిధిలోగల గ్రామాలలో ఉద

# గవర్నర్‌కు బి.సి. నాయకుల పిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 22 :

ఈ నెల 18వ తేదీన సచివాలయం ముందు ఒక ప్రయివేటు గృహంలో వున్న వెనుకబడిన తరగతుల నాయకులపై పోలీసులు అక్రమంగా దాడిచేసి, చట్ట వ్యతిరేకంగా అరెస్టులు జరిపించిన ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై శోక్యం చేసుకొని, నేరానికి ఒడిగట్టిన పోలీస్ అధికారులపై చర్య గైకొన వలసిందని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల నాయకులు, షెడ్యూల్డ్ కులాలు, తెగల సమన్వయ సంఘం నాయకులు గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషికి విజ్ఞప్తి చేశారు.

షెడ్యూల్డ్ కులాలు, తెగల సమన్వయ సంఘం నాయకులు శనివారం గవర్నర్‌ను కల్సుకొని విజ్ఞాపన చేయగా, ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం తరపున అధ్యక్షుడు శ్రీ టి. బాలాగౌడ్ (ఎం.పి.) విన్న గవర్నరుకు ఈమేరకు ఒక లేఖ వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం నాయకులు సర్వశ్రీ టి. బాలా గౌడ్, గొట్ల లత్పన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, కె. వి. కేశవులు, షెడ్యూల్డ్ కులాల నాయకులు సర్వశ్రీ జి. వెంకటస్వామి, జె. బి. ముత్యాల రావు, జి. వరహారి సోమవారం ఉదయం ఇక్కడ సంయుక్తంగా పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ దళిత, బహిష్కృతవర్గాల మధ్య ఐక్యత సాధనకు కృత నిశ్చయంతో పని చేయగలమని అన్నారు.

రిజర్వేషన్ల అమలు కోసం ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం కార్య వర్గం ఈ నెల 25న విశాఖ పట్నంలో సమావేశమై భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించగలదని శ్రీ బాలా గౌడ్ తెల్పారు.

తమ ఆక్రమ అరెస్టుగురించి శ్రీబాలా గౌడ్ లోక్‌సభ సభాపతికి ఒక లేఖ వ్రాశారు. పార్లమెంటు సభ్యుడుగా తమ హక్కులకు భంగం జరిగి నందున తగు చర్య గైకొనవలసిందిగా ఆయన సభాపతిని కోరారు.

18వ తేదీ సంఘటనల్లో రాష్ట్రప్రభుత్వం సక్రమంగా ప్రవర్తించలేదనీ అందువల్ల ఏర్పడబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ హెచ్చరించారు.

ప్రయివేట్ గృహాల్లోకి పోలీసు రేవటి నుండి యదాచ్ఛగా కొట్టినప్పటికీ వారికి రక్షణలేని పరిస్థితి ఏర్పడిందని కె. వి. కేశవులు అన్నారు.

ముఖ్యమంత్రి వుండగా, మీరు గవర్నర్‌కు ఎందుకు ఫిర్యాదు చేస్తున్నారని, ఇది పరిపాలనలో గవర్నర్ జోక్యం కిందకు రాదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, శ్రీ గౌతులచ్చన్న సమాధానమిస్తూ "మా అరోపణ ముఖ్యమంత్రిపైనే, ఈ సంఘటనకు ఆయన బాధ్యుడైనందున, ఆయనకు విన్నవించుకోవలసిన అవసరం మాకు లేదు" అన్నారు. ముఖ్యమంత్రి ప్రోద్బలంతోనే 18 వ తేదీ సంఘటన జరిగిందని, లేకపోతే ఆయన ఆ సంఘటన వల్ల విచారం ప్రకటించి వుండేవాడని, అది పంప్రదాయ మని శ్రీ లచ్చన్న వివరించారు.

# ఉద్యోగుల వెట్టిచాకిరి

వరంగల్లు, సెప్టెంబర్ 22

కేంద్రప్రభుత్వం షాడ్యూటీ ఉద్యోగులచే వెట్టిచాకిరీ చేయిస్తోందని వరంగల్లు జిల్లా చెరికం, పోస్టల్, ఆర్. ఎం. ఎస్, ఆర్.టి.సి, షాడ్యూటీ ఉద్యోగుల సంఘం ఆరోపించింది. తమకు కనీస వని గంటల నిబంధనలు, ఉద్యోగ భద్రత లేవని వారు విమర్శించారు.

వరంగల్లులో జరిగిన సంఘం ప్రథమ సమావేశానికి శ్రీసాయి నారాయణ అధ్యక్షత వహించారు. దేశనాయకులు అరిసీద్యమ మహా సభల్లో వెట్టిచాకిరీ నిర్మూలించాలని ఉపన్యాసా లిస్తారని, కాని దేశంలో మాత్రం కష్టాపికి తగిన ప్రతిఫలం ఇవ్వరని ఒక ఉద్యోగి విమర్శించారు. గుర్తింపుపొందిన కార్మిక సంఘం నుండి తమకు ఎలాంటి సహకారం లభించనందువల్ల, షాడ్యూటీ ఉద్యోగులంతా ప్రత్యేక సంఘంగా ఏర్పడినట్లు మరో ఉద్యోగి వివరించారు.

అయిదు శాతం ఆర్థిక పొదుపు నియంత్రణ పేరిట షాడ్యూటీ ఉద్యోగులతో పూర్తి పని గంటల దాకీరీ చేయిస్తూ, వేతనాలు మాత్రం పూర్తిగా ఇవ్వడంలేదని, పైగా తమకు ఉద్యోగ భద్రత లేదని, వేతనాలకోసం ఆఫీసుల చుట్టూ నిరంతరం తిరగవలసి వస్తోందని సభ్యులు తెలిపారు. షాడ్యూటీ ఉద్యోగులను సెర్మనెంటు జేసే విధంగా కేంద్రంతో పోరాటం సాగించాలని సమావేశం తీర్మానించింది. ఈ పోరాటంలో ఎన్ని కష్టాలు వచ్చినా సహనంతో ఎదుర్కొంటామని ఉపకార్యదర్శి కె. రాంమోహన్ అన్నారు. అక్టోబరు 5, 6 తేదీలలో జరిగే జిల్లా హైదరాబాదు ఊరేగింపు, ఇతర కార్యక్రమాలలో పాల్గొనేందుకు రాష్ట్రం, నలుమూలల నుండి షాడ్యూటీ ఉద్యోగులు వస్తారని తెలిపారు. సంఘానికి కార్యదర్శులుగా శ్రీ శర్మ, కుమారి జి, శారద ఎన్నికయ్యారు. (కం)

# జాతీయ స్థాయి అంటూ, కొత్త కమీషన్ ఏమిటి?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 22 :

రిజర్వేషన్ల గూర్చి ఆంతీయ స్థాయిలో ఏకాభిప్రాయానికి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు చెబుతూ, మరో ప్రక్క రాష్ట్రంలో రిజర్వేషన్ల వ్యవహారం పరిశీలనకు మరోకొత్త సంఘాన్ని నియమిస్తున్నట్లు ప్రకటించారనీ, ఈ రెండు రకాల ప్రకటనలవల్ల సమస్య పరిష్కారం కాదని కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. రోశయ్య పేర్కొన్నాడు.

గుజరాత్‌లో రిజర్వేషన్ల ఉద్యమం జరిగిన తర్వాత ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తూ ఇది సునిశిత సమస్య అనీ, దీనిపై రాష్ట్రాలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొంటే చిక్కులు రాగలవనీ, తమకు అందరం కలిసి జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయానికి కృషిచేద్దామని తెలియజేస్తే, ఈ సూచన బాగుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానికి లేఖ వ్రాసినట్లు చెప్పి, ఎవరితో సంప్రదించ కుండా హఠాత్తుగా వెనుక బడిన తరగతులకు రిజర్వేషన్లు పెంచారని ఆయన అన్నాడు.

రిజర్వేషన్ల పెంపుదలకు రాష్ట్రంలో అనుకూల, వ్యతిరేక ఉద్యమాలు వచ్చిన తర్వాత ఇప్పుడు ముఖ్యమంత్రి వివిధ వర్గాల వారితో చర్చలు జరిపారనీ, ఫలితంగా మరో కొత్త కమీషన్‌ను నియమించి, జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయానికి రావాలంటున్నారనీ, ఈ రెండూ ఏకకాలంలో జరగడం సాధ్యమేనా అని శ్రీ రోశయ్య సోమవారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి ప్రకటించే కొత్త కమీషన్ మీదనైనా లేదా జాతీయ స్థాయి ఏకాభిప్రాయం కొవాలన్న అంశంపైనైనా, ఏదో ఒకదానిపై ముఖ్యమంత్రి చిత్తశుద్ధి లేకపోయి ఉండాలని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

చిక్కుల నుండి ఏదోరకంగా బయట పడడానికి మరో తప్పు చేయరాదని ఆయన ముఖ్య మంత్రికి హితవు చెప్పారు.

## న్యాయవిచారణ గౌరవాన్ని దిగజార్చిన ప్రభుత్వం

రాష్ట్రంలో పోలీస్ నిర్బంధంలో ఇటీవల మరణాలు పెరిగి పోవడంవల్ల శ్రీ రోశయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలలో పోలీస్ లాకప్‌లలో జరిగే మరణాల రికార్డులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించాలి కొట్టిందని ఆయన విమర్శించారు.

గత పదిరోజుల్లో రాష్ట్రంలో పోలీస్ నిర్బంధంలో ముగ్గురు వ్యక్తులు మరణించారని ఆయన అంటూ, ఇంత పెద్ద ఎత్తున మరణాలు జరగడానికి గల కారణాలను ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన సమయం ఆసన్నమైనదన్నారు.

ఈ మరణాల వల్ల గూడా ఇతర రాజకీయ పార్టీలు స్పందించాలని ఆయన కోరారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సంఘటనలకు న్యాయ విచారణ సంఘాలను నియమించి న్యాయ విచారణలోగల గౌరవాన్ని తగ్గించి వేసిందని ఆయన విమర్శించారు. గతంలో ఏదైనా సంఘటన జరిగితే మేజిస్ట్రేట్ విచారణ జరిగేదనీ, ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రతిదానికి న్యాయ విచారణ ఆదేశించడంతో న్యాయ మూర్తులే దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నాడు.

గతమూడున్నర సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ సంఘాలు ఎన్ని? అని ఇచ్చినదనివేదికలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? అని శ్రీ రోశయ్య ప్రశ్నించాడు.

# వరంగల్, నల్గొండజిల్లాల్లో ధర్నా, రాస్తారోకో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 22.

వరంగల్, నల్గొండజిల్లాలలోని మండల కేంద్రాలలో ఈనెల 25వ తేదీన ధర్నా జరపాలని నిర్ణయించినట్లు సమగ్ర పోరాట కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. పుచుపోత్తమరెడ్డి ప్రకటించాడు.

అక్టోబర్ 6వ తేదీన ఈ రెండు జిల్లాలలో 'రాస్తారోకో' కార్యక్రమం జరుపుతామని గూడా శ్రీ రెడ్డి సోమవారం పత్రికలవారితో మాట్లాడుతూ తెలిపాడు.

శ్రీ పుచుపోత్తమరెడ్డి నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం ఈరోజు ముఖ్యమంత్రి శ్రీ రామారావును కలుసుకొని, గోదావరినదిపై ఇచ్చంపల్లి ప్రాజెక్టును నిర్మించి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సాగునీటి సౌకర్యంకల్పించాలనీ, లిఫ్టు ఇరిగేషన్‌పద్ధతి ద్వారా నల్గొండ, కరీంనగర్ జిల్లాలలో అదనంగా 9 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించాలని కోరింది.

ఈ ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో కాకతీయ కాలువను మూసి ప్రాజెక్టు వరకు విస్తరింపచేయాలనీ, పోచంపాడు రిజర్వాయర్ నుండి జనగామ వరకు పైప్ కాలువను త్రవ్వి అవసరమైన చోట్ల బాలెన్సింగ్ రిజర్వాయర్లను నిర్మించాలని కోరింది.

ఈ విషయంలో తనకుభేదాభిప్రాయం లేదనీ, ప్రభుత్వ ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి ఈ ప్రతినిధి వర్గానికిహామీ ఇచ్చినట్లు శ్రీ పుచుపోత్తమరెడ్డిచెప్పారు.

నీటి అమోదానికి మీ పార్టీతరపున కృషిచేయవలసిందిగాగూడా ముఖ్యమంత్రి కోరారని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలోకార్య తరణ సంఘం కార్యదర్శులు శ్రీయుతులు పి. రామబ్రహ్మం, పి. లక్ష్యయ్య, కాసన సభ్యులు శ్రీయుతులు ఆర్.సురేందర్‌రెడ్డి, జె. జనార్దనరెడ్డి, మాజీశాసన సభ్యుడు శ్రీ కాసాని నారాయణ ఉన్నారు.

# నిపుణుల కమిటి నివేదిక అందిన తర్వాతే జంటనగరాలకు నీటి సప్లయ్ : కె. యి. కె.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 22 :

నిపుణుల కమిటి నివేదిక అందిన తర్వాతే గోదావరి జలాలయినా, కృష్ణా జలాలయినా జంటనగరాలకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె. యి. కృష్ణమూర్తి వెల్లడించాడు.

జంటనగరాలకు కృష్ణా జలాలు గ్రాగు నీటిపై సరఫరా చేయాలని ఇటీవల కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలకు శ్రీ కృష్ణమూర్తి వివరణ ఇస్తూపై విధంగా స్పందన చెశారు. 2011వ సంవత్సరం వరకు జనాభా ప్రాతిపదికపై గ్రాగు నీటి జలాల కేటాయింపు విషయమై పరిశీలించటానికి ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించిందని ఆయన చెప్పాడు.

నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుంచి శ్రీశైలం ఎడమ కాలువకు వదిలే నీరు నల్గొండ జిల్లాలోని 3లక్షల ఎకరాల భూమిని పారుచేయటమే కాక, మంచి నీటి పరవరాకు కూడ కల్పిస్తుందని మంత్రి అన్నాడు.

## రిజర్వేషన్లపై వచ్చే19న రాష్ట్రస్థాయి సదస్సు

రిజర్వేషన్‌ల విషయమైపర్యించటానికి అక్టోబర్ 19న రాష్ట్ర స్థాయి సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు నవ సంపూర్ణతసమితి తల్లి దండ్రుల సామూహిక పదోన్నతి సంఘం అధ్యక్షుడు శ్రీ సి.సి. పారిధి ప్రకటించాడు.

సమస్త్రితమయిన రిజర్వేషన్‌ల పద్ధతిని జాతీయ స్థాయిలో పరిశీలించవలసిందిగా సదస్సు ప్రధాన మంత్రిని కోరుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపాడు.

సదస్సులో పాల్గొనగోరు వారంతా '6-1-103/20, విఠిగుండ, అశోకనగర్, వాకర్ టౌన్, సికింద్రాబాద్ అనే అడ్రసుకు వ్రాయాలని ఆయన కోరారు.

## డిప్లొమా విద్యార్థులకు మోడరేషన్ మార్కులు: నరేంద్ర డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 22 :

రాష్ట్ర సాంకేతిక విద్యాబోర్డు నిర్వహించే డిప్లొమా పరీక్షలను పోర నిల్ ఎన్‌తో రాసిన విద్యార్థులకు మోడరేషన్ మార్కులను వేయవలసిందిగా బి.జె.పి. శాసన సభ్యుడు శ్రీ ఎ. నరేంద్ర ప్రభుత్వాన్ని కోరాడు.

ఈ మేరకు శ్రీ నరేంద్ర ఒక విజ్ఞాపన పత్రాన్ని సాంకేతిక విద్యాశాఖ మంత్రికి సమర్పిస్తూ విద్యార్థులకు అదనంగా పది మార్కులను వేయమని కోరాడు

## ఏరాళాలు

హైదరాబాద్, సెప్టెంబరు 22:

ముఖ్యమంత్రి వరద బాధితుల సహాయ నిధికి విరాళంగా రు. 1500 లు చెక్కును కార్మిక మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రికి అందజేశారు.

ఇండస్ట్రీ టక్కెర మిల్లుల తరపున తెలంగాణా రాయలసీమ ఇండస్ట్రీ టక్కెర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ చిమన్‌లాల్ సింఘీ, రు. 1,01,000లకు చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు.

## గోదావరి ఫెర్టిలైజర్స్ ఎరువుల రవాణా నిర్వహణ

హైదరాబాదు, సెప్టెంబరు 22:

కాకినాడ రేవులో దిగుమతుల నిర్వహణకు కేంద్రప్రభుత్వం నియమించిన గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అతిపెద్ద ఎరువుల రవాణానౌక ఎం.వి. చెన్నైజయంలో అమెరికానుండి వచ్చిన 25,501 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి. ఎరువులను రవాణా చేస్తుంది. గత రెండు సంవత్సరాలలో కాకినాడ చేరిన ఎరువుల రవాణా నౌకలలో ఇది అతి పెద్దది. ఈ నౌకలో వచ్చిన ఎరువులను దించి వరద ప్రాంతాలకు వెంటనే రవాణా చేయడానికి కంపెనీ పెద్దఎత్తున ఏర్పాట్లుచేసిందని కంపెనీ అధికారి తెలిపాడు.

వరదలకు గురైన రైతులకు తమ కంపెనీ అయిదువేల సంచుల యూరియా ఉచితంగా సరఫరాచేసిందని తెలిపాడు.

## కుర్తివాడలో ఆత్మహత్య

జోగిపేట, సెప్టెంబర్ 22:

మెదక్ జిల్లా పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్తివాడ గ్రామంలో మంగళవారంనాడు ఇంట్లో ఎవరు లేని సమయంలో నిప్పుపెట్టుకొని (35) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని పాపన్నపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వీరప్ప తెలిపాడు.

ఇంట్లో నుండి వాసన వస్తున్నదని గ్రామస్థులు సర్పంచ్‌కు ఫిర్యాదుచేయగా సర్పంచ్, పోలీసులతలుపులు తీసిచూడగా ప్రేలాడుతున్న శవంకనిపించింది. వెంటనే జోగిపేట ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం చేయించగా శవపరీక్ష చేసిన డాక్టర్ రాధ నాయర్ హత్యకాదు ఆత్మహత్యేనని, దాగ క్రుళ్లిపోయిందని ప్రకటించాడు. (కం)

# అల్లుడిని హత్యచేసిన మామ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 22:

పాత బస్తీలోని కాలా పత్థర్‌లో అల్లుడిని హత్యచేసిన మామనూ, ఇతర దుండగులను పోలీసులు ఇవాళ అరెస్టు చేశారు.

తనని కాదని కూతురు సమీమపాతిమా యూసఫ్ అలీఖాన్ అనే వ్యక్తిని పెళ్ళాడటంతో కోపగించుకున్న ఆమె తండ్రి మీర్ యూసఫలీ తన కుటుంబ సభ్యులతోపాటు హత్య చేశాడని పోలీసులు తెలిపారు.

మీర్‌యూసఫలీతోపాటు అస్లర్ అలీ, అక్బర్, హసీనాబేగం, సాజిదా, మరో ఇద్దరు మహిళలను ఈ సందర్భంగా అరెస్టు చేశామని వారు పేర్కొన్నారు.

## ఏరాళాలు

హైదరాబాద్, సెప్టెంబరు 22:

ముఖ్యమంత్రి వరద బాధితుల సహాయ నిధికి విరాళంగా రు. 1500 లు చెక్కును కార్మిక మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రికి అందజేశారు.

ఇండస్ట్రీ టక్కెర మిల్లుల తరపున తెలంగాణా రాయలసీమ ఇండస్ట్రీ టక్కెర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ చిమన్‌లాల్ సింఘీ, రు. 1,01,000లకు చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు.

## నార్సింగ్ ఇండస్ట్రీస్ కార్మికుల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబర్ 22 :

రంగారెడ్డి జిల్లా లింగంపల్లి మండల పరిధిలోని దర్గాగ్రామంలోగల నార్సింగ్ ఇండస్ట్రీస్ మహిళా కార్మికులపై యజమాని దౌర్జన్య చర్యలకు నిరసనగా ఫ్యాక్టరీ కార్మికులు కరవధిక సమ్మెను ప్రారంభించారు. అక్రమంగా బదుగుడు కార్మికులను పనిలోనుండి తొలగించారని ఫ్యాక్టరీ కార్మిక సంఘం (సి. టి. యు. అనుబంధం) అధ్యక్షుడు ఆర్. నగేష్ ఒక ప్రకటనలో ఆరోపించాడు.

బొగ్గులో వంటకు ఉపయోగించే ముడి పదార్థం తయారు చేసే యీ ఫ్యాక్టరీని 20 సంవత్సరాల క్రితం ప్రారంభించిన యాజమాన్యం లక్షలు లాభం గడిస్తోంది. కాని కార్మికులకు కనీస సౌకర్యాలు, నిబంధనల మేరకు వేతనాలు సమకూర్చడం లేదని కార్మిక సంఘంతెలిపింది. సంఘం ఏర్పడినందుకు కక్ష సాధింపుచర్యగా అయిదుగురు కార్మికులను యాజమాన్యం తొలగించిందని సంఘం ఆరోపించింది.

## బాలల చిత్రలేఖనాపోటీల్లో పెయిజ్ అహ్మద్‌కు అవార్డు

హైదరాబాదు, సెప్టెంబర్ 22 :

నగరంలోని జాతీయ మండలికి చెందిన బాలల చిత్రకళల క్లబ్ నిర్వహించిన 21వ చిత్రలేఖన పోటీలో గోల్కొండ కేంద్రీయ విద్యాలయంలో రెండోతరగతి చదువుతున్న పెయిజ్ అహ్మద్‌కు అంతర్జాతీయ ప్రమాణాల అవార్డు లభించింది.

మూడోతరగతి విద్యార్థికి పరగమ్‌కు స్వర్ణ పతకం లభించగా, సిద్ధార్థ, విమలాచాహాన్‌లకు కాంస్య పతకాలు లభించాయి. కుమారి శోభకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది.

# బంగ్లా అధ్యక్ష పదవికి ముజిబుర్ హంతకుని పోటీ

ఢాకా, సెప్టెంబరు 22 :

బంగ్లాదేశ్ అవతరణకు మూలకారకుడైనషేక్ ముజిబుర్ రెహమాన్‌ను ఆయన ఇంటిలో పట్టుబడిన సైనిక తిరుగుబాటు ద్వారా హతమార్చిన వ్యక్తి ఇప్పుడు అక్కడ జరుగుతున్న సాధారణ ఎన్నికలలో అధ్యక్షుడు శ్రీ హెచ్.ఎం.ఎర్షాద్‌పై పోటీ చేస్తున్నాడు.

అక్టోబర్ 15వ తేదీన జరుగనున్న ఎన్నికలను బంగ్లాదేశ్‌లోని ప్రధాన ప్రతిపక్షమైన్న పరిశీలిస్తున్న తరుణంలో ముజిబ్ హంతకుడు రిటైర్డు లెఫ్టినెంట్ కర్నల్ సయ్యద్ ఫరూఖ్ రెహమాన్ విన్న తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశాడు

ప్రభుత్వ అనుకూల జాతీయ పార్టీకి అధ్యక్షుడుగా కూడా కొనసాగుతున్న సైనిక పాలన ఎత్తివేసి, ఆపద్ధర్మ శ్రీ ఎస్.ఎం ఎర్షాద్ పార్టీ తరపున తన అభ్యర్థిత్వాన్ని దాఖలు చేశాడు.

ఎర్షాద్ నామినేషన్ దాఖలు చేసే సమయంలో ప్రభుత్వ అనుకూల జాతీయ పార్టీ కార్యకర్తలు పేర్‌బంగ్లా నగర్ దగ్గర పెద్ద సంఖ్యలో గుమిగూడి ఆయనకు మద్దతు ప్రకటించారు.

దేశానికి లభించిన స్వాతంత్ర్యాన్ని మరింత అర్థవంతం చేసేందుకు తాను ఎన్నికలలో పోటీచేస్తున్నానని జనరల్ ఎర్షాద్ తన మద్దతుదారుల సమక్షంలో చెప్పాడు.

ఇదిలావుండగా, ఎన్నికలను బహిష్కరిస్తున్న ప్రధాన ప్రతిపక్షాలు ఎర్షాద్ రాజీనామాను కోరుతూ విడివిడిగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలని ఈ పార్టీలు డిమాండ్ చేశాయి.

## నార్సింగ్ ఇండస్ట్రీస్ కార్మికుల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబర్ 22 :

రంగారెడ్డి జిల్లా లింగంపల్లి మండల పరిధిలోని దర్గాగ్రామంలోగల నార్సింగ్ ఇండస్ట్రీస్ మహిళా కార్మికులపై యజమాని దౌర్జన్య చర్యలకు నిరసనగా ఫ్యాక్టరీ కార్మికులు కరవధిక సమ్మెను ప్రారంభించారు. అక్రమంగా బదుగుడు కార్మికులను పనిలోనుండి తొలగించారని ఫ్యాక్టరీ కార్మిక సంఘం (సి. టి. యు. అనుబంధం) అధ్యక్షుడు ఆర్. నగేష్ ఒక ప్రకటనలో ఆరోపించాడు.

బొగ్గులో వంటకు ఉపయోగించే ముడి పదార్థం తయారు చేసే యీ ఫ్యాక్టరీని 20 సంవత్సరాల క్రితం ప్రారంభించిన యాజమాన్యం లక్షలు లాభం గడిస్తోంది. కాని కార్మికులకు కనీస సౌకర్యాలు, నిబంధనల మేరకు వేతనాలు సమకూర్చడం లేదని కార్మిక సంఘంతెలిపింది. సంఘం ఏర్పడినందుకు కక్ష సాధింపుచర్యగా అయిదుగురు కార్మికులను యాజమాన్యం తొలగించిందని సంఘం ఆరోపించింది.

# గ్రాహోదయ రుణమొత్తం పెంచాలనివినతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 22 :

గ్రామోదయ పథకం క్రింద కొత్తగా పారిశ్రామికులకు మంజూరు చేస్తున్న రు 35 వేలను రు.55 వేలకు పెంచాలని రాష్ట్ర స్వయం ఉపాధి పారిశ్రామికుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. జయప్రకాశ్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. అభ్యర్థులు ఎంపికలో రాజకీయ నాయకులు సిఫార్సులు,లంచాలు ప్రముఖ ప్రాంతాలు వహించడంవల్ల అర్హులయిన వారికి అన్యాయం జరుగుతోందన్నాడు. ఒక గ్రామానికి ఒకే తరహా యూనిట్లు ఒకటి కంటే ఎక్కువ మంజూరు చేయడంవల్ల గిరాకి లేక అవి కుంటుపడుతున్నాయన్నాడు.

అభ్యర్థి వ్యక్తిత్వాన్ని, పలుకుబడిని గుర్తించి రుణాలు మంజూరు చేయాలని, ఏదైనా పరిశ్రమకు మంజూరు యిచ్చే ముందు ముడిసరుకులు మార్కెటింగ్ సౌకర్యం అందుబాటులో వున్నదీ, లేనిదీ పరిశ్రమలశాఖ పరిశీలించాలని శ్రీ జయప్రకాశ్ సూచించాడు. అభ్యర్థులను నెల తరబడి తిప్పించుకోకుండా రుణం యిచ్చేదీ, లేనిదీ వెంటనే తెలుపాలని కోరాడు. బ్యాంకు పడుతాలు, బకాయిలు చెల్లించనప్పుడు రుణగ్రహీతపై చర్య తీసుకోవడం సముచితం కాదన్నాడు

స్వయం ఉపాధి పారిశ్రామికవేత్తల సంఘం తన డిమాండ్లను ప్రకటించింది.

గ్రామోదయ కింద నెలకొల్పిన పరిశ్రమల ఉత్పత్తులను ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలుకొనాలి ఉత్పత్తుల మేరకు మూడేళ్ల వరకు పన్నులు వేయకూడదు. కరెంటు ఉచితంగా సరఫరా చేయాలి. కేంద్ర ప్రభుత్వం అందజేసే నిధులకు సమాన విస్తృతిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు సమకూర్చాలి. గ్రామోదయ పథకం కింద దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ రుణాలు మంజూరు జేయాలి.

# సియోల్‌కు హెగ్డే స్వంత బృందం

బెంగుళూరు, సెప్టెంబర్ 22 :

సియోల్‌లో జరిగే ఆసియా క్రీడల పోటీలలో కొందరు కర్నాటక లేజిస్లేటర్లు చేసేదేమిటి? వారు తమ పాత్రను నిర్వహిస్తారని ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే అనుకుంటున్నాడు. అందుకే ఆయన 20 మంది లెజిస్లేటర్లను దక్షిణ కొరియా రాజధానికి పంపాడు.

సియోల్‌కు పంపిన 24 మంది సభ్యుల ప్రతినిధి వర్గంలో 19 మంది ఎమ్మెల్యేలు, ఒక శాసన మండలి సభ్యుడు వున్నారు. వీరిలో 14 మంది అధికార పక్షమయిన జనతా పార్టీకి చెందినవారు, ముగ్గురు కాంగ్రెస్ (ఐ) పార్టీకి చెందిన వారు తక్కినవారిలో ఇద్దరు ఇండిపెండెంట్లు, ఒకరు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు.

వీరంతా ఆసియా క్రీడల పోటీలను చూచేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రు. 2 లక్షలకు పైగా ఖర్చు చేస్తోంది. ప్రతినిధి వర్గంలోని కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీ కె.జె. జార్జ్, శ్రీ బి.బి. ఉమరబ్బు, శ్రీ ప్రకాశ్ చంద్రశెట్టి.

లేజిస్లేటర్ల సియోల్ పర్యటనను 'విలాస యాత్ర'గా కర్నాటక ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం. ఖాన్ (ఎం.పి.) అభివర్ణించాడు. లెజిస్లేటరుకు క్రీడల పోటీలతో ఎలాంటి సంబంధం లేదని. వారిపై ఖర్చుచేసే డబ్బు రాష్ట్రానికి చెందిన క్రీడాకారులకు సంబంధించినదని ఆయన అన్నాడు.

"ఆసియా క్రీడల పోటీలకు ఎంపిక జేసిన అథెలెట్లకు స్పోర్ట్సుకౌన్సిల్ యివ్వవలసినంత డబ్బు యివ్వలేదు. పైగా లెజిస్లేటర్లను సియోల్‌కు పంపడం కర్నాటక ఒలింపిక్ అసోసియేషన్‌కు బాధ కలిగించింది. కర్నాటకకు చెందిన క్రీడాకారులకు ఖర్చులకుగాను ఒక్కొక్కరికి రు. 22 వేల చొప్పున సౌందర్‌రూబెన్, అశ్వనీనాచప్ప, రీత్‌అప్రహాంకు యివ్వవలసివుండగా ఒక్కొక్కరికి రు. 14వేల చొప్పున మాత్రం యివ్వడమే సమంజసమని స్పోర్ట్సుకౌన్సిల్ భావించింది.ఎక్కువ యివ్వడానికి నిధులులేవని చెబుతోంది. ప్రభుత్వం నిధులు సమకూర్చస్తోంది గనుక క్రీడలలో ఎలాంటి సంబంధం లేనివారిని సియోల్‌పంపడాన్ని ప్రభుత్వం ఎలాసమర్థిస్తుందని?" అని శ్రీఎస్.ఎం.ఖాన్ అడుగుతున్నాడు.

ప్రతినిధి వర్గంలో సాధ్యమయినంత ఎక్కువ మంది జనతా ఎమ్మెల్యేలను చేర్చడానికి శ్రీ హెగ్డేకు ఒక కారణం వుంది. జనతా పార్టీలోని 131 మంది ఎమ్మెల్యేలలో సుమారు 92 మంది కొన్ని సమస్యలను అమీతుమీ తేల్చుకునేందుకు ముఖ్యమంత్రితో సమావేశాన్ని కోరుతున్నారు. దాదాపు మంది మంత్రులను తీసివేయడం, మంత్రి వర్గంలో కుల, ప్రాంతీయ వర్గాలకు ప్రాతినిధ్యం లేకపోవడం వీరుతేల్చుకోదలచిన సమస్యలలో కొన్ని, అసమర్థులైన, అవినీతి పరులైన మంత్రులనుండి తొలగించాలని కూడా వీరు కోరుతున్నారు. ఏదోఒక సాకుచెప్పి శ్రీ హెగ్డే వ్యవధి త

# సూర్యాపేటలో మహిళలకు బుణాలు

సూర్యాపేట, సెప్టెంబరు 22 :

సూర్యాపేటలోని మహిళలకు, ఉద్యోగస్తులకు వివిధ వృత్తులు చేపట్టటానికి తెనరా బాంకు వారు రు.56 వేలు బుణాలు మంజూరీ చేశారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండలాధికారి శ్రీఎం.విశ్వనాథం, మున్సిపల్ కమీషనర్ శ్రీ రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతి కోరి సూర్యాపేట జగద్రక్షక మహిళా మండలి అందిస్తున్న సేవలను వక్తలుకొనియాడారు.

బాంకువారు తొమ్మిది కుట్టుమిషన్లు నాలుగు పైపు రైతుల్లు, రెండు ఎంప్రాయిడరీ కుట్టుమిషనులు, అడుగరికి వ్యాపారాదివృత్తులకు రుణాలు యిచ్చారు.

సమాజంలో మహిళల అభివృద్ధికి బాంకులు, ఆర్థిక సంస్థలు, సేవా సంస్థలు ప్రోత్సాహం అందించాలని మండలాధికారి శ్రీవిశ్వనాథం కోరారు.

మహిళలు సేవాసంస్థలు సహాయం పొంది కుటుంబ సంపాదనలో తమవంతు సంపాదించి, మహిళలు అబలలు కాదని నిరూపించాలని మున్సిపల్ కమీషనర్ శ్రీరామనారాయణ రెడ్డి అన్నారు.

సమాజంలో అన్ని వర్గాల వారికి ముఖ్యంగా ఎదుగుదల్లేని వారికి బాంకులు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాంకు బకాయిలు వెంట వెంటనే చెల్లించాలని బాంకు మేనేజరు శ్రీసూర్యనారాయణ చెప్పారు.

జగద్రక్షక మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి సావిత్రి మహిళలకు రుణాలు అందించిన బాంకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. (కం)

# రుజువు చేస్తే రాజీనామా చేస్తా : తివారి

పోట్నా, సెప్టెంబరు 22 :

తనయింటి నిర్మాణం నిమిత్తం సిమెంట్, ఇనుము పరపరా చేయాలని కోరుతూ తాను ఒక ఎక్జిక్యూటివ్ ఇంజనీరుకు లేఖవ్రాసినట్లు నిరూపిస్తే తాను మంత్రిపదవికి, లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామాచేస్తానని వ్యవసాయరంగ సంస్థల శాఖ సహాయ మంత్రి శ్రీ శె. కె. తివారి సవాలు చేశారు.

ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని కోరుతూ తాను ప్రధాని శ్రీరాజీవ్‌కు లేఖ వ్రాశానని ఆయన విలేకరులకు చెప్పారు. తనవ్యక్తిత్వాన్ని దెబ్బ తీయటానికి ప్రయత్నిస్తున్నవారిని గుర్తించాలని కూడా ఆయన ప్రధానిని కోరారు.

స్థానిక హిందీ దినపత్రికలో శ్రీ తివారి సిమెంటు, ఇనుము కోసం ఒక ఎక్జిక్యూటివ్ ఇంజనీరుకు వ్రాసినట్లు చెప్పబడుతున్న లేఖ ఫోటోస్టాట్ నకలు ప్రచురించారు. అయితే యీ లేఖ పూర్తిగా కల్పితమనీ, నిరాధారమూ అని ఆయన అండించారు.

"నీతినియమాలు లేని కొందరు యిలాటి పోర్జరీలకు పాల్పడతారు" అని ఆయన విమర్శించారు. అయిదుగురు ప్రముఖ జర్నలిస్టులతో కూడిన సంఘాన్ని నియమించి యీ విషయంలో దర్యాప్తు జరిపించాలని తాను డిమాండ్ చేస్తున్నానని శ్రీ తివారి తెలిపారు. ఆ బృందం తన స్వగ్రామాన్ని సందర్శించి తన ఆస్తిని, పందేళ్లుగా తమ కుటుంబం పొందుతున్న గౌరవాన్ని అందనా వేయాలని ఆయన కోరారు.

ఆ బృందం తమ కుటుంబానికి ఒక యిల్లు నిర్మించుకునే స్తోమత వుందా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని ఆయన అన్నారు.

# కనీస వేతనాల నిర్ణయానికి మార్గదర్శక సూత్రాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:

కనీస వేతనాలకుసంబంధించిప్రాంతీయ సమావేశాలను తొలగించడానికి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను కార్మిక స్థాయీ సంఘానికి సమర్పించనున్నారు.

నిర్దిష్టమైన ఉద్యోగాలకు సంబంధించి ప్రాంతాల వారీగా కనీస వేతనాలను నిర్ణయించడానికి ఆయా ప్రాంతీయ కనీస వేతన కమిటీలు మందిష్ఠు ఉన్నాయి.

రెండు, మూడు రాష్ట్రాల మధ్య ఒకే తరహాలో ఉండే ఉద్యోగాలకు చెల్లించే వేతనాలలో అసమానతలు ఉంటున్న కారణంగా, పరిశ్రమలు వ్యాపారం వంటి రంగాలలో కూడా దీనికి అనుగుణమైన మార్పులు జరుగుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది.

పేదరికాన్ని ప్రస్తుతం అమల్లో ఉన్న వేతనాలను, వినియోగదారుల ధరల సూచికను దృష్టిలో పెట్టుకుని కనీసవేతనాలను నిర్ణయిస్తారు.

కనీస వేతనాలకు సంబంధించిన ప్రయోగాత్మక పథకాలను లోగడ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒరిస్సా, మణిపూర్‌లలో అమలు జరిపారు. ఈ పథకాల అమలులో ఎదురయిన అనుభవాలను దీన్నుండని విడుదలయిన ఒక కూడా కార్మిక స్థాయీ సంఘం పేమీ అధికార ప్రతికాప్రకటన పేర్కొన్నది.

# మాంగల్యాన్ని బాధిస్తున్న ముళ్ళు

విజయవాడ, సెప్టెంబరు 22 :

16 ఏళ్ళ క్రితం వివాహమై 14, 12 సంవత్సరాల ఇద్దరు పిల్లలు ఉండి చిన్న చిన్న విషయాలకు కూడా భార్యను హింసిస్తు, అది చాలదన్నట్లు మరో అమ్మాయిని వివాహం చేసుకున్న ఒక ప్రభుత్వోద్యోగి ఉదంతం తెలియ వచ్చింది.

డి.వి. రావు అనే ఈ వ్యక్తిని, అతని భార్య శ్రీమతి లీల ఫిర్యాదుపై పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

శ్రీమతి లీల ఆదివారం ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ 1910లో డి.వి. రావుతో తనకు వివాహమైందనీ, అయిదారేళ్ళు బాగానే గడిచాయనీ, ఆ తర్వాత భర్త తనను చీటికీ మాటికీ హింసించడం ప్రారంభించాడనీ, ఆ హింస చాలదన్నట్లు ఈ ఏడాది ఆగస్టు 29న తమిళనాడు గ్రామంలో మరో యువతిని మోసం చేసి వివాహం చేసుకున్నాడని, అందుకు తగిన ఆధారాలు లభించాయని చెప్పారు.

తన భర్త ఉద్యోగానికి సెలవు పెట్టి ఇంతకాలం మద్రాసులో ఒక ప్రయివేటు సంస్థలో ఉద్యోగం చేశాడని, అప్పుడే ఆ రెండవ యువతితో పరిచయం ఏర్పడిందని ఆమె అన్నారు.

సెలవు అనంతరం గత మాసంలో తిరిగి విజయవాడ వచ్చి ఉద్యోగంలో ప్రవేశించి మళ్ళీ సెలవు పెట్టి వివాహం చేసుకుని వచ్చాడని ఆమె చెప్పారు.

రెండవ యువతిని పెండ్లి చేసుకునేందుకు రావు తన పేరు, తన తండ్రిపేరు కూడా తమిళం పేర్లుగా మార్చుకున్నాడని తన భర్త ఈవిధంగా వ్యవహరించడంలో తనను బాధించడంలో, రెండవ పెండ్లి చేసుకోవడంలో తన మామగారి పాత్ర కూడా ఉన్నదని ఆమె తెలియజేశారు.

విజయవాడ పోలీసులకు జరిగిన విషయాలను ఫిర్యాదు చేశానని, తనకు న్యాయం చేకూర్చాలని ఆమె కోరుతున్నారు.

# అక్టోబర్‌లో అధ్యాపకుల ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 22:

తమ సమస్యలపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యపైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ పాఠశాలల, కళాశాలల అధ్యాపక సంఘాల సమన్వయ సంఘంతోను, ఇతర సోదర సంఘాలతోను సంప్రదించి అక్టోబరు మొదటి వారంలో హైదరాబాదులో పెద్ద ప్రదర్శన జరిపి ముఖ్యమంత్రికి సామూహిక వినతిపత్రం సమర్పించాలని అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం (అప్టా) కేంద్ర సమితి నిర్ణయించినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. భాస్కరరావు తెలియ జేశారు.

గ్రాంటు విషయంలో మార్చి నెలలో కుదిరిన ఒప్పందం మేరకు సమస్య పరిష్కారంగాక పోగా నామ మాత్రపు జీతాలుకూడా గత 15 – 20 మాసాలుగా అందక అధ్యాపకులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు.

వేతన సంఘం నివేదిక అందగానే రెండవ దఫా ఒక్క తాత్కాలిక భృతి మంజూరు చేస్తామన్న హామీ అమలు లోనికి రానందున కేంద్ర సమితి విచారం వ్యక్తం చేసింది.

పూర్వపు సంప్రదాయాలకు ప్రమాదకరమైన అలోచనలతో కూడిన 13వ నెంబరు ఉత్తర్వు ప్రయివేటు విద్యా సంస్థల నిర్బంధ ప్రాథమిక హక్కులను వారి వృత్తిపరమైన స్వేచ్ఛలను హరించేదిగా ఉన్నదని దానికి వ్యతిరేకంగా అందరితో కలసి ప్రతిఘటించాలని అప్టా నిర్ణయించింది.

ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదించకుండా ఉన్నత విద్యాసమితిని ఏర్పాటును అనాలోచితమైన తొందరపాటు చర్యగా కేంద్ర సమితి వర్ణిస్తూ, విశ్వవిద్యాలయాలకు ఇప్పటివరకు ఉన్న నామమాత్రపు స్వయం ప్రతిపత్తి కూడా హరించడం వల్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.

# ★'దేవుడా! రక్షించునన్ను పోలీసుల నుండి' : రాష్ట్రపతి ప్రార్థన

బెల్గాం, సెప్టెంబర్ 22

"దేవుడా రక్షించు నన్ను పోలీసుల నుండి వైద్యులనుండి" అని భారత రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ప్రార్థించారు.

బెల్గాంలోని మరాఠీ మండల్ రజతోత్సవాలను ప్రారంభిస్తూ ఆయన యిలా చెప్పారు.

"పోలీసులనుండి వైద్యుల నుండి నన్ను కాపాడమని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఒకసారి వారిచేతిలో పడితే బయట పడటం చాలా కష్టం.

తనను నిర్బంధించడానికో కాపాడటానికో దేనికైతేనేం తన 16వ ఏట నుండి పోలీసులు వెంటాడుతూనే వున్నారని ఆయన అన్నారు.

అలాగే వైద్యుని వద్దకు ఒక్కసారి వెడితే ఏదో ఒక రోగాన్ని గుర్తిస్తారని దానితో తన్నినట్టు చికిత్స చేయించుకొనవలసి వస్తుందని రాష్ట్రపతి చెప్పారు.

పోనీ పండితులేమైనా మెరుగగా వున్నారా అంటే అదీలేదు అని అన్నారాయన. కొంతకాలంక్రితంయునెస్కోవాడు 'గుడ్‌గ్రంథసాహిబ్' ఆంగ్ల అనువాదాన్ని ప్రచురించాలని అనుకున్నారని, దానికోసం ఉన్నతస్థాయి పండితుల బృందాన్ని నియమించారని రాష్ట్రపతి చెప్పారు.

కానీ ఆ బృందంలోప్రతిఒక్కరూ మరొకరితో విభేదించి చివరకు ఆ పనిని చేయలేకపోయారని శ్రీ జైల్‌సింగ్ అన్నారు.

# ఎన్.ఎస్.ఎస్.కు రాజీనామా

అనంతపురం, సెప్టెంబరు 22:

నవ సంఘర్షణ సమితిలో ఏర్పడిన సంఘర్షణకు నిరసనగా తాను రాజీనామా చేస్తున్నట్లు అనంతపురం నవ సంఘర్షణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాస చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రత్యేకించి ఒక పార్టీకి మద్దతు యివ్వజాలనని, కుట్ల రాజకీయాలను చూడలేక రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. ఉద్యమ సందర్భంగా అమాయకులైన విద్యార్థులపై పెట్టిన కేసులను కోరుతూ తాను ముఖ్యమంత్రికి టెలిగ్రాం పంపుతున్నానని కూడ ఆయన చెప్పారు. (వి)

# 'ప్రజంజనం' ప్రకటనలపై తె. దే. కార్యకర్తల ధ్వజం

హైదరాబాద్, సెప్టెంబర్ 22 :

విరాధాస్పదంగా మారిన చిత్రం "నాపేరు ప్రజంజనం" కాలూకు ప్రకటనల మీద తెలుగుదేశం కార్యకర్తలు, మద్దతుదారులు దాడిచేసి ధ్వంసం చేస్తున్నారని, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఇటువంటి చర్యలను ప్రోత్సహించరాదని నేతాజీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కిశోర్‌కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

స్థానిక రాజా థియేటర్ ఆవరణలో యిటీవల రెండవ ఆట ప్రదర్శించే సమయంలో ఈ చిత్రం కాలూకు ప్రకటన బోర్డుతో ఉన్న ఒక ఆటోపై తె. దే. కార్యకర్తలు దాడి చేసి అద్దాలు పగులగొట్టారనీ, మరో ఆటోపై కూడా ఇలాగే దాడి చేశారని శ్రీ కుమార్ తెలియజేశారు.

న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ భవన్‌లో వరద బాధితుల సహాయనిధికి జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ విద్యార్థి సంఘం తరపున విరాళంగా రు. 25000లకు చెక్కును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్ కుమార్‌కు అందచేస్తున్న విద్యార్థి నాయకుడు శ్రీ ఎన్. విష్ణువర్ధనరావు

ఊర్వశి కళా స్రవంతి, మంకమ్మతోట, కరీంనగర్ విద్యార్థినులు నాట్యప్రదర్శన ఏర్పాటు చేసి వరద బాధితుల సహాయ నిధికి విరాళంగా రు. 5116లు సేకరించి ముఖ్యమంత్రికి అందచేశారు. విద్యార్థినుల బృందంతో సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సుబ్రహ్మణ్య శర్మ ముఖ్య మంత్రిని కలిసిన దృశ్యం

# కొచ్చిన్‌లో కొత్త నౌకా స్థావరం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 22 :

భారతరక్షణ కాళ సహాయమంత్రి శ్రీ అరుణ్‌సింగ్ నిన్న మధ్యాహ్నం విశాఖ నౌకాస్థావరంలో పత్రికలవారితో ప్రసంగిస్తూ ప్రస్తుతం విశాఖపట్నం, బొంబాయిలలో ఉన్న తూర్పు పశ్చిమ నౌకాస్థావరాలుకాక, దక్షిణాన కొచ్చిన్‌లో ఒక కొత్త నౌకాస్థావరం ప్రారంభించబడుతుందని అక్కడ నావికుల శిక్షణాకేంద్రం కూడా ఏర్పాటు చేయబడుతుందని ప్రస్తుతం ఈపనికానికి ప్రాథమిక కార్యక్రమాలు జరుగుతున్నాయనీ త్వరలోనే దక్షిణనౌకాస్థావరం ప్రారంభించబడుతుందనీఅన్నారు. భారత్ నౌకాదళానికి కొత్తగా చేరకించిన నూతన జలాంతర్గామి "సింధ్ ఘోష్"కి విశాఖపట్నంలో స్వాగతం చెప్పటానికి రక్షణమంత్రి శ్రీ అరుణ్ సింగ్ నిన్న ఉదయం విశాఖపట్నం వచ్చారు.

ఆయన పత్రికలవారితో ప్రసంగిస్తూ పశ్చిమ జర్మనీ నుంచి మరొక జలాంతర్గామిని చేరకిస్తున్నట్లు ఈ వారంలో పశ్చిమ జర్మనీలో కమీషన్ చేసి కొద్ది రోజుల తరువాత భారతదేశం తీసుకు వస్తామని ఆయన వెల్లడించారు.

భారత జలాంతర్గాములు ఒక నౌకా దళంగా ఏర్పాటుచేసే వీటి ఆధిపత్యానికి ప్రత్యేకంగా ఒక ఫ్లాగ్ అధికారను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి శ్రీ అరుణ్ సింగ్ వెల్లడించారు. జలాంతర్గాముల స్థావరం విశాఖపట్నంలో ఉంటుంది. భారత నౌకాదళానికి ప్రస్తుతం ఉన్న విమాన వాహన నౌక బి.ఎన్.ఎస్ విక్రాంత్ కాక, మరొక అదనపు విమాన వాహక నౌక బ్రిటన్‌నుంచి చేకరిస్తున్నట్లు, దానికి "బి.ఎన్.ఎస్. విరాట్" అని నామకరణం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

1990 నుంచి భారతదేశం మెగాడాక్‌లో స్వతంత్రంగా జలాంతర్గాములు నిర్మించడం ప్రారంభిస్తుందని వెల్లడించారు.

మంత్రి అరుణ్‌సింగ్ వెంట భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ తహారియాని కూడా నిన్న ఉదయం విశాఖ విచ్చేశారు.

తూర్పు నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ భోప్రా స్వాగతం చెప్పారు.

# బాదల్‌తో చర్చలుజరపనుబర్నాలాప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:

రవివ్‌లో" అకాలీదళ్ (బాదల్ వర్గం)తో సమైక్యతా చర్చలు జరిపే అవకాశం లేదని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ సురేంద్రసింగ్ బర్నాలా స్పష్టం చేశారు.

ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ శ్రీ బాదల్ ఆయన, మిత్రులు సంత్‌లోంగోవాల్ హంతకులను అకాళాకి ఎత్తిస్తున్నారని, వారితో సమైక్యత ప్రశ్నే లేదని చెప్పారు.

అమృతసర్‌లో గతంలో అఖిల భారత సిక్కు విద్యార్థుల సమాఖ్య ఏర్పాటు చేసిన సభలో లోంగోవాల్ హంతకులను సత్కరించారని, వారి ఫొటోకార్డాం ఒక గేటును ఏర్పాటుచేశారని, ఆ సభకు శ్రీ బాదల్, తదితరులు హాజరయ్యారని శ్రీ బాదల్ గుర్తుచేశారు.

గతంలో ఉభయవర్గాల అకాలీదళ్ మధ్య సమైక్యత కోసం కొన్ని ప్రయత్నాలుచేసిన మాట నిజమేనని ఆయన అంగీకరించారు. అయితే ప్రస్తుత పరిస్థితిలో వారితో చర్చలెలా జరపగలం అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ బాదల్, ఆయన సహచరులు కొందరు కేంద్రనాయకులకుచేదుచకావడానికి ప్రయత్నిస్తున్నట్టు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించమని కోరగా ఇటువంటి పుకార్లను తాను ఢిల్లీలోను, చండీగఢ్‌లోను విన్నానని. కాని శ్రీ బాదల్ కేంద్ర మంత్రులెవరినైనా కలుసుకున్న విషయం తనకు తెలియదని శ్రీ బర్నాలా చెప్పారు.

# కొత్తగా కనెక్షన్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 22 :

ఈ క్రింది ప్రాంతాల వారికి భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కొత్తగా కనెక్షనులు సమకూడుతుందని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హైదరాబాదు జిల్లా మేనేజరు ప్రకటించారు.

అల్వాల్, లోతుకుంట, సైనిక పురి, వాయుపురి, సనిల్‌గూడా, పెంపుల్ అల్వాల్, పికెట్, తిరుమలగిరి బొలారం, వెంకటాపురం, రాధాకృష్ణనగర్, హస్మక్ పేట, మీర్జాలగూడా నుండి దాకా ఎ. ఎన్. రావు నగర్ వరకు, రామకృష్ణాపురం, ఎల్. ఎం. డి. లైన్స్ నుండి సుభాష్ నగర్ వరకు, ఎ. ఓ.సి. గేటు, మల్కాజిగిరి, గౌతంనగర్, దయానందనగర్‌నుండి జ్యోతినగర్ వరకు.

కనెక్షనులు కావలసినవారు అల్వాల్‌లోని నర్తకి థియేటర్ ఎదుటగల భారతగాస్ డిపోను సంప్రదించాలి.

# దిండిగల్ సంఘటనలపై న్యాయ విచారణకు డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 22 :

రంగారెడ్డి జిల్లా దిండిగల్ గ్రామంలో శ్రీ వి. వెంకటేశ్వరరావు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న విషయం, గత నెల 23న ఆ గ్రామ హరిజనులపై జరిగిన దాడి సంఘటనలపై న్యాయ విచారణ జరిపాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

దళిత మహా సభ అధ్యక్షుడు శ్రీ బొజ్జాతారకం నాయకత్వంలో ఆ గ్రామాన్ని సందర్శించిన విజ నిర్ధారణ సంఘం ఇచ్చిన నివేదికను శ్రీ తారకం సోమవారం పత్రికలకు విడుదల చేశారు.

దిండిగల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర రావు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని కలెక్టర్ వెంటనే సర్వే జరిపించి, ఆయన్ని ఆ భూమి నుండి తొలగించాలనీ, హరిజనులపై దాడి చేసి, వంట పాలాలను ధ్వంసం చేసిన నేరస్తులను వెంటనే అరెస్టుచేయాలనీ, తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని రిజర్వ్ బాంకు, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన సర్వశ్రీ ఎ. లక్ష్మీనారాయణ, జి.నాగేశ్వరరావు, ఎస్. వి. శంకరరావులను వెంటనే సస్పెండ్ చేయాలని బాంకు అధికారులను పోలీసు సూపరింటెండెంటు ఆదేశించాలని ఆయన కోరారు.

# ప్రధానోపాధ్యాయులకు గజిటెడ్ హోదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 22

ప్రధానోపాధ్యాయుల పోస్టులను లాభదాయక ఉద్యోగాలుగా పరిగణించి గజిటెడ్ హోదా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సెకండరీ పాఠశాలని ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర మండలి సమావేశం ఒక తీర్మానంలో కోరింది.

ఇక్కడ జరిగిన రెండురోజుల సమావేశానికి శ్రీ వి.రాఘవరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రాజారాం మోహనరావు నివేదికను సమర్పించారు. హైదరాబాదులో పథంలోని సంఘం కార్యాలయ భవనం నిర్మించాలని నిర్ణయించారు.

ముప్పిపల్ కమీషనర్ శ్రీ జి.వెంకటేశ్వరరావు మాజీ శాసనమండలి సభ్యుడు శ్రీ ఎం.జె.మాణిక్యరావుతదితరులు ప్రసంగించారు.

1986_88కి జరిగిన ఎన్నికలలో శ్రీ వి.రాఘవరెడ్డి అధ్యక్షులుగా శ్రీ ఎం.వి. రాఘవశర్మ ఉపాధ్యక్షులుగా శ్రీ కె. రాజారాం మోహనరావు ప్రధానకార్యదర్శిగా కోశాధికారిగా శ్రీ టి.వి ఎస్.ఎస్.ప్రసాదరావు శ్రీ కె.వీరభద్రయ్య సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

## తెలుగు అకాడమీ గవర్నర్ల బోర్డు సభ్యులుగా 5 గురు విద్యావేత్తలు

హైదరాబాదు, సెప్టెంబరు 22 :

తెలుగు అకాడమీ గవర్నర్ల బోర్డు సభ్యులుగా ఐదుగురు విద్యావేత్తలను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సెప్టెంబరు 12 నుండి మూడేళ్ళపాటు వీరు బోర్డు సభ్యులుగా ఉంటారు.

వీరు శ్రీయుతులు పం. ఆర్. అప్పారావు, ప్రొఫెసర్ ఆర్. రాఘవ నాయుడు, ప్రొఫెసర్ ప్రసాదరావు, ప్రొఫెసర్ కె. విశ్వనాథరెడ్డి, డాక్టర్ జి. ఎస్. హెర్వర్డ్.

## కృష్ణసేన హెచ్చరిక

హైదరాబాదు, సెప్టెంబరు 22:

పద్మాలయా స్టూడియోస్ నిర్మించిన "నా పేరు ప్రజంజనం" చిత్రప్రదర్శనకు తెలుగుదేశం మద్దతువాడులు అవరోధం కల్పిస్తే రాష్ట్రప్రభుత్వమే బాధ్యత వహించాల్సివుంటుందని కృష్ణసేన నాయకులు శ్రీ మధాకర్, శ్రీరమేశ్ హెచ్చరించారు. ఒక దాధ్యత గల శాసనసభ్యుడు గాని, కార్యకర్తలుగాని యిలాంటి చర్యలకు పూనుకుంటే కృష్ణ అభిమానులు చూస్తూ ఊరుకోరని, ఆ చిత్రంలో నటించిన నటులపై ఎటువంటి చర్య తీసుకున్నా భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని, అందుకనే శ్రీ ఎన్. టి. రామారావు తమ మద్దతుదారులను కార్యకర్తలను, శాసనసభ్యులను అదుపులోపెట్టుకోవలసిందిగాను వారు అప్రకటనలో కోరారు.

## సత్యసాయి సంస్థలచే విద్యార్థులకు పోటీలు

హైదరాబాదు, సెప్టెంబరు 22 :

అక్టోబరు 2వతేదీన రాష్ట్రవ్యాప్తంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని నగరాలు, పట్టణాలలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను శ్రీ సత్యసాయి సంస్థలు నిర్వహించనున్నాయి. వ్యాసరచన పోటీలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రు. వేయి, రు. 500 లు, రు. 300 లు ఇస్తారు. వక్తృత్వపు పోటీల విజేతలకు రు. 500 లు, రు. 300 లు, రు. 200 చొప్పున, క్విజ్‌పోటీల విజేతలకు రు. 300 లు, రు. 225 లు రు. 150 లు నగదు బహుమతులతోపాటు కళాశాలకు రోలింగ్ షీల్డులు కూడ బహూకరిస్తారు. ప్రవేశ రుసుములేదు. ఇతర వివరాలు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళు సత్యసాయి సంస్థలనుండి పొందవచ్చును.

## విరాళం

హైదరాబాదు, సెప్టెంబరు 22 :

మజిపాల్‌లో వి ఇండస్ట్రియల్ ట్రేడింగ్ అండ్ డెవలప్ మెంట్ సిండికేట్ చైర్మన్ శ్రీ రమేష్ టి. పాయి ఆదేశాను సారం, రాజమండ్రి ప్రాంతి రీజియనల్ మేనేజరు శ్రీ కె. జనార్దనమూర్తి, సంస్థ తరపున వరద బాధితుల సహాయనిధికి విరాళంగాను, 50 వేలకు చెక్కును హైదరాబాదులో ముఖ్యమంత్రికి అందచేశారు.

## ఎన్నికలకు సర్వదా సిద్ధం కరుణాకరన్ ప్రకటన

త్రివేంద్రం, సెప్టెంబర్ 22

కేరళ విధానసభకు ఏప్రిలంలోనయినా ఎన్నికలు నిర్వహించడానికి తన ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ కె.కరుణాకరన్ చెప్పారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ రాష్ట్రంలో ఒకరోజుపాటు పర్యటించిన సందర్భంలో తమమధ్య రాజకీయ చర్చలేవీ జరగలేదని ఆయన తెలిపారు.

ప్రధానికి వీడ్కోలు చెప్పిన అనంతరం త్రివేంద్రం విమానాశ్రయంలో ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలు తెలియచేశారు.

కేరళ విధాన సభ గడువు వచ్చే మే నెల వరకు ఉంది.

## పలు గ్రామాలలో ఘర్షణలు గాయాలు

జోగిపేట, సెప్టెంబరు 22 :

మెదక్ జిల్లా పెద్దాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని మన్‌సాన్‌పల్లి – రోళ్ళపాడ్ గ్రామాలమధ్య మొహర్రం సందర్భంగా ఊరేగింపులో ఘర్షణ జరిగి 29 మంది గాయపడ్డారు.

ఆ రెండు గ్రామాలకు చెందిన మొహర్రం పీర్లు ఊరేగింపులు రోళ్ళపాడ్‌లో కలసి తిరిగి మన్‌సాన్‌పల్లి గ్రామం చేరాయి. పీర్ల వూరేగింపు ఒకరి ఇంటి వద్ద ఆగకపోవడంతో రెండు గ్రామాల వారి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ మారింది. గాయపడిన వారంతా జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ ఘర్షణలో రోళ్ళపాడ్ గ్రామానికి చెందిన 16 మంది, మన్‌సాన్‌పల్లి చెందిన గాయపడ్డారు. అసిస్టెంట్ సివిల్ సర్జన్ శ్రీయస్.వి.కులకర్ణి తెలిపారు.

ఇదిలా వుండగా దిబిలిపూర్, తెరూర్ గ్రామాలలో మొహర్రం పండగ సందర్భంగా జరిగిన ఊరేగింపులో కూడా ఘర్షణ జరిగింది. గాయపడిన ముగ్గురు వ్యక్తులు కూడా కోలుకుంటున్నారని శ్రీకులకర్ణి వివరించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మన్‌సాన్‌పల్లి గ్రామంలో పోలీసులందోనస్తు ఏర్పాటు చేశారు. జోగిపేట శ్రీసీతారాంరెడ్డి ఆధ్వర్యంలో సెర్కిల్ ఎస్.ఐ, శ్రీసూర్యరావు దర్యాప్తు చేస్తున్నారు. (కం)

## వరదబాధితులకు దక్కన్ సిమెంట్స్ విరాళం

హైదరాబాదు, సెప్టెంబర్ 22 :

ముఖ్యమంత్రి వరదబాధితుల సహాయ నిధికి విరాళంగా దక్కన్ సిమెంట్స్ హైదరాబాదు మేనేజింగు డైరెక్టరు ఎం. వి. రాజా లక్ష రూపాయలకు డ్రాఫ్టును ముఖ్యమంత్రికి అందచేశారు.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ఉద్యోగుల విరాళంగా వారి ఒక రోజు జీతం మొత్తం రు. 5065కు డ్రాఫ్టును స్టేషన్ డైరెక్టరు శ్రీ జి. సెల్వం ముఖ్యమంత్రికి అందచేశారు. శ్రీ హనుమాన్ వ్యాయామ కళాశాల హైస్కూలు విద్యార్థులు తమ విరాళంగా రు. 1620లు చెక్కును అందచేశారు.

## 19 వేల కి.మీ రైలుమార్గం ఆధునికీకరణ

గ్వాలియర్, సెప్టెంబరు 22:

వచ్చే పదేళ్ళ కాలంలో 19 వేల కిలోమీటర్ల రైలు మార్గాన్ని ఆధునికీకరణ చేయనున్నట్లు కేంద్ర రవాణా మంత్రి శ్రీమతి మొహ్సీనా కిద్వాయ్ చెప్పారు.

స్థానిక రైల్వే స్టేషన్ విస్తరణలో భాగంగా నిర్మించిన 8వ ప్లాట్ ఫాంకు ఆమె నిన్నక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జాతీయ సంపదను పరిరక్షించడంలో రైల్వే శాఖకు సహకరించాలని ఆమె కోరారు. ప్రజలు సహకరిస్తే వారికి అందజేసే సేవలను రైల్వే శాఖ మరింత మెరుగు పరచగలదని ఆమె అన్నారు.

## ★ ప్రధానికి స్వాగతం పలకని మేయర్

కలకత్తా, సెప్టెంబరు 22 :

ప్రధాని శ్రీ రాజీవ్ కలకత్తాకు వచ్చినప్పుడు, అక్కడి నుండి వెళ్ళిపోయేటప్పుడు కూడా నగర మేయర్ శ్రీ కమల్ కుమార్ బసు గైర్ హాజరు అయ్యారు.

ఈ చర్య రాష్ట్ర సంప్రదాయానికి సంస్కృతికి, మర్యాదలకు భంగకరమని ఎం. ఎల్. ఎ., పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజేశ్ ఖైతాన్ విలేకరులతో విమానాశ్రయంలో అన్నారు.

కలకత్

## రిజర్వేషన్లపై సరికొత్త జి.వో.కు అభ్యర్థన

హైదరాబాదు, సెప్టెంబర్ 22

హైకోర్టు తీర్పు వల్ల వెనుకబడిన తరగతుల వారిలో ఏర్పడ్డ భయాందోళనలను తొలగించడానికి రిజర్వేషన్లపై ప్రభుత్వం కొత్త జి.వో. జారీ చేయాలని కాంగ్రెస్ (ఐ)కి చెందిన నలుగురు మున్సిపల్ కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు.

రిజర్వేషన్ల హెచ్చింపును చెల్లబాటు చేస్తూ, అదాయం పరిమితిని తొలగించే విధంగా జి.వో. జారీ చేయాలని కార్పొరేటర్లు శ్రీయుతులు పెరుమాల కృష్ణ, జి. కిషన్ సింగ్, ముదెస్ గౌడ్, డి. మోహన్ ఒక ప్రకటనలో కోరారు. జి.వి.లకు అనుకూలంగా గట్టి కేసు ఉన్నందువల్ల హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాలని వారు డిమాండు చేశారు.

వెనుకబడిన తరగతులవారికి కర్నాటకలో 64శాతం, మిళనాడులో 53శాతం రిజర్వేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్తగా మరొక కమీషన్ వేయాలని సంకల్పించటాన్ని వారు నిశితంగా విమర్శిస్తూ ఇది ఆలస్యం చేయడానికి ఆడుతున్న నాటకమని పేర్కొన్నారు. ఈ విధంగాచేస్తే అవమానంతో కుతకుతలాడుతున్న వెనుకబడిన తరగతుల వారిని మరింత రెచ్చగొట్టడమే అవుతుందని చెప్పారు.

## యూరపియన్ కమ్యూనిటీకి డా. అఫ్రికా రాయబారి

బోహోనెస్‌బర్గ్, సెప్టెంబరు 22

భారతీయ పంతతికి చెందిన శ్రీ బ్రజ్రాం బోడ్‌ను యూరపియన్ కమ్యూనిటీకి రాయబారిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం నియమించింది. ఒక శ్వేతేతరుడ్ని యీ పదవికి నియమించడం యిదే ప్రథమం. ఈయన దర్బన్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విషయాల ఆచార్యులుగా వున్నారు.

దక్షిణాఫ్రికాపై పరిమితంగా ఆర్థిక ఆంక్షల విధింపు గురించి తర్కించడానికి బ్రసెల్స్‌లో యూరోపియన్ కమ్యూనిటి విదేశమంత్రులు సమావేశమయిన సమయంలో యీ నియామకం జరిగింది.

ఇదివరలో కొందరు శ్వేతేతరులను దౌత్య ప్రతినిధులుగా దక్షిణాఫ్రికా నియమించినా రాయబారిహోదాలో నియామకం చేయడం యిదే ప్రథమమని విదేశాంగ శాఖ అధికారొకడు తెలిపాడు.

బరోసా, అమెరికా గనుక అంక్షలు విధిస్తే తాము దూరప్రాచ్యం సహాయం కోరగలమని విదేశాంగమంత్రి శ్రీ బూత చెప్పారు.

లైవాన్, జోహాన్‌లు సందర్శించిరాగానే విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం బరోసా అమెరికాల మంచి దిగుమతి అయ్యే వడులు దూరప్రాచ్యంలో లభిస్తాయని అన్నాడు.

## అక్టోబర్ 15 నుంచి మెడికోలకు శిక్షణా తరగతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22:

ఇక్కడి గాంధీ వైద్య కళాశాలలో అక్టోబర్ 15వ తేదీ నుండి డాక్టర్లకు నేషనల్ బోర్డు పరీక్షలకూ, పోస్టు గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్షలకూ - ప్రత్యేకశిక్షణా తరగతులను నిర్వహిస్తాడు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఆఫీసర్ల పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీ సర్కిల్ నిర్వహించే ఈ శిక్షణా తరగతుల్లో చేరగోరే అభ్యర్థులు అక్టోబర్ 1వ తేదీలోగా గాంధీవైద్య కళాశాలలోని స్టడీ సర్కిల్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని-స్టడీ సర్కిల్ కార్యదర్శి డాక్టర్ ఎ.వి. మనోహరరావు ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

## బొగ్గు ఎగుమతులపై భిన్నాభిప్రాయాలు

బ్రసెల్స్, సెప్టెంబర్ 22:

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై ఆర్థిక పరమైన ఆంక్షలు విధించడానికి బరోసా దేశాల విదేశాంగ మంత్రులు అంగీకరించారు. అయితే విషిద్ధ సరుకుల జాబితాలో బొగ్గును చేర్చాలా? వద్దా? అనే విషయంపై వీడు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

హేగ్‌లో గత జూన్‌లో జరిగిన బరోసా దేశాల విదేశాగ్ర సమావేశంలో నాలుగైదు రకాల సరకులపై ఆంక్షలు విధించడానికి 12 దేశాల మంత్రులు స్థూలంగా అంగీకరించారు.

## టెర్రరిస్టు నిర్మల్ సింగ్ కాల్పివేత

చండీగడ్, సెప్టెంబర్ 22

గురుదాస్ పూర్ జిల్లా కృదియన్ వద్ద జరిగిన ఘర్షణలో పంజాబ్ పోలీసులు నిర్మల్ సింగ్ అనే పేరుమోసిన టెర్రరిస్టును చంపేశారు. శనివారం నాడు పోలీసులు బలదేవ్ సింగ్ ముఠాకుచెందిన ముగ్గురు టెర్రరిస్టులను, మరో నలుగురు టెర్రరిస్టులను అరెస్టు చేసినట్లు పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ జె.యస్ బిజెలో విలేకరులకు చెప్పారు.

వాటాలా వద్ద అరెస్టయిన ఒక టెర్రరిస్టు వద్ద ఒక థాంప్సన్ మెషిన్‌గన్, రెండు హాండ్ గ్రైనేడ్‌లు, యూటాలు దొరికినట్లు ఆయన తెలిపాడు.

# మరో కొత్త నృత్య రూపకం - 'సీతాకళ్యాణం'

రామాయణం సర్వజనరంజిత కావ్యం. దశాబ్దాలుగా ఆకావ్యాన్ని గానం చేసి, నటనమాడి, ప్రదర్శించి, నృత్యం చేసి అనేకులు ప్రసిద్ధులైనారు. గానం చేసిన ప్రతివారు, నృత్యం చేసిన ప్రతి కళాకారిణి క్రొత్త అర్థాలను అన్వయించటానికి ప్రయత్నం చేస్తూనే వున్నారు. తరం, తరం, నిరంతరం ప్రేక్షకులకు, రచయితలకు ప్రదర్శకులకు ప్రేరణ కల్పిస్తున్న మహోత్కృష్టమైన గ్రంథం-రామాయణం రామాయణ పరంగా అనేకులు నృత్య ప్రదర్శన లిచ్చారు. 'రామాయ తుల్యంనమః' అని కుమారి పద్మా సుబ్రహ్మణ్యం అనేక ప్రదర్శన లిచ్చింది. గురువు శ్రీ రామమూర్తిగారి నృత్య దర్శకత్వంలో రూపొందించబడిన మరొక నృత్య రూపకం - 'సీతాకళ్యాణం' అదిభట్ల నారాయణదాసుగారి 'యదార్థ రామాయణం' ఆధారంగా తీసుకొని తయారు చేయబడిన నృత్య రూపకమిది గణపతి నవరాత్రుల సందర్భంగా వీకింగ్రాదబాదు లోని గణపతి దేవాలయంలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శన అది, ప్రప్రథమముగా విన్నే శ్వరుడు విసమక్షంలో ప్రదర్శించబడం బాగా ఉచితంగా ఉంది.

రామాయణములోని కొన్ని ముఖ్య ఘట్టాలు ఆనాటి - నృత్య రూపకంలో చేర్చబడ్డాయి విశ్వామిత్రుడు, దశరథుని రామలక్ష్మణులను తమవెంట అరణ్యాలకు పంపమని అర్థించుట, అహల్యాశాప విమోచనం, రామ లక్ష్మణులు విశ్వామిత్రుని తపం నిర్విఘ్నముగ జరుగుటకు రాక్షసులను సంహరించడం, సీత జంతి యాట, సీతా స్వయంవరం దృశ్యం మొదలగు అంశములు. ఏ మాత్రమూ విసుగు కలుగకుండ అనేక సన్నివేశాలను ఎంతో మదుకుగాను, అర్థవంతంగాను ప్రదర్శించాడు ఆనాటి చిన్నారి కళాకారులు.

పాత్రధారులలో రామ లక్ష్మణులుగా నృత్యము చేసిన అనర్ల, అతలు ఎంతో అందముగను శోభాయ మానముగాను ప్రదర్శించిరి. అతులనే, విశ్వామిత్ర రూపధారి అయిన 'షోమను కూడ ఎంతో ప్రతిభావంతముగ తన పాత్రను నిర్వహించినది. వీరికి తక్కిని కవివృత్తులందు, సీతపాత్రధారి 'సీరజ' శోభగమనము సొగసును తగినంత రీతిలో కనుపరచలేక పోయింది. జనక పాత్రధారి, రాజవర్తకులు తమ తమ పాత్రలకు న్యాయంచే కూర్చుటానికి ప్రయత్నం చేశారు.

కొన్ని సన్నివేశములను గురువు రామమూర్తిగారు ఎంతో ఆలోచనావరంగా, అర్థవంతంగా మలిచేరు. సీతకు తన చెలికత్తెలు కొలాయే రాజకుమారుల చిత్ర పటాలను చూపించే సన్నివేశం, సీతారాముల ప్రప్రథమ సమావేశ దృశ్యం తక్కిగ ప్రదర్శించాడు. అయితే, చివరి సన్నివేశం-సీతా స్వయంవరం' అది తగినంత ఉన్నత స్థితిలో, స్థాయిలో రూపొందించలేక పోయారి'.

శ్రీమతి మంజాల రామ స్వామి ఎంతో ప్రతిభతో పట్టుబాగం చేశారు. అదే విధంగా. శ్రీమతి ప్రేమరామమూర్తి తన మృదుమధుర గాత్రంతో తక్కిగా పాడేదు. ముఖ్యంగా, కొత్త రాగములు, లాలిత్యంతో చేయదగ్గ అంశమిది, శివ శుహూ! శుహూ! అనేకీర్తన, 'ఏపాదం'లు తండ్ర అనుభవం లేకపోవుట వలనగాని, జాకి నంతనే' అని పాడేటప్పుడు. శిక్షణలోని లోపమువలననై తేనేమి. స్వాతి 'ఏమి! వరదానవా! అని రాక్షస అరచి కాబినయనమునకు తగినంత అవకాశము



నప్పుడు ప్రేక్షకులు గాత్రధారి ఎవరని అలోచించక తప్పలేదు.

ప్రతిభ ప్రయత్నంలోనే ఎంతో ప్రతిభ. అనుభవం కనవరచిన దర్శకులు కళాకారులు ముందు ముందుమరెన్నో. తక్కిని నృత్య రూపకాలను ప్రేక్షకులకు ఇస్తారని ఆశిద్దాం! ఆశ, మనిషికి మనుగడ కదా!

## శివచంద్రపోయగాలు

గతకొద్ది సంవత్సరాలుగా గణపతి నవరాత్రులు జేసే సాంప్రదాయాన్ని భాగ్యనగర వాసులు అలవరచుకున్నారు. పేటపేటకు, వీధివీధికి ఒక విఘ్నేశ్వరుడు దూరంగుంచే వినవచ్చే పాటలు, అందంగా అలంకరించబడిన విద్యుద్దీపాల కాంతులు ప్రతివారికి కనిపించే దృశ్యాలు. ఈ నవరాత్రులు ఎంతోవైభవంగా జేసే ప్రదేశాలలో సికిందరాబాదులోని గణపతి దేవాలయం ఒకటి. ఇక్కడ ఏర్పాటు జేసిన కార్యక్రమాలలో శివచంద్ర నృత్య మొకటి.

'కాండవనృత్యగజానన' అనే గణపతి కీర్తనముతో మొదలయినది అనాటి నృత్య ప్రదర్శన, తదుపరి ప్రసిద్ధి చెందిన అన్నమాచార్యకీర్తన అదిగో అల్లదిగో అనే కీర్తన మధ్యమావతి రాగంలో శ్రీమతి లక్ష్మీసుబ్రహ్మణ్యం ఆలాపించగా శివచంద్ర అర్థవంతమైన అభినయం చేసాడు. ఈ కీర్తనను ఆలాపించడంలో గాత్రం తగినంత స్థాయికి చేరలేదేమో నవిపించింది. మోహనరాగంలో పాడిన ప్రసిద్ధ గీతం- 'యదువంశసుధాంబుధిచంద్ర,' ఎంతో సొగసు. కలుగ చేయలేదు. మరొక అన్నమయ్య పదం-బ్రహ్మకడిగిన పాదం- ప్రజాదరణ పొందిన రాగాన్ని వదలి మరొక రాగాన్ని ఆలాపించటం కొట్ట వచ్చినటుల కనిపించినది. కాళియమర్దన సన్నివేశము శివచంద్ర తక్కగ అభినయించినాడు. 'దశావతార నృత్యం' ప్రదర్శనలో కూడ గాత్రదోషం పదములను స్పష్టంగా పలుకలేకపోవటం కనిపించింది. అయితే శివచంద్ర అవతారాలలో వుండే వ్యత్యాసాన్ని బాలవరకు చూపించటంలో కృతకృత్యుడయ్యాడు.

ఆతర్వాత అంశం-బాలగోపాల తరంగం- 'నీలమేఘశ్యామా'- ద్రౌపది వస్త్రాపహరణ అంశమునకు చిన్నారి శివచంద్ర ఎంతో ప్రతిభతో నృత్యం జేసేడు, తక్కిని పద విన్యాసం. కనపరచాడు, చివరిగా చేసిన భామాకలాపం అంశం-రక్తికట్టినది మధనా, మదనా, అంటూ చేసిన సన్నివేశము తక్కగ నున్నది.

బాలుడని చెప్పితే గాని తెలియనంత తక్కగ అలంకారాన్ని చేసుకున్నచిన్నారి నృత్యకళాకారుడు శివచంద్ర సర్వభావగ ఎంతో అకర్షణీయంగ రూపురేఖలు దిద్దుకున్నాడు. గురువు శ్రీ నేకురాంపట్టబాగం చేయగా, శ్రీమతి లక్ష్మీసుబ్రహ్మణ్యం గాత్ర సహకారం అందజేసారు. ప్రతిభకు తగ్గ పట్టుదల వుంటే, తక్కని గురువు సాన్నిధ్యంలో ఎంతో ఉన్నత శిఖరాలను చేరవచ్చునను ఆశను కల్పిస్తున్నాడు శివచంద్ర. 'కృషితోనాస్తి దుర్భిక్షం' అన్న ఆర్యోక్తి సదా గుర్తు చేసుకోవాలి చిన్నారి శివచంద్ర.

-గాయత్రి

## కమ్యూనిస్టుల చేతిలో అక్వినో ప్రభుత్వం: మార్కోస్ ఆరోపణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 22:

ఫిలిప్పీన్స్ అధ్యక్షురాలు శ్రీమతి కొరజాన్ అక్వినో ప్రభుత్వం కమ్యూనిస్టుల గుప్పిట్లో వున్నదని మాజీ అధ్యక్షుడు శ్రీ మార్కోస్ ఆరోపించాడు. శ్రీమతి అక్వినో కార్యదర్శి, పత్రికా వ్యవహారాల ప్రతినిధి వక్కా కమ్యూనిస్టులని ఆయన పేర్కొన్నాడు.

శుక్రవారం నాడు హోనాయ్‌లో తన జన్మ దినోత్సవం నాడు వాషింగ్టన్ పోస్టు'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ మార్కోస్ ఆరోపణ చేశాడు. శ్రీమతి అక్వినో అమెరికా పర్యటనకు రానున్న సమయంలో ఈ ఇంటర్వ్యూ ప్రచురించబడింది.

మార్కోస్‌ను ఆయన అనుచరులు ఇప్పటికే అధ్యక్షుడనే సంబోధిస్తున్నారని ఈ పత్రికా విలేకరి పేర్కొన్నాడు. ఫిలిప్పీన్స్‌కు తాము ఎప్పుడు తాము ఎప్పుడు తిరిగి వెళ్ళేది భగవంతుడే త్వరలో నిర్ణయిస్తాడని శ్రీమతి మార్కోస్ అన్నారు.

## ఎర్షాద్ సలహాదారు

ఢాకా, సెప్టెంబర్ 22:

భారత్‌లో బంగాదేశ్ హైకమీషనరుగా పనిచేసిన ఎయిర్‌మైన్ మార్షల్ (రిటైర్డ్) అబుదుల్‌కరీం బందోకర్ దేశాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) హెచ్.ఎం. ఎర్షాద్ కు సలహాదారుగా నియమింపబడినట్టు అధికార ప్రకటన తెల్పింది.

ఢాకా మునిసిపల్ కార్పొరేషన్ అడ్మినిస్ట్రేటర్‌గా జాతీయ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు కర్నల్ (రిటైర్డ్) అబుదుల్ మాలిక్‌ను నియమిస్తూ ప్రభుత్వం మరొక ప్రకటన జేసింది. కర్నల్ మాలిక్‌కు సహాయ మంత్రి హోదా, పదుపాయాలు ఉంటాయని ప్రకటన తెల్పింది.

## బిల్లులకు నిరసనగా పాకిస్తాన్ మహిళల ఊరేగింపు

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 22;

రాజ్యాంగం (9వసవరణ) బిలును, ప్రభుత్వం తీసుకురాదలచిన మరియల్ బిల్లును వ్యతిరేకిస్తూ 800మంది మహిళలు పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ వద్దకు ఊరేగింపుగా వెళ్ళారు. ఈ బిల్లులుమహిళల హక్కులకు భంగ దెబ్బతీస్తాయని వారు భావిస్తున్నారు.

అయితే నేషనల్ అసెంబ్లీ సమీపానికి వెళ్ళేలోగా 80 మంది 'ముల్లాలు, బృందం కూడా అప్పటికే ఊరేగింపుగా వస్తున్నట్లు సమాచారం అందింది. పోలీసులు నేషనల్ అసెంబ్లీ భవనం ముందు దారి కడ్డంగా నిలబడ్డారు. అయితే ఉభయ వర్గాలు దూరం నుండి తమ వాదాలను వినిపించడానికి అనుమతించారు.

## హెల్మెట్లకు నిరసనగా 30న 'అవివేకానంద దినం'

హైదరాబాద్, సెప్టెంబర్ 22:

ద్విచక్ర వాహనాలు నడిపేవారి సంఘం ప్రెస్‌క్లబ్‌లో సమావేశపై హెల్మెట్లు ధరించాలనే ప్రభుత్వ ఉత్తర్వును వ్యతిరేకించడానికి నిర్ణయించింది.

30వ తేదీన సంఘం 'అవివేకానంద దినం' పాటిస్తుంది. 23న జరపదలచిన ఇంటవగరాల బంద్ వాయిదా వేయబడింది.

హైకోర్టులో కొత్తగా రిట్ వేయడానికి కూడా సంఘం నిర్ణయించింది.

## గ్రంథాలయాలను గ్రామాలకు విస్తరింపచేయాలి!

గుత్తి, సెప్టెంబరు 22:

గుత్తి సమితిలోని పాతకొత్త చెడువు గ్రామంలో గ్రామీణ గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ వి. టి. ఎల్. ఎన్. చౌదరి ప్రారంభోత్సవం చేశారు. దేవాలయాలు, విద్యాలయాలు, వైద్యాలయాలతో పాటు గ్రంథాలయాలు కూడా గ్రామాలకు అవసరమని. పాత కొత్తలకు మేలుకలయికగా పాత కొత్త చెడువు గ్రామస్థులు ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వయం శక్తితో వీటిని ఏర్పాటు చేసుకోవటం మెచ్చదగిన విషయమని. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మూల కారకులైన గ్రామ సర్పంచ్ శ్రీ జి. నారాయణ శెట్టి కార్యదర్శి శ్రీ ఆయన కొవియా డాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు శ్రీదత్తులవేంకటరామిరెడ్డి, ప్రథమ శ్రేణి గ్రంథ పాలకులు శ్రీ అమళ్ళదిన్నె గోపీనాథ్, అడ్వకేట్, రవీంద్రనాథ్, ప్రభృతులు విజ్ఞానాలయాలను పల్లెలకు విస్తరింపచేయాల్సిన ఆవశ్యకతనుగూర్చి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో చొరవతీసుకున్న సర్పంచ్ శ్రీజి.నారాయణ శెట్టి. బ్యాంక్ మేనేజర్ రమణారెడ్డిల కృషిని వారు ప్రశంసించారు. సమావేశానికి సర్పంచ్ శ్రీ జి. నారాయణశెట్టి అధ్యక్షత వహించి, తమ గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ సహకారం అందివ్వాలని కోరారు. వారు భవనం కట్టించుకుంటే. గ్రామీణ గ్రంథాలయానికి కావలసిన మిగతా హంగులన్నీ తాము సమకూర్చలేమని, దీనిని ఇప్పటే అభివృద్ధి పరచి శాఖాగ్రంథాలయంగా మార్చేప్రయత్నాలు చేస్తామని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ శ్రీ వి. టి.ఎల్. యన్. చౌదరి వాగ్దానం చేశారు. (కం)

1985-86 సంవత్సరానికి కర్నూలు జిల్లా ఉత్తమ రైతుగా ఎన్నికైన శ్రీ ఎమ్. అబ్దుల్ ఖాదర్‌కు అవార్డు క్రింద స్పెయర్‌ను ప్రధానం చేస్తున్న వ్యవసాయ శాఖ అసిస్టంట్ డైరెక్టర్ కె. దొరస్వామిరెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ శాఖ అభివృద్ధి అధికారి శ్రీ వెంకటరామిరెడ్డి కూడా చిత్రంలో చూడవచ్చు.

# గోంగులూర్‌లో ఇద్దరి హత్య

జోగిపేట, సెప్టెంబరు 22:

మెదక్ జిల్లా జోగిపేట పోలీసుస్టేషన్ పరిధిలోగోంగులూరు గ్రామములో శ్రీవల్లె పల్లయ్య (45) శ్రీవల్లె కిష్టయ్య (30) లకు అదే గ్రామానికి చెందిన సుమారు 35 మంది మంగళవారం రాత్రి ఒంటి గంట తరువాత దాడిజరిపి హత్యచేశారని తెలిసింది. గాయపడిన 8 మంది జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు పల్లయ్య భార్య శాంతమ్మ (40) గోపాల్ (17), లింగయ్య (35), ఎల్లయ్య (60), బాలయ్య (50) ప్రమాదకర పరిస్థితిలో ఉన్నందున సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు. ఈసంఘటన ధృష్ట్యా గ్రామములో ఎలాంటి అల్లర్లు జరగకుండా సాయుధ పోలీసులను నియమించినట్లు డి.యస్.పి. శ్రీ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈహత్యతో సంబంధమున్న 35మంది వారిలో ఉన్నారని వారికోసం తీవ్రంగా గాలిస్తున్నామని ఆయన చెప్పారు.

పోలీసుల కథనం ప్రకారం గత ఫిబ్రవరి 18న భూమితగాదాల మూలంగా శ్రీదుర్గయ్య అనే వ్యక్తిని హత్యచేశారు. గత రాత్రి దాడిలో మరణించిన వారిద్దరూ ఆ హత్య కేసులో నిందితులు, జైలు నుంచి రెండు నెలల క్రితం బెయిలు మీద విడుదలయ్యారు. గ్రామములో వారిద్దరూ తమ ప్రాణాలకి రక్షణ లేదని ఎస్. పి. కి ఫిర్యాదు చేయగా గత జూలై, ఆగస్టునెలల్లో గోంగులూర్ గ్రామములో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటీవలే పరిస్థితి అదుపులోకి రావడంతో పోలీసు బందోబస్తు ఎత్తివేశామని శ్రీవాసుదేవరెడ్డి చెప్పారు. మొహర్రం ఊరేగింపు ముగిశాక దస్పు వీరయ్య అనుచరులు పల్లయ్య, కిష్టయ్య ఇళ్ళపై కత్తులు,గొడ్డళ్ళతో దాడి చేశారన ఆయన వివరించాడు.

మృతదేహాలు శవపరీక్షకు పంపేందుకు వీలులేకుండా ఉన్నందున జోగిపేట ప్రభుత్వదాక్టర్లు శ్రీ నరసింహస్వామి, శామంపేట గ్రామానికి వెళ్ళి పోస్టుమార్టం చేసి శవాలను వారి బంధువులకు ఒప్పగించారు.

హత్య జరిగిన గోంగులూరు గ్రామాన్ని మెదక్ ఎస్.పి. శ్రీటి.పి.దాస్ సందర్శించారు. డి.ఎస్.పి ఆధ్వర్యంలో జోగిపేట ఎస్.ఐ. శ్రీడి.రూపయ్య నేతృత్వం చేస్తున్నారు.

ఇదిలావుండగా అందోలు కాపు సభ్యుడు శ్రీ యం. రాజయ్య, పుటకల్ మండల్ తెదే, కార్యదర్శి శ్రీపల్లప్ప బుధవారం నాడు గోంగులూరు గ్రామానికి వెళ్ళి మృతుల కుటుంబాలను పరామర్శించారు. (కం)


నేడే చూడండి
విజయవంతమైన 84వరోజు

తారకరామ హైదరాబాద్
2-30 6-15 9-30
మనోహర్ సికింద్రాబాద్
2-15 6-30 9-30
రామయ్య చిత్రమందిర్
వరంగల్ (ఉదయం ఆటలు)
కిన్నెరసాని
ఖమ్మం (ఉదయం ఆటలు)
ప్రభాత్ విజాయవాడ
(ఉదయం ఆటలు)
హనుమాన్ మహబూబ్‌నగర్
భవానీ రంగా
భద్రాచలం కోదాడ
— రామకృష్ణ రిలీజ్

విజయవంతమైన 2వ వారం




కిశోర్ రాజేశ్వర్
2-15 6-00 9-00
సూర్య అవిడ్స్ (ఉదయం 11 గం.కు)
రాజ్యలక్ష్మి ఉప్పల్
11-30 2-30 6-30 9-30
రాజా డీలక్స్ (ఉదయం 11 గం.కు)
సునీల్ & జెమిని ఎ/సి వరంగల్ (ఉదయం ఆటలు)
విజయ విజయవాడ వెంకటేశ్వర కరీంనగర్
శ్రీనివాస జగిత్యాల వాణి జగిత్యాల (ఉదయం ఆటలు)
లక్ష్మి & భాస్కర్ నల్గొండ దుర్గకళామందిర్ (కొత్తగూడెం)
సత్యం ఖమ్మం వెంకటేశ్వర (మిర్యాలగూడ)
— పద్మాలయా స్టుడియోస్ ద్వారా విడుదల

విజయవంతమైన 26వ సంయుక్త వారం
రోజు 3 ఆటలు

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్
2-30 6-00 9-00
అంజలి సికింద్రాబాద్
రోజూ ఉదయం 11-00 గం.లకు
కాకతీయ 70mm (వరంగల్) సుందర్ (ఖమ్మం) నాజ్ కామారెడ్డి
నటరాజ్ విజాయవాడ బాలకృష్ణ (ఉదయం ఆటలు) కరీంనగర్ శ్రీరామ కొత్తగూడెం
నర్తకి మహబూబ్‌నగర్ కవిత 70mm (గోదావరిఖని)
అడ్వాన్సుబుకింగ్ :- సుదర్శన్ 35 ఎంఎం లో రోజూ ఉ. 11 గం.ల నుండి మ. 12 గం.లవరకు & సా. 4నుండి 5 గం.ల వరకున్నూ గలదు.
నైజాం : సురేష్ విలిం డిస్ట్రిబ్యూటర్స్


# నల్గొండలో హంతకులపై చర్యకు డిమాండ్

నల్గొండ, సెప్టెంబరు 22:

నల్గొండ పట్టణంలో జరిగిన మూడు హత్యలకు బాధ్యులైన పంచు విద్రోహ శక్తులను కనుగొని, వారు ఏ హోదాలో ఉన్నప్పటికీ వారిపై తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శాంతి సంఘం తీర్మానించింది.

నల్గొండ, విష్ణుపల్లి, పేర్ లింగోటం గ్రామాలకు చెంది, ఇటీవల జరిగిన దుస్సంఘటనలలో మరణించిన వారి కుటుంబాలను విద్యుత్ శాఖ మంత్రి శ్రీ ఎం. వరసింహులు ఆదివారం పరామర్శించారు.

ఈ హత్యలకు కారణభూతులైన వారిని కనుగొనడంలో అన్ని రాజకీయ పార్టీలవారు సహకరించాలని శాంతిసంఘ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ దుస్సంఘటనలలో మరణించిన వారి కుటుంబాలకు తగు ఆర్థిక సహాయం, గృహ నిర్మాణం ప్రభుత్వం చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రి వెంట పార్లమెంటు సభ్యులు శ్రీ ప్రభాకరరావు, శ్రీ రమణారెడ్డి, శాసన సభ్యులు శ్రీయుతులు మాధవరెడ్డి నర్రారాఘవరెడ్డి, జిల్లాతెదాగిదేశం అధ్యక్షులు శ్రీ సోమిరెడ్డి పర్యటించారు.

పట్టణంలో ఆదివారం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలనుండి పట్టణానికి అదనపు పోలీసు బలగాలను రప్పించారు. డి. ఐ. జి. శ్రీ త్రిరాంకుమార్ నల్గొండలోనే మకాంచేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. (పి)

# ఉపాధ్యాయుల ప్రత్యక్ష చర్య నిర్ణయం

అదోని, సెప్టెంబరు 22:

గత సంవత్సరం జిల్లా పరిషత్తు అధికారులు టీచర్ల సమస్యను 3 నెలల్లో పరిష్కరించుటకు హామీ ఇచ్చినా అధికారులు నిర్లక్ష్యస్వభావంవలన ఏ ఫలితం కలుగలేదని, సమస్యల సాధనకై టీచర్లు ప్రత్యక్ష చర్యకు పూనుకొనుటకు నిర్ణయించినట్లు టీచర్స్ ఫెడరేషన్ కర్నూలు జిల్లా కార్యదర్శి శ్రీ పై. జమ్మన్న తెలిపాడు.

ఉపాధ్యాయులకు నవంబరు 1984 నుండి జీతాలలో తీసుకొన్న మొత్తాలకు నేషనల్ పేమెంట్సు సర్టిఫికేట్లు ఇవ్వాలని, జి.వో. 278 ప్రకారం అకౌంటుపెట్టు పాస్తైన హెడ్మాస్టర్లకు డి. ఐ. పెట్టు, సబార్డినేటు ఆఫీసరు పెట్టు పాస్ కావలసిన అవసరంలేదని ప్రకటించాలని, జిల్లా పెన్షన్ కమిటీచేత నియమించబడిన ఉపాధ్యాయుల సర్వీసుక్రమబద్ధం చేసేజీతాల అవకతవకలను సరిచేయాలని, అభ్యుదయ ప్రాథమిక విద్య నుండి వాపసుతెచ్చిన వారిని సీనియారిటీ జాబితాలో చేర్చాలని, అన్నిరకాలకు చెందిన టీచర్ల సీనియారిటీ జాబితాలలోని లోపాలను సరిదిద్దాలని వారుకోరారు. 16 సంవత్సరాలు పూర్తిజేసిన రెండవ గ్రేడుగిరి ఉపాధ్యాయులకు ప్రమోషను స్కేలు, ఆస్కేలు ఇచ్చినవారికి ఎకాయాలు చెల్లించాలని, ఒకటవ గ్రేడ్‌కు స్కేలుపొందిన రెండవ గ్రేడ్ పండితులకు పాత ఇంక్రిమెంటు తేదీని పునఃపరిశీలించాలని, 1969 తర్వాత నియమింపబడినటీచర్లకు రెగ్యులరైజేషను, సీనియారిటీ కల్గించాలని, అధికారుల దగ్గర మిగిలిపోయిన అర్. డి. మొత్తాలు టీచర్లకు చెల్లించాలని, కొత్తగా ఏర్పడు సెకండరీ గ్రేడ్ స్థానాలను పైచెల్ టీచర్లతో భర్తీ చేయాలని, వారి మెరిట్ జాబితా ప్రకటించాలని, సెలెక్షను గ్రేడు పొందిన బి.ఇడి. టీచర్లకు కూడా సెలెక్షను గ్రేడు పండితులంతటి 3వెయిటేజీలు ఇవ్వాలని, అయన డిమాండ్ చేశారు.

సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే ప్రత్యక్ష చర్యకు టీచర్లు సిద్ధంగా వున్నట్లు ఏ.పి.టి.యస్ కర్నూలు జిల్లా కార్యదర్శి శ్రీ పై.జమ్మన్న తెలిపాడు.

## "శ్రీ కృష్ణగాన సభ" ప్రారంభం

రాయలసీమలో సంగీత కళకు తగిన ప్రోత్సాహం లేదంటూ, యువకులు తగు కృషి చేసిన కర్నాటక సంగీతం ఏకాకి వ్యక్తిలైందుతుందని, గాన సభలు ఏర్పాటే కాక అవి స్థిరంగావుండటానికి దనవంతులు ఉదారంగా చేయూతనివ్వాలని డా. శ్రీపాద పినాకపాణి కోరారు. యిటీవల ఇక్కడ 'శ్రీ కృష్ణ గానసభ'కు ప్రారంభోత్సవం చేశారు.

తదుపరి లలిత హరిప్రియ గాత్రకచేరి మనోహరంగాజరిగింది. సావేరి వర్ణముతో ఆరంభించి హంసధ్వని, రాగమూర్తి, సారమతి, మోహన, అరహరప్రియ, కల్యాణిరాగాలలో కీర్తనలు, పురందరదాసు కీర్తనలు మనోరంగా పాడారు. నిండు హైదరాబాద్ తిరిగి వచ్చారు.

## ఎస్.టి.ఆర్. తిరిగి రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సోమవారం ఉదయం మద్రాసు నుండి హైదరాబాద్ తిరిగి వచ్చారు.

## హైకోర్టు తీర్పు రానివ్వండి

కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురంజిల్లా సంఘ